REGD : No. H 18 ప్రతి ప్రతి 0.20 పై. 7-1-66 శుక్రవారం

జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 1

భలేవిందు!

వింజమూరు సమితి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు భలేవిందు వినోదం జరిపాడు. 3 వేది రాత్రి ఖాను చేయబోయే విందుకు సమితుంల పదవి వారంగా సమితిసభ్యులు, తదితరులకు ఆహ్వానాలు పంపాడు; స్వయంగా పిలి చాడు; తప్పక రమ్మని మరీమరీ కోరాడు. అధ్యక్షుడు ఇంత మర్యాదగా పిలిచి నాడే అని దాదాపు 150 మంది చేరారు. వేసిపెట్టిన కుర్చీలలో ఆసీనులయ్యారు. రాత్రి 7 అయింది, 7-30 అయింది, 8-00 కూడా అయిపోతున్నది. పొట్టలుకూడా మాతబడ్డాయి. కాని తమముందుకుమాత్రం విస్తర్లు రాలేదు. ఇదేమిటా అని ఆరా

—కొరవ 12 వ పేజీలో

ఛైర్మెన్ శ్రీ చంద్రశేఖర రెడ్డిమీద సంపూర్ణవిశ్వాసం

పార్టీలో శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రతిపాదన : ఏకగ్రీవామోదం

41 మందిలో 24 మంది సభ్యుల హాజరు

శ్రీ సంజీవరెడ్డి వగైరాల గైర్‌హాజరు

నెల్లూరు జిల్లాపరిషత్తు చరిత్రలోనే అపూర్వమైనవిషయం. అధికారంలోవున్న పార్టీసమావేశమంటూ పిలువబడడం, సభ్యులెక్కడున్నారాలని వెతుక్కోబడడం, సమకూర్చుకోబడడం, సమావేశం జరగడం, తీర్మానాలుచేయడం...ఇదినిజంగా అపూర్వంగాలేదూ? ఆశ్చర్యంకాదూ? జిల్లాలో కాంగ్రెస్ రాజకీయపరిణామం జిల్లాపరిషత్తుకు కల్గించిన క్రొత్తవెలుగేమో యిది!

ఒకసభ్యుడు క్రికెట్ క్రీడలో మునిగిపోయివుంటే, అతన్ని పట్టుకొచ్చారు. ఇంకో సభ్యుడు హైదరాబాదు ప్రయాణాన్ని రద్దుచేసుకున్నాడు. ఇంకోసభ్యుడు కోర్టుపని వదలుకొనివచ్చికూర్చున్నాడు. ..ఈవిధంగా సభ్యులసేకరణ జరిగింది.

ఎవ్వడూలేని ఈ హడావిడి ఎందుకంటారా? తగినకారణం లేకుండాపోలేదు. చంద్రశేఖరరెడ్డిగారు 'సెటలైట్' (ఉపగ్రహం)గా కాకుండా, స్వయం ప్రకాశంతో జిల్లా రాజకీయాలలో ప్రకాశించ దలచారుకదా! అలాంటప్పుడు జిల్లాపరిషత్తులోకూడా స్వయంశక్తితో, స్వంత

—కొరవ 7 వ పేజీలో

శ్రీ కృష్ణమాచారి నిష్క్రమణ

ఆంధ్రరాజధానిలో చిత్రమైనభావాలు

(మా హైదరాబాదు విలేఖరి)



కేంద్ర మంత్రివర్గంనుండి టి.టి. కృష్ణమాచారిగారు నిష్క్రమించడంపట్ల ఆంధ్రప్రదేశ్ రాజధానిలో కలిగిన భావాలు చిత్రంగా వున్నాయి. అది ఎలావున్నా అనుకోని విధంగా జరిగిన ఈ ఉదంతం ప్రభావం కొంత ఆంధ్ర రాజకీయాలపైన కూడా వుంటుందనడంలో సందేహంలేదు.

మొదట కాంగ్రెస్ వర్గాల్లోను, ప్రభుత్వ వర్గాల్లోను 'టి. టి. కె.' నిష్క్రమణపట్ల సంతోషం చెందినవారు చాలామంది లేకపోలేదు. ఆంధ్రకు ప్రాణప్రదమైన ఎన్నో పథకాలకు నాగార్జునసాగరు, రాజమండ్రి రైలురోడ్డు వంతెనలాంటి ఎన్నోపథకాలకు ఆయన ఆటంకాలు కలిగించారన్న మంట, కోపం మన పాలకుల్లో, ప్రజల్లోకూడా వుంది. కనుక ఆయన మళ్లీ ఆర్థిక మంత్రాంగం అధిపత్యం నుండి తొలగిపోయారంటే వారికి సంతోషం కలగడంలో వింతలేదు.

కాని సూక్ష్మంగా ఆలోచించినప్పుడు సి. డి. దేశ్‌ముఖ్‌గారి హయాంలోను, మొరార్జీదేశాయ్ హయాంలోకంటే, కృష్ణమాచారిగారి హయాంలోనే, కేంద్రంనుంచి ఏమైనా అదనమైన సహాయం రాష్ట్రానికి లభించిందని స్పష్టమవుతుంది.

వచ్చే జూన్ మాసంనాటికల్లా నాగార్జున సాగరం క్రింద దాదాపు 6 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కలుగుతుందంటే, రెండేళ్ల క్రితం కృష్ణమాచారిగారు స్వయంగావచ్చి ఆ పథకానికి సంబంధించిన వివరాలన్నీ తెలుసుకొని, రెండు రోజులు మన రాజధానిలోవుండి, మన ఆర్థిక వనరులను, అవసరాలను జాగ్రత్తగా పరిశీలించినందువల్లనేనని మరువకూడదు. ఆయన ఢిల్లీకి తిరిగివెళ్లి రూ. 18 కోట్లు అదనంగా 18 మాసాల్లో ఈ ప్రాజెక్టుపై వినియోగానికని మంజూరు చేశారు.

సంజీవరెడ్డిగారు రెండవసారిముఖ్యమంత్రియైన కాలంనుంచికూడా, నాగార్జున సాగరం బాధ్యతలను కేంద్రమే పూర్తిగా వహించేట్లు చేసేందుకు, అది కాని పక్షంలో కనీసం అది వేగంగా పూర్తయేందుకు అదనంగా సహాయమైనా పొందే

—కొరవ 7.వ పేజీలో

సింహపురిలో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి

సందర్శనానికి భక్తుల తహతహ

బుద్ధిజీవులది ఆలోచన
హృదయజీవులది అనుభూతి
ఆత్మికజీవులది ఆధ్యాత్మికత.

మొదటిది విజ్ఞానం, పాండిత్యం; రెండవది రసాత్మకం, కళాత్మకం; మూడవది జ్ఞానం, శాశ్వతం. కొందరు బాహ్య ప్రపంచంలోని వస్తుజాలాన్ని తెలుసుకొనేందుకు తహతహపడతారు, మరికొందరు కేవలం అంతరంగిక జగత్తును అవలోకన చేస్తారు. అది ఇంద్రియ గ్రాహ్యం, ఇది అతీంద్రియ గ్రాహ్యం, లేదా ఇంద్రియాతీతం. వారిది స్థూల జగత్తు, వీరిది సూక్ష్మ జగత్తు.

'నిన్ను నీవు తెలుసుకో' అనేది వేదాంత సారం, తాత్విక జీవసారం. ఈవిశ్వంలో మానవజీవితం అనేది ప్రారంభమయినప్పటినుండి నానావిధ జీవితవ్యవహారాలు కొనసాగుతూ

—కొరవ 7 వ పేజీలో

ఫ్యాషన్ ప్రియులకు
సంక్రాంతి పండుగకు
అన్నీ కొత్తరకాలే!

మీకు నచ్చినవియే! మీ ఆనందమే మా వ్యాపారము.

వస్త్రాల అలంకరణయే పండుగకు ఒక నూత్నశోభ.

హాయినిగొలిపే సొగసు, సోయగము.

టెంపోనిచ్చే	—	టెర్లిన్
రాచరికాన్నిచ్చే	—	రయాన్
పటపటలాడే	—	ప్యటాన్ పిన్నిన్.

మా వ్యాపారమును మమ్ములను అభిమానించిన మా ఖాతాదారులకు

సంక్రాంతి

పండుగ సందర్భమున మా శుభాకాంక్షలు.

ఇట్లు

1. జంధ్యం రాఘవయ్య
2. సోలా వెంకటరమణయ్య
3. తన్నీరు నరసింహులు
4. రామనాథ వెంకటరమణయ్య

ఫ్యాన్సీ శిల్కు హౌస్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

అన్నిరకాల ఖద్దరు వస్త్రాలకు

శ్రీ వెంకటేశ్వర స్టోర్సు

(పి. సి. సుబ్బారెడ్డి పార్కుప్రక్కన)

మున్నెంవారివీధి—నెల్లూరు.

ఇచ్చట ప్రసిద్ధమైన చేపోలు, తిరుపూరు శుద్ధ ఖద్దరు షర్టింగు, ధోవతులు, కండువాలు, ఖద్దరుశిల్కు, పొందూరు కండువాలు, ఖద్దరుచీరలు, పట్టుచీరలు, చేనేత వస్త్రములు, మిల్లుబట్టలు మరియు అన్నివిధములైన షాపువస్తువులు

సరసమైన ధరలకు విక్రయించబడును.

ఎ. రమణారెడ్డి - మేనేజింగ్ పార్టనర్.

రామబాణం మార్కు చేప ఎరువు

అమ్మకమునకు సిద్ధముగాయున్నవి.

ఈ ఎరువులో నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియంనియ మితపాళ్ళలో వున్నవి. సహజ సిద్ధమైన ఎరువు. దీనిని వరిపైరుకున్ను మొక్కజొన్న, మిరప, పసుపు, చెరకు, నిమ్మ, నారింజ, అరటి మున్నగు తోటలకువాడిన అమోఘముగా పనిచేయుచు, అద్భుత ఫలితము నిచ్చును. ఒకసారి వుపయోగించిన మీకేతెలియును.

వివరములకు:-

శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగు కంపెనీ

16/4-ఎ, ఉయ్యాలకాలవవీధి,
ట్రంకురోడ్డు—నెల్లూరు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 141 of 1965.

అవ్వా ఈశ్వరయ్యశెట్టి —వాది.
మల్లినేని అంజనేయులు —ప్రతివాది.

ఇందువల్ల తెలియచేయడమేమనగా:-

ఈ నెంబరున వాది పేరటికి ప్రతివాది వ్రాయించి యిచ్చిన ప్రామిసరినోటు తాలు అసలు ఫాయిదాలు రూ. 308-50 పై. రాబట్టుకొనుటకు దావా దాఖలుచేసి యున్నాడు. సదరుదావా ప్రతివాదికి నోటీసు నిమిత్తం 15-1-66 తేదికి వాయిదావేయబడియున్నది. ప్రతివాదికి యేమైనా అభ్యంతరములున్న యెడల తెలుపుకొనవచ్చును.

—పి. ప్రభాకరశాస్త్రి,
వాది అడ్వకేటు.

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 193 of 1955.

E. P. No. of 1965.

శ్రీరాం సుబ్బరామయ్య, హిందూపురం —వాది.
నాగ లక్ష్మమ్మవగైరా, సాకిన—కొటిపిగ్రామం. —ప్రతివాదులు.

ఈ నెంబరులోని ప్రతివాదుల స్వాధీనములోవుండు రేటు చౌడప్ప ఆస్తులను పై కోర్టు యెదుట 11-1-1966 తేది యాలం వేయబడునని ఇందువల్ల తెలుపడమైనది.

షెడ్యూలు:-

అనంతపురం రి. డి. హిందూపురం సబ్ డి. కు చేరిన కొటపి గ్రామములో వీరంపల్లి వద్దగల ఆస్తులు:-

(1) శ్రోత్రియంతరీ పైమాయిషీ నెం. 20 పైకి, క్రొత్త సర్వే నెం. 56-3 రు చెటరు, య 2-66 ట్లు, రూ. 16-46 పై. తరం: [తూ] వులుమతిచెర్వు అందరువారు [ప] చెరువుకాలవ [ఉ] లక్ష్మీనారణప్పజమీను [ద] శక్తర్ షరీఫుసాబు జమీను.

(2) డిటో డిటో నెం. 22-23 రు పైకి క్రొత్త సర్వే నెం. 57/2 రు, య 2-69 ట్లు రూ. 16-65 పై. తరం: [తూ] వులుమతి చెర్వు అందరువారు [ప] చెర్వుకాలవ [ఉ] లక్ష్మీనారణప్ప జమీను [ద] శక్తర్ షరీఫుసాబు - మల్లయ్యగారల జమీను. ఈమధ్యగల జమీను, పూరా. యిందుకు అధారముగా వుండు క్రొత్త సర్వే నెం. 56-3 రు చెటరులోగల రాతికట్నము గరండాబావి, బారి కాలువ, సిత్యహక్కులు పూరా. యిందులోని ఫలవృక్షములుసహా.

యీ ఆస్తులు 23-11-1963 తేదిన రూ. 2500/- లకు శ్రీరాం నరసమ్మ పేరగల హామీడాయకము బాకీకున్ను 30-1-1964 తేదిన రూ. 3000/- లకు శ్రీరాం శ్రీనివాసయ్య పేరగల దూవుడాయకము బాకీకున్ను లోబడి యాలము.

—కె. జి. వెంకటరావు,
వాది ప్లీడరు.

బిట్రగుంటలో
జమీన్‌రైతు
ప్రతులు
యీ క్రిందిచోట దొరకును:

* * *

శ్రీ ఎన్నాబత్తిన
బలరామయ్య,
న్యూస్ ఏజంటు.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు పుష్య శుద్ధ పూర్ణిమ
శుక్రవారం 7-1-1966

టి. టి. కె.

కేంద్ర అర్థికమంత్రి పదవి, ఆహారశాఖా మంత్రిపదవి ఎవ్వరికీ అచ్చివచ్చేట్టు కనపడడంలేదు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన అర్థికమంత్రులందరూ రాజీనామా యివ్వవలసి రావడం; ఆహారశాఖలో ఎవ్వరూ నిలవలేకపోవడం ఒక ఆచారమైపోయినట్లుంది. ఈ రెండుశాఖల నిర్వహణ సామాన్యమైనదికాదు; సులభమైనది కాదు; ప్రజాభిమానానికి పాత్రమైనది కాదు. ఎంత మేధావంతుడైనా, సమర్థవంతుడైనా ఈశాఖలకుబలికాకతప్పడంలేదు. ఇప్పుడు శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు తనకు తానుగా రాజీనామానివ్వడం, శ్రీ శచీంద్రచౌదరి అస్థానంలో నియమింపబడడం పికసమయంలో జరిగిపోయినట్లుంది. విద్యుద్వేగంతో సంభవించిన ఈ మార్పు సామాన్య ప్రజలకేకాదు, ప్రముఖులైన రాజకీయవాదులకుకూడా విస్మయాన్ని కల్గించింది. ఎవ్వరూ వూహించని ఆకస్మిక పరిణామం యిది. కృష్ణమాచారిగారు అర్థిక మంత్రిత్వశాఖ నుండి వైదొలగవలసిరావడం యిది రెండవసారి. రెండుసార్లూ ఆరోపణలపైనే నిష్క్రమించవలసిరావడం అందులో విశేషం. అయితే మొదటిసారి ఒక న్యాయ విచారణ పర్యవసానంగా వారు రాజీనామా యివ్వకతప్పని పరిస్థితి ఎర్పడింది. ఇప్పుడు అలాంటి పరిశీలనాంశంపై ప్రధానితోవచ్చిన అభిప్రాయ భేదాలవల్ల తనకుతానుగా నిష్క్రమించవలసివచ్చింది. కారణం ఏమైనా, కృష్ణమాచారిగారి అర్థిక శాఖ అధిపత్యం అర్థాయుసుగా పరిణమించింది.

కృష్ణమాచారిగారిమీద కొందరు పార్లమెంటు సభ్యులు కొన్ని ఆరోపణలు చేస్తూ రాష్ట్రపతికి ఒక నివేదిక సమర్పించారు. రాష్ట్రపతి దానిని ప్రధానికి పంపారు. ప్రధాని ఆ నివేదికలో వాస్తవమైన అంశాలేమైనా వున్నవా లేవా అనే విషయంరహస్యంగా పరిశీలింపజేయుటకు ఆ నివేదికను సుప్రీంకోర్టున్యాయమూర్తి వంటి పరాయివ్యక్తికి పంపదలచారు. ఆ పద్ధతిని టి.టి.కె.వ్యతిరేకించారు. ప్రధాని వైఖరి మారలేదు. టి.టి.కె. సర్దుకోలేదు. టి. టి. కె. ఒక క్రొత్తసమస్యనే లేవనెత్తారు. ప్రధానికి తన మంత్రివర్గ సహచరులమీద, అందులో అర్థికమంత్రిమీద పరిపూర్ణ విశ్వాసం వుండాలి. అది లేకుంటే పనిచేయడం కష్టం. అదృష్టితో చూస్తే, తనసమస్య ప్రధానే పరిష్కరించాలి; యింకొకరి పరిశీలనకు పంపవలసిన అవసరంలేదు. ప్రధాని అవిధంగా పంపదలుస్తున్నారంటే, వారికి తనమీద విశ్వాసం లేదనే భావించుకోవలసివుంటుంది- ఇదీ టి. టి. కె. అనుసరించిన వైఖరి. ఇక ప్రధాని శ్రీ శాస్త్రి-ఆరోపణలనుగూర్చి తాను పరిశీలించి, తానే తీర్పుచెప్తే తనపార్టీవాళ్ళే, తన సహచరుణ్ణి పక్షపాత దృష్టితో కాపాడాడని లోకం అపోహపడుతుంది, నిందిస్తుంది -ఇదీ ప్రధాని అభిప్రాయం. టి. టి. కె. అభిప్రాయంతో ఏకీభవించేవారు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీలో పెక్కుమంది వున్నారు. ఎవరో ఏకారణంతోనో ఆరోపణలుచేస్తే, వాటిని వాస్తవిక రాజకీయ ప్రపంచానికి దూరమైన వ్యక్తుల చేత పరిశీలింపజేసి, ఒక్కొకమంత్రి వైదొలగే పరిస్థితులుకల్పిస్తే, అనుభవజ్ఞులైన సమర్థులైన మేధావంతులైన వ్యక్తులు ప్రభుత్వంలో కరవుకారా అని వారివాదం. లోగడ ప్రధానమంత్రి పరిశీలించి పరిష్కరించిన విషయాలలో అపోహలు కలిగినవి; సుప్రీంకోర్టు విచారించి నిర్ణయించిన ఒరిస్సా వ్యవహారంలో విమర్శలు చెలరేగినవి; అలాంటివాటికి ఆస్కారంలేకుండా, సంబంధంలేని వ్యక్తికి అప్పగించడం వుపయుక్తంగా మంచిది అని ప్రధాని అభిప్రాయం. రెండూ సబబుగా సమంజసంగానే కనబడుతవి. వీటి మంచిచెడులు చర్చనీయాంశం కాదగిన ముఖ్యవిషయమైంది. ఇది భవిష్యత్ సాంప్రదాయానికి మార్గం చేర్పరుస్తున్నది. రాజకీయ పారంగతులైనవారు ఇది యోచించి తేల్చవలసిన సమస్య. టి. టి. కె. రాజీనామా కేవలం ఈ లాంఛనాలకే పరిమితంకాలేదని; ఇందులో అంతరంగిక రాజకీయాలుకూడా మిళితమై వున్నవనే వదంతులూ లేకపోలేదు. కృష్ణమాచారిగారి ప్రకటనలో కూడా యిదే ధ్వనిస్తుంది. కేవలం ఆరోపణల విచారణలో వచ్చిన విభేదాలైతే ప్రతిభావంతుడైన కృష్ణమాచారిని లాల్ బహదూర్ వదలుకొని వుండడని; ఈ విభేదాలకు మించిన కారణాలు వుండితీరాలని రాజకీయజ్ఞుల వూహ. శచీంద్ర చౌదరి నియామకంకూడా ఈ విషయాన్నే చాటుతున్నదని వారి వాదం. ఇందులో యదార్థం ఏమిటో మనకు తెలియదు. శాస్త్రిమాత్రం దృఢచిత్తుడైన ప్రధానిగా రుజువు చేసుకున్నాడు.

కృష్ణమాచారిగారి రాజీనామాతో ప్రభుత్వ అర్థిక విధానాలలోకూడా మార్పేమైనా వుంటుందా? పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారీ వర్గాలు కృష్ణమాచారి నిష్క్రమణపై వెలిబుస్తున్న హర్షాతిశయం ఈ అనుమానాలకు ఆస్కారం కల్గిస్తున్నది. క్రొత్త అర్థికమంత్రి శ్రీ చౌదరి పేరెన్నికగన్నన్యాయవాదేకాక, పారిశ్రామికవేత్త, పెక్కువ్యాపారసంస్థలతోసంబంధమున్నవారు. రాజకీయాలలో వున్నా, పార్లమెంటు సభ్యుడైనా ప్రజలకేకాదు, పార్లమెంటు సభ్యులలో చాలమందికికూడా కొత్తవాడు. మంత్రి అయినతర్వాత వీరు పత్రికా ప్రతినిధులతో వెలిబుచ్చిన అభిప్రాయాలుకూడా ప్రభుత్వ విధానాల మార్పును సూచిస్తున్నవా అనిపిస్తుంది. మంత్రి మారితే, విధానాలు మారవలసిన అవసరంలేదు. మారకూడదు. అవిధంగా మారేట్లయితే ప్రజావ్యతిరేకమైన మొరార్జీగారి బంగారు నిర్బంధాలు యెప్పుడో ఎగిరిపోయివుండవలసింది. అందువల్ల యిప్పుడుకూడా ఆ సాంప్రదాయం కొనసాగదని నమ్మకపోవలసిన అవసరంలేదు. మార్పంటూవుంటే అది వుత్పత్తుల పెంపుదలకు, ప్రజలపైభారం తగ్గటకు దోహదకరంగా వుండగలదని ఆశిస్తాము.

ఎవరి వైఖరి సరైనదో, ఎవరి నిర్ణయం రాజ్యాంగ సిబద్ధమైనదో తీర్పుచెప్పడం మా వుద్దేశ్యం కాదుకాని; టి. టి. కె. విషయం యింత తొందరపాటులో జరిగిపోవడం కొంత విచారాన్ని కల్గిస్తున్నది. మొత్తానికి దేశంలోని మంత్రులందరికీ ఈ సంఘటన పరాకుచెప్తున్నది.

—

ఈ వారం విశేషాలు

తిథి, వార, నక్షత్రాదాదులు పాటించే వారికి మినహా; ఆంగ్లసంవత్సరాదులను పాటించేవారికి పాత సంవత్సరంపోయి కొత్తసంవత్సరం వచ్చింది. చైనావారు ఈ కొత్తసంవత్సరానికి తమదేశంలో ముద్రించిన కొత్త క్యాలెండర్లను పట్టిచూస్తే చైనా ఎర్రప్రభుత్వానికికూడా జనాభా సమస్య పెద్ద బెడదగానే తయారైవున్నట్టున్నది. ఆ క్యాలెండర్ల కాగితాలక్రిందంతా కుటుంబ నియంత్రణ విధానాలనుగూర్చి, వివాహ విధులనుగూర్చి, జనాభా పెరుగుదల గురించి హితోక్తులు ముద్రించారట.

' ' '

ప్రపంచ దేశాల్లో సంవత్సరాల పేర్లు మనలాగే విస్తారంగానేవున్నాయి. జపాన్ వారి పంచాంగం ప్రకారంగా వారిదేశంలో 'అగ్ని-అశ్వం' అనేసంవత్సరం ఈమధ్యనే ప్రవేశించిందట. అట్లనే ఇండో-చైనాలో 'భూత' నామ సంవత్సరంపోయి, 'సర్ప' నామసంవత్సరం యిటీవలనే ప్రవేశించిందట. ఈ సంవత్సరాల పేర్లనాధారం చేసుకొని బావస్తవు పండితులు ఏవేవో మూఢవిశ్వాసాలు వలుకుతూనేవుంటారు. మనకుకూడా ఇప్పుడు నడుస్తున్న విశ్వావసు సంవత్సరంపోయి, పరాభవ నామసంవత్సరంరాబోతుండడాన్నిబట్టి అప్పుడే కొందరి జ్యోతిష్యాలు బయలుదేరుతున్నాయి.

' ' '

జ్యోతిశ్శాస్త్రంమీద నమ్మకం, గురి వుండేవారు యీ కొత్త 1966 సంవత్సరం యెట్లుండబోతుందో అనే కుతూహలం వుంటే లెంగుటూరునుంచివచ్చే 'అస్ట్రాలాజికల్ మేగజైన్' చూడవచ్చు. ఆ పత్రిక వ్రాసినదాన్నిబట్టిచూస్తే యీ కొత్త సంవత్సరం అంత ఆశాజనకంగా, అనందమయంగా వుండబోవటంలేదని తెలుస్తున్నది. మనకువచ్చేవి గడ్డురోజులని, సంక్షోభభరితమైనవని చెప్పడానికి 'అస్ట్రాలజీ'దాక పోనక్కరలేదేమొ.

ఒక ప్యారిస్ పత్రికలో వొక ప్రముఖ హెంచి జ్యోతిష్కుడు చెప్పిన జోస్యం చూడండి: స్వర్గీయ కెనడీభార్య జాక్విలిన్ కెన్నడీ యీ 1966 సంవత్సరంలో మళ్ళీ పెళ్లిచేసుకోవచ్చునని, అద్యక్షుడు జాన్సన్ జబ్బుపడ్తారని యిట్లా జోస్యం చెప్పాడు.

' ' '

ఈ కొత్త సంవత్సరం దేశానికి వారి కొత్త అర్థికమంత్రిని ప్రసాదించింది. ఆయన పేరు శ్రీ శచీంద్రచౌదరి. శ్రీ టి. టి. కె. అర్థికమంత్రి పదవికి రాజీనామాయివ్వక తప్పకపోవడం 'అంధ్రులకు కొత్తసంవత్సరం సమర్పించిన కానుక'గా భావించ అంధ్ర అర్ధిక రాజకీయజ్ఞులు లేకపోలేదు.

రాజకీయాలలో శ్రీ చౌదరి పేరు సామాన్యజనానికి అపరిచితమైంది. ఆయన బారిష్టర్, న్యాయశాస్త్ర నిష్ణాతుడు. ప్రత్యేకించి 'కంపెనీలా' అభిమాన అంశం. 'ముంద్రాగాడవ'లో ఆయన ఎల్. ఐ. సి. తరపు న్యాయవాదిగా పనిచేసినవ్యక్తి. దేశంలోని అనేక పారిశ్రామిక సంస్థల్లో డైరెక్టరుగా పనిచేశాడుకూడా.

పశ్చిమ బెంగాల్‌లో ఒక నియోజకవర్గంనుంచి రెండుసార్లు కమ్యూనిస్టు అభ్యర్థిచేత ఓడింపబడ్డా మొండిగా మూడోసారి అదే నియోజకవర్గంనుంచి నిల్చి గెల్చిన ధైర్యశాలి. శ్రీ దేశముఖ్ మాదిరిగా సంస్కృత భాషమీద మంచి అభిమానంకూడా. సంగీతమంటే చెవికోసుకొంటాడు. స్వయంగా గాయకుడు.

వీరి సరసన రివెన్యూ-ఖర్చుల స్టేట్ మంత్రిగా మార్గీయుడైనశ్రీసి.ఎం.పూనాచా నియమింపబడినారు.

' ' '

ఈ కొత్తసంవత్సరం దృష్టి అంతా కూడా 'తాష్కెంట్'మీదవుంది. చరిత్రాత్మకమైన తాష్కెంట్‌నగరంలో రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ సమక్షంలో ఇండియా ప్రధాని శ్రీ శాస్త్రి, పాక్ అధ్యక్షులు అయూబ్ కరచాలనం చేసుకున్నారు.

—తరువాత 12 వ పేజీలో

స్థిరాస్తి యేలం నోటీసు

కాళహస్తి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

మదనపల్లె డి. ము. కోర్టు: S. C. 292 of 1965. E. P. 170 of 1965.

వనల కిష్టారెడ్డి—వాది. తనమాల సుందరమ్మ—ప్రతివాది.

పై నెంబరు డిక్రీబాకీకిగాను క్రింద కనిన ప్రతివాదికి బాధ్యపడిన స్థావరాస్తిని 31-1-66 తేదిన పగలు 11 గంటలనుండి పైకోర్టువారి యెదుట యాలము వేయబడును. యాలంలో విక్రయమునకు తీయబడినవారు పేరుగా వచ్చి పనాలు చేయవచ్చును.

షెడ్యూలు:- చిత్తూరు డిస్ట్రిక్టు, సత్యవేడు సబ్ డిస్ట్రిక్టు, సత్యవేడు తాలూకా, కదూరు గ్రామంలో ప్రతివాదిపేర పట్టా కాబడి ప్రతివాది స్వాధీన అనుభవములో యుండు స్థావరాస్తి వివరము:-

సర్కారు లేక యినాం	బుష్కి లేక తరి	సర్వేనెంబరు వెటరు	విస్తీర్ణము య. ట్లు.	తరం రూ. పై.	షరా: మతింపు
					అయకంబాకీకి లోబడి మతింపు రూపాయలు
(1) సర్కారు	తరి	109-3	0—05	0—62	25/-
(2) డిటో	డిటో	109-5	0—99	12—37	450/-
(3) డిటో	డిటో	108-11	0—50	6—25	250/-
(4) డిటో	డిటో	108-12	0—56	7—00	280/-
(5) డిటో	డిటో	108-6	2—12 పైకి 0—90	11—25	450/-

తూర్పు ఇందులో కట్టియుండు బొంతరాయి గుండుకవిల బావిసహా

మొత్తం:- య 3 — 00. 37—49 పై.

1 పుస్తకం 513 వాల్యూం 14, 15 పుటలలో 446/62 నెంబరుగా 29-5-1962 తేదిన వి. కిష్ణమాచార్యులు పేర ప్రతివాది రూ. 1000/- లకు నెల 1-కి 100-కి వడ్డి రూ. 0-8-0 లు తెనబాగల వడ్డి మొదలును అడిగినప్పుడు చెల్లించేదిగా వ్రాయించి రిజిష్టరుచేసి యిచ్చియుండు హామీ అయక పత్రం బాకీకి లోబడి మతింపు.

—యస్. యం. కె. పరుశురామగురుక్కాల్ - వాదివకీలు.

టాష్కెంట్ చర్చలు ఎట్లా ముగిసినా మనకు మేలే!

టాష్కెంట్ చర్చలు, పాఠకులకీ వంక్తులు చేరేసరికి, ముగిసివుంటవి. ముగింపు ఎట్లాయినా మనకు మేలే–నిండా మునిగినవానికి చలియేమున్నది?

అభిమానధనులైనవారు క్యా గా లకు వెనుదీసి పరాయివారికి లొంగిపోరు. మనకు పాక్ ప్రభువులమీద ఎంతకోపం వున్నా, ఒకందుకు మనం సంతోషించవలెను. వారుకూడా అభిమానం గలవారైనారు. అమెరికా తమకంతసాయం చేసినా, రష్యా మరింత చేస్తానని నమ్మబలికినా, చైనావచ్చి చేతులుకల్పినా, తన కార్యసాధనకోసం ఇందర్నీ వినియోగించుకుంటూ, నసేమిరా కాశ్మీర్ సమస్యను వదలిపెట్టనని అయూబ్ ఖాన్ అనేవరకు వచ్చిందంటే, అర్థమేమిటి?

అలీన విధానంలో మనకంటె రెండాకు లెక్కువ చదివినాడయా పాక్ అధినేత! భేదం ఒకటే. మన అవలంబన ఒకనీతి ననుసరించి–తన అవలంబన తన రాజ్య ప్రతిష్ఠ పెట్టిన వరవడిననుసరించి!

రష్యామాత్రం అమోఘమైన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించింది. ఈ చాతుర్యంలో కావట్యం లేదు. అందువలన పాశ్చాత్యరాజ్యాల నొకవంక, దాయాది చైనానొకవంక, ఇద్దరినీ ఒక్కదెబ్బన తుంగల్లోతొక్కి రష్యా తన ప్రపంచఖ్యాతిని పెంచుకున్నది.

మనదేశంలోవున్న రష్యాభక్తుల మితిమీరిన ప్రశంసలవలన ప్రజానీకంలో దాని పాత్రలోని విశిష్టత తెలియడంలేదు. ఇద్దరిని ఒకచోటచేర్చేటప్పుడు, ఉభయులకూ తాను స్నేహంగావున్నట్లు ప్రకటించవలసిన అవసరం, కొన్ని సర్దుబాట్లు తన పంథాలో చేసుకోవలసినఆగత్యం వుండనే వుంటుంది. అటువంటి చర్యలన్నిటినీ రష్యాభక్తులపై క్రోధంగలిగినవారు చేర్చి, కూర్చి, ఇదేనా రష్యాతలంపు అని ప్రశ్నించడం జరిగింది. ఇదెంతవరకు వచ్చిందంటే, రష్యాభక్తులు వాషింగ్టన్ వెళ్లవద్దని మన ప్రధానినికోరితే, వారికి పరమ విరోధులైనవారు టాష్కెంట్ వెళ్లవద్దని హితబోధచేసినారు. ఉచితంగా యిచ్చే ఈ బహిరంగ హితవాక్య ప్రతిపాదకులను, వారి అంతర్యాలను భారత ప్రభుత్వం సంపూర్ణంగాయెరుగును. అందువలన వాటికెంత విలువనియ్యవలెనో తూకంప్రకారంయిచ్చి, శాస్త్రి టాష్కెంటుకు వెళ్లినాడు (ఈ వ్రాసే సమయం ప్రకారం, వెళ్ళుతున్నాడు), వాషింగ్టన్ వెళ్ళబోతున్నాడు.

టాష్కెంట్‌లోగానీ, తదువరిగానీ మనకూ పాక్‌వారికీ మధ్య సమస్యలివ్వాడుండేవిగానీ, ఇకమీద రాబోయేదిగానీ



పాక్ నియంత అయూబ్

తీర్మానంగావడానికి ఒకటేమార్గంవున్నది. అదేమిటంటే, ఈ ఉపఖండంలో రాజ్యాలువేరైనా, రెంటినీ అభివృద్ధిచేయడానికి ఉమ్మడిపథకం కావలెను. అది వుంటే మిగిలిన చిక్కులన్నీ యేదోవిధంగా తీరగలవు.

ఇందుకై రాజాజీ ఒకపథకం సూచించెను (అది డిసెంబర్ 4, 1965; జనవరి 1, 1966 'స్వరాజ్య' సంచికలలో ప్రకటితమైనది). ఈయన ప్రతిది వాక్కొక్కప్పుడు స్వకీయమానసాన్నే తలక్రిందులు చేస్తూవుంటుంది. అటువంటప్పుడు, దేశం హర్షించలేదు; హర్షించకూడదు.

కాని, ఇటువంటప్పుడు దేశానికి సంకటసమయంలో వుపకరించే ప్రతిపాదన ఆ మహామేధావిద్వారా వెల్వడినపుడు, దానిని మనం ఆదరించవలెను.

ఈ ప్రతిపాదననే మరొకరూపంలో నెహ్రూ, లోహియా, జయప్రకాశ్‌వంటివారలు లోగడ సూచించివుండిరి. కొంచెం జాగ్రత్తగా మెలగివుంటే, షేక్‌అబ్దుల్లా ఈమార్గానికి వచ్చివుండేవాడు, దైర్యం ప్రకోపించి, స్వయంకృతాపరాధంవలన, పాతరవేయబడెను. అందులోనుంచి పైకితీయవలెనని జయప్రకాశ్‌ద్వారా ఒకయత్నం జరిగెనుకాని దానివెనక ఎట్టి ప్రతిపాదనవుండెనో మనకు తెలియలేదు.

'కండోమినియం'(condominium) అనేమాటను నెహ్రూ వొకప్పుడు వాడినాడు. దాని భావం: 'కలిసి చేసుకునే ఏర్పాటు'. ఇది వొక్క కాశ్మీర్‌కేగాక రెండుదేశాల పారిశ్రామిక–వ్యావసాయిక ప్రయత్నాలకువర్తిస్తే, సరిపోతుంది. తూర్పుబంగాళీల సమస్య యిందుమూలాన పరిష్కారమైపోతుంది.

లోహియా 'సమాఖ్యతుల్యబంధం' (confederation) కావలెనని సూచించెను. దీనిభావం పైన వివరించినదేగదా!

జయప్రకాశ్ ఎప్పటికైనా మన ఉపఖండంలోని ఈ రెండుముక్కలు ఏకమైవుండవలెనని సూచిస్తూనేవున్నాడు.

అవలి చైనా దురాక్రమణతత్వాన్నీ, గర్వ్యాలితనాన్నీ గ్రహించిన అమెరికా, రష్యాలు రెండూ మన యీ కలయికను కాదనవు. ఉభయులం వేరైవుంటే, మనలను రష్యా, పాక్‌వారిని అమెరికా బలపరచినవి. చైనాభూతం వచ్చేసరికి, వియత్నాంలో కలియడానికి వీలుగాకపోయినా, మన ఉపఖండంలో కలియక తప్పదని రష్యా–అమెరికా–బ్రిటన్ రాజ్యాలు గ్రహించినవి.

టాష్కెంట్ సమావేశంద్వారా వచ్చిన ప్రతిష్ఠ రష్యాకు రానేవచ్చింది. ఇక దాని ద్వారానే మన ఉమ్మడి సంకల్పం నెరవేర్చుకుందాం అని అమెరికా, ఆంగ్లసీమలు భావించవచ్చును.

స్వతంత్రపార్టీకి రష్యామీద ప్రేమలేదని వేరే చెప్పవలెనా? అయినప్పటికీ, మన ఉపఖండంలో శాంతి, సమైక్యభావాలకోసం రష్యా ప్రధాని సాయం తీసుకున్నా తప్పులేదు; నిజానికి, అట్టి సాయాన్నికోరి, స్వీకరించి, ఒక పరిష్కారమార్గం వెతకడం ప్రశంసనీయమని రాజాజీ అంటున్నాడు.

ఇదేగనక రష్యాభక్తకోటి, రష్యా విరోధివర్గం అయినట్లయితే, ఒకరు కోసిగిన్ జోక్యాన్ని ప్రశంసించి, మరొకరు నిందించి జాతరచేసేవారు.

తాత్కాలికంగా మనలను వేధించే పరిస్థితుల నధిగమించి, స్వతంత్రంగా ఆలోచించేశక్తి గలవారే దేశాన్ని ఈనాడు కాపాడగలరు.

రాజాజీ సూచనకు, యిప్పుడు ముష్టిములను చేర్చుకునే జనసంఘం అర్థంతరం చెప్పవలసిన పనిలేదు.

జనసంఘానికి కావలసింది అఖండభారతం. రాజాజీసూచన అమలుజరిగితే వచ్చేది అఖండ పాక్ – భారత సమాఖ్య.

ఇంతకూ ఆ సూచన వివరం? అందువల్ల రష్యాకువచ్చేలాభం? పాక్ ప్రభువులు అప్రతిష్ఠపాలుగాకుండా బయటపడే విధానం?

రష్యా ఆసియాలో గొప్పరాజ్యంగా పరిగణనకువచ్చింది. ఆఫ్రో–ఏషియన్ సభలలో చైనా రష్యా ఆసియారాజ్యంకాదని వాదించింది. ఇక ఇప్పుడు వాదనకు తావులేదు. రెండు ఆసియారాజ్యాలు రష్యా సద్భావాన్నికోరి తమ సమస్యలను పరిష్కరించదలచినవి. ఇంతకంటె కావలసినదేమున్నది.

పాక్–భారతరాజ్యాలేకమైతే చైనాను ఎదిరించడానికి బలమైవుంటవి. రష్యా–అమెరికాలకు రెంటికీ యిది కావలసిన ప్రయోజనం.

ఇక, పాక్‌ప్రభువులు ఇండియాతో అర్థికంగా సహకారంచేయడానికి అంగీక

—తరువాత 11 వ పేజీలో

వారం.. వారం...

దేశభ్రమరి

* అలీనవిధానంలో మనకంటెరెండాకులెక్కువచదివాడు పాక్ అధినేత!
* రష్యా అమోఘమైన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించింది
* రాజాజీ సూచన: పాక్–భారత సమాఖ్య

లోకసంచారి

★ మానవకారుణ్యంకోసమైనా ద.వీత్‌నాం హింసాకాండను ఆపుజేయించాలె

★ సుకర్ణాయ నీతివాక్యమంజరి!

★ క్యూబాకుకూడా చైనానుండి విముక్తి

★ ఆటంబాంబు–ఇంకా ఆలస్యమెందుకు?

వీత్‌నాంలో రాజీ చర్చలు జరిపించడానికి అమెరికా పట్టుదలతో ఉద్యమించింది. పోప్‌పాల్ సైతం శాంతి విజ్ఞప్తి చేసినాడు.

హో–చి–మిన్ సిద్ధంగా వున్నాడు సమాధానానికి; రష్యా ఆ ధోరణిని ప్రోత్సహిస్తున్నది. కాని చైనా ఒత్తిడి అధికం కాగానే, మళ్ళీ అతడు మరలిపోతున్నాడు.

వీత్‌నాంలో యిప్పుడు జరిగేది మామూలు మిలిటరీ చర్యకాదు. ఘోరమైన హింసాకాండ. మానవ కారుణ్యం కోసమైనా, దానిని ఆపుజేయవలసివున్నది.

ఇప్పటికీ ద. వీత్‌నాంలో అయిదింట నాలుగుభాగాలు జాతీయ విమోచనద్యం దపు గెరిల్లాలకు అధీనమై వున్నది. అమెరికా సాయాన్నిపొందే శక్తులు ఆ బృందానికి సమానమైన పక్షాన్ని సృష్టించలేకపోయినవి. ఇది అమెరికన్ పక్షంలోని బలహీనత.

ఉ. వీత్‌నాం, చైనా, రష్యాల సాయం పొందినా గెరిల్లాలు అంతపెద్ద అమెరికన్ సేనను (రమారమి రెండులక్షలమంది) విరోధించి విపరీతంగా త్యాగంచేస్తూపోవడం ఇక ఎంతోకాలం సాధ్యంకాదు.

· · ·

ఇండోనీషియాలో సుకర్ణాయ బంధీ

—తరువాత 8-వ పేజీలో

మార్చి పరీక్షలకు చేరండి! తప్పక విజయము పొందండి!

16 సం.లుగా మంచి పద్ధతులలో నడుపబడుతున్న

శ్రీ వాణి ట్యుటోరియల్ కాలేజి

51, (మంటపాలు) ఆచారివీధి, నెల్లూరు. స్థాపితం 1950

మెట్రిక్ {ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర} S.S.L.C. {బాలికలు, బాలురు}

విద్యార్థులకు సాటిలేని ట్యూషనాయివ్వబడును. ముఖ్యముగా ఇంగ్లీషు, లెక్కలు, సైన్సులలో డాక్టర్లు, ఇంజనీర్లుగా పొందదలచుకొన్నవారికి మంచిపునాది యివ్వబడును. మాయొక్క 16సం. ట్యుటోరియల్ అనుభవమునుగుర్తించి చేరండి. మా సలహా ననుసరించి చదువు ప్రతి విద్యార్థి తప్పక ప్యాసుకాగలడు.

శ్రీ వెంకటేశ్వర మెట్రిక్ సులభము. నెల్లూరే సెంటరు 1967 మార్చి పరీక్షలకు యిప్పటినుండి చేరవచ్చును. హాస్టల్ వసతి గలదు.

బాలికలకు ప్రత్యేక తరగతులు.

మా కాలేజి అక్టోబరు S.S.L.C. పరీక్షా ఫలితములు 70%

—D. SREENIVASA RAO - (Principal)



కండల నొప్పులు పోగొట్టుకోండి ఇదిగో అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు వున్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి వుండటంచేత ఒకే సీసా చాలాకాలం వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ బెణుకులకు, తలనొప్పికి, గుండె బరువుకు, ఇతర బాధలు, ఒళ్ళు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, శీతోష్ణస్థితిలో మార్పులవల్ల కొప్పులకు, బరువులకు ఇతర బాధలకు కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా వుంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా, అట్టపెట్టెలో వస్తుంది. సీసా 'ఆల్యూ'క్యాప్‌తో సీలు చేయబడి వుంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు · బొంబాయి · కలకత్తా · ఢిల్లీ

ప్రత్తిపంట : స్వీయానుభవాలు—3

ఎప్పుడు, ఎంత నీరు పెట్టాలె?




విద్యుచ్ఛక్తి వున్నచోట పంట, పంటవున్నచోట సంపద—విద్యుచ్ఛక్తి సాయంతో పారుదలపొందుతున్న పంటపొలాలు

గతవారం బోదెలెట్టా చేయాల్సిందీ, విత్తనాలు వేసేముందు తీసుకోవల్సిన జాగ్రత్తలుగూర్చి వ్రాశాను. ఇక తర్వాత స్థాయిల్లో నా స్వీయానుభవాలనుగూర్చి మనవిచేస్తాను.

బోదెకొక్కవక్కగా కొంచెం దిగుదాల్సే అరఅంగుళం లోతులో విత్తనంవేయడం మంచిది. బోదెను క్రిందిభాగంలో మొలిచినాకూడా తర్వాత తర్వాత క్రవ్వకంలో చెట్లను బోదెమీదకు నెట్టుకోవచ్చును. డిపార్టుమెంటువారు చెప్పినట్లు విత్తనాలను అగ్రసాఁ బి. ఎఁ. లో వుంది పేడ, ఎర్రమట్టి కలిపిన దిక్కు ని ద్రావకంలో పోసి తర్వాత వాటిని నీడలో పొడినేల మీద ఆరనిచ్చి వేయించాను.

ఇన్ని పనులు చేయాల్నా అనే నందేహం వున్నప్పటి కొన్ని విత్తనాలను మన వడ్డగింజలను నానవేసినట్టుగా మరుసటి



6 గంటలు నీళ్లలో నానవేసి ప్రత్యేకంగా గుర్తించిపెట్టిందాను. అవి కూడా బాగనే మొలిచాయి. నానిన గింజల్ను వొకరోజు లోపల్నే గుర్తించిపెట్టాలి. తర్వాత వేస్తే గింజలు ఎక్కువగా మొలవలేదు. కొన్ని గింజలను నీళ్ళలో వేయకుండా గుర్తించిపెట్టబోతే అనువుగాలేదు. పైన కొంచెం దూది వుంటుంది. కాబట్టి గింజల్ను వేరుచేయడం అలస్యం కొన్ని గింజల్ను నీళ్ళలో అప్పటికప్పుడు ముంది వేయించాను. వేయడానికి అనువుగావుండింది కాని మొలకెత్తడం అలస్యమైంది. కొన్నిగింజలను 24 గంటలకుమించి నానని చ్చి గుర్తించిపెట్టాను. వాటిపొట్టలువగిలి, వేసేటప్పుడు చాల గింజలు చెడిపోయాయి. కాబట్టి 6-8 గం. నీళ్లలో నాననిచ్చి వేయడం మంచిదని తోచింది.

చెట్టుకు చెట్టుకు మధ్యబోదెమీదదూరం 9 అంగుళాలు పెట్టిందాను. కర్రపుల్లలు కొలతవట్టుకొని విత్తనాలు సక్రమంగా వేయడం మంచిది. ఒక్కొక్కచోట 3,4 గింజలు వంతున వేయించాను.

ఒక దినం నెల్లూరుజిల్లా అగ్రికల్చర్ ఆఫీసు ఫీల్డుమేఁ వొకాయన తటస్థపడ్డాడు. (వత్తిచేయడంలో నాలుగు సంవత్సరాల అనుభవమని చెప్పాడు.) మొలవని దగ్గర, ఎక్కువగావున్న మొక్కలను పెరికి వాటిస్తే మూటికి 80 వంతులం వ్రతుకు కాయనినలహాయిస్తేఅలాచేయించాను. కాని మూటికి పదివంతులుకూడా వ్రతకలేదు. ఆ మొలచినవి వీవుగాకూడా రాలేదు. అ విధంగాచేయడం చరమవధగనిపించింది.

డి మాన్ స్ట్రేటర్ గారు విత్తిన 15 రోజులకు ఎక్కువగా మొలిచిన చిట్లను పెరికివేసి. వొక్కొక్కచోట రెండుచెట్లకు మించకుండా వుంచమన్నారు. కాని నేను మొదట క్రవ్వకం తర్వాత, క్రవ్వకంలో పోయిన చెట్లను చూసుకొని వారుచెప్పిన విధంగా చేయించాను. ఒక్కొక్కచోట వొకేచెట్టు వుండింది. అప్పట గ్యాప్‌ఫిల్లింగ్ (Gap filling)చేయించలేదు, కావాలని.

ఒక్క చెట్టువున్నచోట చెట్టు చాల బలిష్టమై కొమ్మలెక్కువగాను, కాయకూడా ఎక్కువగాను వచ్చింది. రెండు చెట్లున్నచోట రెండూ సన్నంగా పోయి కొమ్మలు తక్కువగాను, కాయ తక్కువగాను వుండింది. కావున మంచి సారవంతమైన భూముల్లో, ముఖ్యంగా మొలగొలుకులువేస్తే ఎదిగిపోయి, గొనుపోయి, పైరు ముందుగా వడిపోయి, తద్వారా తక్కువ దిగుబడి యిచ్చే భూముల్లో రైతు అనుభవాన్నిబట్టి బోదెమీద వొక్కొక్కచోట వొక్కొక్క మొక్కనే నిలిపితే (దిగతావి పెరికివేసి) ఎక్కువ దిగుబడిని తీయవచ్చునని నా నమ్మకం.

ఈ విధంగానే నేను మళ్ళీ యీ సంవత్సరం అక్టోబరులో ముందువేసిన భూమి స్థాయిలోని మెట్టలో "సీఅయిల్డ్ వ్రత్తి" (Sea isled cotton) వేసాను.

శ్రీ ఆల్తూరు కోటారెడ్డి, బి. ఎస్‌సి.

అందులో ఎక్కువ దూరంలో వొక్కొక్కచోట వొక్కొక్కమొక్కనుమాత్రం నిలిపాను. చెట్లు బాగానేవున్నాయి. చెట్లు యెక్కువగా పొడుగు యెదుగుతుండిన బోట్టి వొక బానెడుకు పైగా త్రుంచివేస్తే వ్రక్కకొమ్మలు యెక్కువై, చెట్లు బలిష్టంగా వస్తుంది.

విత్తిన వెంటనే మొదటితడి కట్టించాను. ఒకవారం తర్వాత మొలకెత్తని వ్రదేశాల్లో తిరిగి విత్తి, మళ్లీ నీళ్లుకట్టినాము. అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగారు నేలనుబట్టి మొత్తం పైరు కాలంలో 6, 7 తడులనీరు కడితే చాలునన్నారు. కాని వారు చెప్పిన తడులనీరు చాలనేచాలదని పించింది. మామూలు 10, 12 రోజులకొక పర్యాయం నీరు కట్టనుండినాను. మొదట మా సేంద్యగాండ్లు నేను వూరివద్దలేనప్పుడు దగ్గరదగ్గర్నే సిద్ధంకట్టారు. అందువల్ల చెట్లు పాలిపోయి వీవుగా పెరగలేదు. తర్వాత మామూలు 25 దినాలు నీరు కట్టకుండా ఆరనిచ్చాను. అప్పుడు చెట్లుబాగా ఆకుపచ్చరంగుకు తిరిగి చాల వీవుగా పెరిగాయి.

ఎడువు వేసినప్పుడు నీరుకట్టి మరలా మూడవనాడు అంటుతడి కట్టించాను. వూతా పిందెకు వచ్చినవుడు నీరు కొంచెం దగ్గర దగ్గర కట్టించాను—అంటే మామూలు వారంరోజులకొక తడికెక్కున. బాగా ఎదిగిన చెట్లు నీరు యెక్కువైతే మొదట్లో పాలిపోయినంత చిక్కువగా పోకపోయినా, ఆకులు బాగా పెద్దవై యెక్కువ కొమ్మల రెమ్మలతో పోతుబలిసిపోయి కాపు అంతగా యివ్వదు. కొద్దో గొప్పో వూతా పిందెబడితే అవికూడా నిలవక రాలిపోతవి. కావుకు వచ్చినవుడుకూడా నీరు అతిగా కట్టకూడదు.

నా భూమిలో పారుదల వుద్దికాలవ దాల యెత్తుగాను, కాస్త బలహీనంగాను వున్నందువల్ల దానికింద వేరే నగం కాలవ వరకు చెట్లు అతిగా పెరిగిపోయి కాపే యివ్వలేదు. మరలా వుద్దికాలవను వేరే కారణాలవల్ల యింకొకవైవుకు మరలించినప్పుడు ముందు దెబ్బతిన్న చెట్లు కాపుకు వచ్చాయి. మరలించిన దిక్కులో మళ్ళీ చెట్లు బలిసి కాపు తగ్గకుండావచ్చింది. బాగా నుంది నీరు యెక్కువగా కట్టలేదు అప్పుడు తొలకరింపులు వడుతుండినాయి కాన పడమటిగాలులు(అంటే మే మొదటివారం)బొట్టి వవుడు నీరు కొంచెం దగ్గరగా కట్టవల్సి వచ్చింది.

నా వత్తిచేసుచుట్టూ బి. కె. ఎం. వరి వేసివుండడంవల్ల చేనుచుట్టూ వొక అర కాలవ, అంటే వొక పెడవెడల్సున, నవ్వలలో నీరునిల్చి చెట్లు ఎక్కువగా పెరిగిపోయి కావు బాలతగ్గింది. కేనరి లోసింత వరకు వ్రత్తిని వుంచాను. చుట్టూ కేనరి వుండడంవల్ల కొద్దివర్షాంకే చేలో ఎగువమ్మ తినుకొని నీరునిల్చేది. అప్పుడు చెట్లు చాల ఎర్రబారేవి. చేన్లోదిగి దూది తీసేదానికికూడా చాల యిబ్బందిగా వుండేది.

వత్తిచేసే చేనుచుట్టూ సాధ్యమైనంత వరకు కేనరికాని, నీరు ఎక్కువగాపారే

—కొరవ 10.వ పేజీలో

గ్రాము : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

❖❖ రెడ్డీస్ కాఫీపొడి

❖❖ భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెనీ

ట్రంకురోడ్డు—కావలి.

కవితలు.

క్రొత్తసంవత్సరం రోజు—
నెల్లూరీయుని పాతసంవత్సరం పట్టీ

ఈ నవీనయుగంలో లిస్టులు (పట్టీలు) తయారు చేసుకోకుండా వుండలేకపోతున్నాడు మానవుడు. అందువల్లే Man is a tireless maker of lists అని అన్నాడు వొక భావుకుడు. ప్రతినెలా జీతంతీసుకొనే 1 తేది వచ్చిందంటే తీర్చాల్సిన అప్పుల 'లిస్టు' తయారు కావాల్సిందే; కొనాల్సిన అంగటి సామానుల 'లిస్టు' వొకటి వ్రాసుకోవల్సిందే. అట్లాంటిది అధునిక ప్రపంచంతోబాటు నెల్లూరుకూడా పాత సంవత్సరంపోయి కొత్త సంవత్సరం వచ్చింది గనుక అట్లాంటి సాంవత్సరిక లిస్టొకటి తయారు చేసుకోవడం తప్పు కాదు.

ఒక రసికాగ్రేసరుడికి వొక వనిమనిషి వున్నాడట. ఈ యజమానిగారేమో క్రొత్త క్రొత్త రంగేళి రసికాసురవాలను పొందుతుంటే యీ వనిమనిషివనేమో తన యజమాని సాధించిన రసిక విజయాల 'లిస్టు' తయారు చేసుకోవడమేనట. ఈ ఆధునిక యుగంలో నగటు పౌరజీవితం పైవని మనిషి జీవితంతో పోల్చుతగింది కొమ్మన్నాడు వొక తత్వవేత్త. ఏమైనా యీ క్రొత్తసంవత్సరంనాడు నెల్లూరుజిల్లా నగటు మనిషి తయారుచేసుకొనే లిస్టు యిట్లావుండగలదో వూహించడమే నావని గనుక అందుకు వుపక్రమించడం నాదిది.

క్రొత్తసంవత్సరం ప్రవేశించి క్యాలండరు త్రిప్పనల్సినవుడల్లా నా కవిమిత్రుడొకాయన రోదిస్తుంటాడు—"ఏడుమారినా యీడుముదిరినా పిచిమారిందీలోకంలో" అని పెదవి విరుస్తుంటాడు. నేను అలాంటి నిత్యనిర్వేదినాథీలిని కాదుగనుక గత సంవత్సరం జిల్లాకు సంబంధించిన సంగతులనుగూర్చి సంక్షిప్తంగా, సింహావలోకనంగా, వొరలిమ్మ మాదిరిగా నాలుగు మాటలు చెప్పాలనుకున్నాను, మీరేమైనా అనుకోండి అతర్వాత.

ఆర్థాలోంబ క్రొత్తసంవత్సరం యింకొక వారంరోజుల్లో రాబోతుందనగా పాత సంవత్సరం సంగతులన్ని మర్చిపోయేందుకు "బానెంకే" అనే వండుగ చేసుకొంటారట. వర్షాలు, గీసా అమ్మాయిలు, డ్యాన్సులు, మధుపానియాలు, వో, ఒకటేమిటి యిట్లా యెన్నెన్నో అనందమయ విషయాల్లో పట్టలెరియకుండా నిమగ్నులవుతారు. ఈ వారంరోజుల్లోనే ఒక్క బోస్టన్ నగరంలోని క్లబ్బుల మొత్తం కాబరే 75 లక్షల డాలర్లుంటుందని వొక వత్రిక అంచనా.

బహాఁవాళ్ళు ఎట్లరేస్తే మనకేంగాని నెల్లూరువాళ్ళు మాత్రం క్రొత్తసంవత్సరం వచ్చిందిగదా అని పాతసంవత్సరాన్ని అంతసులభంగా మర్చిపోలేరు. ముందుగా జిల్లారాజకీయ పరిణామాలనుగూర్చి చెప్పుకోవల్సింది బోలెడంతవున్నా రెండుమాటలు చెప్పి ముగిస్తాను.

దేశానికి 1947లో స్వాతంత్ర్యంవచ్చినా నెల్లూరుజిల్లాకు మాత్రం యీ 1965 అక్టోబరులోనే స్వాతంత్ర్యం వచ్చినట్టయిందని, యీ సంవత్సరాన్ని జిల్లావాసులు సువర్ణాక్షరాలతో లిఖించుకోవల్సినట్టిదని కొందరు అభివర్ణిస్తున్నారు. ఇది అట్టే అతిశయోక్తితో కూడిన అభివర్ణన అని కొట్టిపారేయవచ్చుగాని, ఇన్నాళ్లూ జిల్లా పరిపాలనా వర్గాలను తమచేతుల్లో వట్టుకొని తమ వీలుబడిక్రింద పెట్టుకొనివుండిన వొక వర్గం కుంద(బద్దలైనట్లు బ్రద్దలైపోయి దానిస్థానే బహునాయకగణత్వం వంటిది వచ్చిందిగనుక, దీనితో యీ కమిరటి జిల్లాలో నువరిపాలన అనేది నెల్లూరీయులు చవిచూడగలుగుతారనేది శుద్ధ అబద్ధం కావచ్చుగాని; వొక విమాత్రం ధంకాబొయింది చెప్పగలము.

జిల్లాజనులు జవనమానులై, చానాకాలేజి సీటుకావాలన్నా, నల్బేటుబస్తా బంబ్రోలు ధరకు కావాలన్నా, ట్రాక్కు పోస్టు కన్నా చిన్నది కావాలన్నా, రెండోకారుపర్మిటు కావాలన్నా, తమవూరికి కరెంటు స్తంభాలు నాటించుకోవాలన్నా, మరోవూరికి అవని రాకుండా బేయాలన్నా, ఒకవర్గనాయకుల దేవిడీ ముందర పడిగావులుకాసి, అదర్శనాయికగణం ముందర చేతులువలుపుకొని, ఆత్మాభిమానాన్ని, కసీన మానవగౌరవాన్ని వణంగా పడేసి పనిగడువుకునే హేయమైనస్థితి పోయి, ఆత్మాభిమానయుతంగా, చేతులు నలుపుకోనవసరం లేకుండానే కాన్తనులు వుగా పనులు జరిపించుకునే అలవాటును ఈ క్రొత్తసంవత్సరం నుంచే జిల్లావ్యాప్తం పొందే అవకాశం వుంటుందనే

—కొరవ 8.వ పేజీలో

ఇప్పుడు:— నేను

చంద్రశేఖరరెడ్డిగారి సంజాయిషీ—ఛార్జిషీ



అసలైన జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుణ్ణి— నిజమైన జిల్లాపరిషత్తు ఛేర్మెన్ను!

నా తిరుగుబాటు కాంగ్రెస్‌సంస్థమీదకాదు, నిరంకుశత్వంమీద— మా సమైక్యత స్వార్థంకోసంకాదు, జిల్లాప్రజలసంక్షేమంకోసం!

తనమీద వచ్చిన ఆరోపణలకు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి గత 29 తేది వాకాడులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సవివరంగా, సవిమర్శకంగా, సోదాహరణంగా, సూటిగా సంజాయిషీ చెప్పుకున్నారు; ప్రత్యారోపణలు గావించారు.

తన తిరుగుబాటు కాంగ్రెస్‌మీదకాదని, నిరంకుశత్వంమీదని; తమందరి సమైక్యత స్వార్థంకొరకు కాదని, జిల్లా సంక్షేమం కొరకని శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రకటించారు. "నేను ఈనెల (డిసెంబరు) 2 తేది నుంచి ప్రభుత్వాధినేతల ఆశీర్వాదబలంతో అసలైన జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా, నిజమైన జిల్లాపరిషత్తు ఛేర్మెన్‌గా వ్యవహరిస్తున్నాను."

ఒక్క వాకాడులోనేకాకుండా, ఒక్క చంద్రశేఖరరెడ్డిగారే కాకుండా; అల్లూరు వగైరాచోట్ల తిరుగుబాటు నాయకులందరూ స్వైరవిహారంచేశారు.

వాకాడు కాంగ్రెస్‌వర్కర్ల సమావేశం పంచాయతీరాజ్యం మంత్రి డాక్టరు ఎం. ఎజ్. లక్ష్మీనరసయ్యగారి సమ్ముఖంలో జరిగింది. తిరుగుబాటునాయకులు ఒక్కొక్కరుకేటి దుమ్ముదుమ్ముగా మాట్లాడుతుంటే మంత్రిగారు నివ్వెరపోయినట్లు ఆసక్తితో వింటుండినారు.

సభలో మొదటి జల్లు శ్రీ టి. సి. కొండయ్యగారిది. ప్రజాస్వామ్యంలో పార్టీ అంటే ఏమిటి అనే తార్కికవిషయాన్ని చర్చిస్తూ, దాన్ని స్థానిక రాజకీయాలకు అనుబంధించజేశారు. ప్రక్కమనిషిని మనిషిగా చూడలేనపుడు, పావలాసభ్యుడుగా చేరమని యెవ్వరినీ అడగనప్పుడు, ఇలాంటి సమావేశాలు యెన్నడూ జరపనప్పుడు, కాంగ్రెస్‌వాదులమీదనే కాంగ్రెస్‌వాదులు పోటీపెట్టినప్పుడు ఏది ప్రజాస్వామ్యం, ఏది కాంగ్రెస్ పార్టీ అని కొండయ్య కొంత ఆవేశంతోనే ప్రశ్నించారు. గత సంవత్సరం కాంగ్రెస్ శాసనసభ్యులైన శ్రీ రేబాల దశరథరామరెడ్డి కాంగ్రెస్ ప్రాథమికసభ్యుడుగా చేర్చుకో బడలేదని వెల్లడించారు. "గవర్నమెంటు అనేది వొకటుండగా, రెండవకారుకు ఎకరాకు పదిరూపాయలవంతున 75 వేల రూపాయలు వసూలుచేయడమేనా? ఇదా ప్రజాస్వామ్యపార్టీలక్ష్యం? ఇదేపద్ధతి కొనసాగితే కాంగ్రెస్ ప్రజాకోపాగ్నిలో భస్మీపటలమైపోతుంది. ప్రజలు ఎన్నడూ దీనిని క్షమించరు. కాదంటారా, ఏకవేదిక (కామన్ ప్లాట్ ఫారం) మీద చెప్పమనండి" అన్నారు శ్రీ కొండయ్య.

"ఈనాడు నెల్లూరులో జరుగుతున్న పోరాటం కాంగ్రెస్ ప్రతిష్ఠకోసం, నీతికోసం, న్యాయంకోసం. భవిష్యత్తు వారిని అభినందిస్తుంది. ఈనాడు చంద్రశేఖరరెడ్డిమీద గుసగుసలప్రచారం ప్రారంభమైనట్లు వింటున్నాం— ఈ బహునాయకత్వం ఎన్నిరోజులు? ఆరునెలల తర్వాత వీరేమవుతారు? అని. ఈనాడు చంద్రశేఖరరెడ్డిని ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు, సమితిఅధ్యక్షులు ఐక్యతతో బలపరుస్తున్నారు. 'ఎల్. డి. సమాస్తాగా నేను పదవిలో వుండదలచుకోలేదు. స్వేచ్ఛాజీవిగా జిల్లాలోని ప్రజలకష్టాలను పంచుకొని సేవచేయ నిశ్చయించుకొన్న' శ్రీ చంద్రశేఖరరెడ్డి నిర్ణయం చాలగొప్పది. మనం అహర్నిశలు చంద్రశేఖరరెడ్డికి అండగా నిలవాలె" అని గట్టిగా అన్నారు శ్రీ కొండయ్య. "ఒకయాంటోసివలె ఒకవృద్ధుడువచ్చి మిమ్ములను కలసుకోవచ్చు. ఎన్నోమాటలు చెప్పవచ్చు. అయనకు ఓటివ్వకండి—మోసపోకండి" అని కూడా హెచ్చరించారు కొండయ్య. జిల్లాలో

కరవు రాజకీయాలు— కొత్త పిట్ట!

కరవు రాజకీయాలు కూడా ఛేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డికి కలిసి వచ్చినట్లేవుంది—

జిల్లాలో క్షామపరిస్థితుల పరిశీలనకు ఉత్తరతాలూకాలలో జిల్లా కాంగ్రెస్ వుపసంఘంతో పర్యటించిన శ్రీ చంద్రశేఖరరెడ్డి ఒక కొత్త 'పిట్ట'ను పట్టారు!— అదీ ఎక్కడో కాదు శత్రు దుర్భేద్యమైన ఆత్మకూరులో!

జిల్లాపరిషత్తు కోఆప్టెడ్ సభ్యుడు శ్రీ డి. కామాక్షయ్యగారు, తాను చంద్రశేఖరరెడ్డిగారిని బలపరుస్తున్నట్లు స్వదస్తూరీతో కూడిన ప్రకటన ఒకటి చేశారు, పంపారు.

అడ్రసులేని ఆత్మకూరు కాంగ్రెస్!

జిల్లాకాంగ్రెస్ క్షామ పరిస్థితుల సంఘం 3 తేది ఆత్మకూరుకు వచ్చినపుడు ఒక బహిరంగసభ జరిగింది. ఉపన్యాసాల తర్వాత శ్రీ కాశవరెడ్డి చంద్రారెడ్డి వేదికమీదకువచ్చి ఒక కాగితాన్ని చూపారు. అది ఆత్మకూరుతాలూకా కాంగ్రెస్‌అధ్యక్షునిపేర పోస్టులో వచ్చిందట. అధ్యక్షుడెవరో పోస్టువాళ్లకురాని, ప్రజలకుగాని తెలియక, ఆ జాబు వూరంతా తిరుగుతున్నదట. అదే ఆ అనాథకాగితం!

తాలూకాకాంగ్రెస్ అధ్యక్షుడెవరైంది తెలియకపోయినా, 25 వేల రూపాయల వ్యయంతో వెలసిన కాంగ్రెస్ భవనంమాత్రం నిశ్చలంగా, నిర్జీవంగా అందరికీ కనుపిస్తుంది. అంతే! —జ. వి.

ఒక కుటుంబసంస్థగావున్న కాంగ్రెస్, ప్రజాసంస్థఅయిందని వుద్ఘాటించారు.

ధర్మపాలనకు మా బలం

శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు ఇలా అన్నారు— "మనజిల్లాలో కుట్రచేసి ఎన్. సి. రెడ్డిని బలపరచడంలేదు. జిల్లాపాలన న్యాయంగా, ధర్మంగా, సక్రమంగా జరగాలని మేమందరం వారిని బలపరుస్తున్నాము. జిల్లా వాతావరణం చాల బాగుంది; జి. ప. ఛేర్మెన్ కాకముందునుండీ ప్రజాసేవచేసి దక్షతపొందినవ్యక్తి శ్రీ చంద్రశేఖరరెడ్డి".

ఎల్. డి. సి. కాదు — పూజా!

శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారు— "నా ముందు మాట్లాడినవారు చంద్రశేఖరరెడ్డిచేస్తున్నపని లోయర్‌డివిజన్‌గుమాస్తాచేస్తున్నపనిఅన్నారు. కాని నేను దాన్ని పూజాపని అంటున్నాను. స్వేచ్ఛగా, తన కాళ్ళమీద తాను నిలబడి ప్రజాసేవచేయబూనడం తప్పా? ప్రజాస్వామ్యసూత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ, అందరం చంద్రశేఖరరెడ్డిగారికి అండగా వుంటున్నాము".

ప్రమోషన్లకోసంకాదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోట

—తరువ 11 వ పేజీలో

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి పిర్యాదు?

జిల్లాకాంగ్రెస్‌అధ్యక్షుని హోదాలో శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి ఒకలేఖ వ్రాశారని, అందులో కొన్ని ఆరోపణలుచేసి, వాటి పరిష్కారానికి వారి సహాయాన్ని అభ్యర్థించారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కాంగ్రెస్‌భవననిర్మాణానికని, రెండవకారు రైతులనుండి ఎకరాకు పదిరూపాయలవంతున పంచాయతీసమితుల అధ్యక్షులు వసూలుజేసి, ఆ డబ్బును శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, ఆనం వెంకురెడ్డి, గువ్వల వెంకటసుబ్బారెడ్డిగారలవద్ద ఇచ్చారని; దానికి వారు లెక్కచెప్పలేదని, భవననిర్మాణాన్ని ఈనాటివరకు చేపట్టలేదని; ఈవిషయంలో వెంటనే విచారణజరిపి, ఆ ద్రవ్యాన్ని రాబట్టడం అవసరమని శ్రీ చంద్రశేఖరరెడ్డి తిమ్మారెడ్డిగారిని కోరినట్లు తెలుస్తున్నది. ఈ వసూలు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి వాఙ్మూలమైన ఆదేశంతో జరిగినట్లుకూడా శ్రీ చంద్రశేఖరరెడ్డి అందులో పుదహరించారట.

జిల్లాకాంగ్రెస్‌సంఘానికి ఏ. పి. ఎజ్. 512 నంబరుకల ఒక జీప్ వున్నదని; దానిని యిప్పటివరకు తన స్వాధీనంచేయలేదని; దానిని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు తాకట్టుగాకుయిచ్చినట్లు తనకు తెలిసిందని; ఇది అక్రమమని; ఆ జీపును వెంటనే జిల్లాకాంగ్రెస్‌సంఘానికి స్వాధీనం చేయవలసివున్నదని శ్రీ చంద్రశేఖరరెడ్డి వ్రాశారట.

జిల్లాకాంగ్రెస్‌సంఘానికి ప్రత్యేకంగా వొక ఆఫీసంటూలేదని, అందువల్ల లెక్కపుస్తకాలన్నీ మాజీ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డివద్దనే వుండిపోయాయని; ఎన్నిసార్లు అడిగినా ఆ లెక్కపుస్తకాలుగాని, డబ్బు నిల్వ యేదైనావుంటే అదిగాని ఈనాటివరకు తనకివ్వలేదని శ్రీ చంద్రశేఖరరెడ్డి వ్రాసిన వుత్తరంలో తెలియజేసినట్లు అంటున్నారు. అంతేకాక; కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారలు జిల్లాకువచ్చినపుడు పిర్యాదుకని శ్రీ ఆనం సంజీవరెడ్డి తనవద్ద నాలుగువేలరూపాయలు తీసుకున్నారని, ఈనాటివరకు దానికి లెక్కచెప్పలేదని; ఈ విషయంకూడా వెంటనే పరిష్కారం కావలసివున్నదని శ్రీ చంద్రశేఖరరెడ్డి వ్రాశారట.

గుంటూరులో జరిగిన ఏ. ఐ. సి. సి. కి శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ ఆనం వెంకురెడ్డిగారలు విరాళాలు వసూలుచేశారని; ఆ

—తరువ 12-వ పేజీలో

రూ. 20 లకు బీరువా

లక్కీ ప్రయిజు బీరువాల స్కీమ్

16-1-66 తేది నుండి ప్రారంభం

17 సార్లు మీ అదృష్టాన్ని పరీక్షించండి.

(1) 6 అడుగుల ఎత్తు, 2 అడుగుల 8 అంగుళముల వెడల్పు, 1½ అడుగుల లోతుగల "నేషనల్ ఐరన్ సేఫ్ కంపెని"వారి "డబుల్‌డోర్" మరియు "లాకర్"గల స్టీల్‌బీరువా యీ స్కీములో చేరినవారికి యివ్వబడుతుంది.

(2) మెంబర్లు మొత్తము 125 మంది వుందురు.

(3) ప్రతి నెల రూ. 20/- ల వంతున 18 నెలలు ప్రతిసభ్యుడు ప్రైజము చెల్లించవలెను. మొదటిదఫా ప్రైజు వచ్చినవారికి రు. 20/- లకే బీరువా వచ్చును.

(4) 125 మంది పేర్లు కలిపి పెద్దల సమక్షములో ప్రతి నెల 16-వ తేది ఒక చీటి యెత్తబడును.

(5) ప్రయిజు వచ్చినవారికి రూ. 360/- ల విలువగల బీరువా అరోజే ఇవ్వబడును. ప్రయిజు వచ్చినవారు మరల డబ్బు చెల్లించనక్కరలేదు.

(6) ప్రయిజు రానివారు ప్రతి నెల ప్రైజము చెల్లించవలెను.

(7) చివరవరకు ప్రయిజులు రానివారికి 18 వాయిదాలు పూర్తిఅయిన తరువాత మెంబర్లందరికి ఒక్కొక్క బీరువా యివ్వబడును.

(8) బీరువా ముందుగా కావలసినవారు కొంత అడ్వాన్సుగా చెల్లించి తగిన జామీను చూపించి బీరువా తీసుకొనవచ్చును.

(9) సభ్యులు చూచుటకు మా ఆఫీసులో బీరువాలు సిద్ధముగా నున్నవి. అద్దములులేక ఇతర ఎక్స్‌ట్రా ఫిట్టింగులు కోరుకున్న, వాటికి అగు చార్జీలు యిచ్చిన చేసి యివ్వబడును.

(10) మనియార్డరు ద్వారా డబ్బుపంపి మెంబరుగా చేరవచ్చును.

—యస్. సుబ్బారావు - మేనేజరు,

నేషనల్ ఐరన్‌సేఫ్‌కంపెని. 16/91, అత్తిలోటఅగ్రహారం, నెల్లూరు.

నెల్లూరు విశేషాలు

విమర్శకుడు

డాక్టరు గోపాలరెడ్డి

డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 5 తేది సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరుకు వచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రభృతులు స్టేషన్‌లో వారికి స్వాగతమిచ్చారు.

గోపాలరెడ్డిగారు 12 తేది వరకు నెల్లూరులో వుంటారు. ఆరోజు సాయంకాలం సదరన్ ఎక్స్‌ప్రెస్‌కే ఢిల్లీకి బయలుదేరి పోతారు.

నెల్లూరులో వారికి ప్రత్యేక కార్యక్రమమేమీలేదు. యూరప్ పర్యటనానంతరం స్వస్థానాన్ని సందర్శించి పోవడమే. 9 తేది యూత్ కాంగ్రెస్ సభలోను, 10 తేది సాయంత్రం టౌన్‌హాలులో జరిగే ఫోరం ఫర్ ఫ్రీ ఎంటర్‌ప్రైజ్ వారి సభలో వుపన్యసిస్తారట.

మంత్రి శ్రీ ఏ. సి.

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు 8 తేది నెల్లూరు వస్తున్నారు. వారు ఆరోజే నెల్లూరుకువచ్చి జి. వ. సమావేశం అంతం కాబోతూ శ్రీ చెంచురామానాయుడుగారికి సన్మానం జరుగుతుండగా వచ్చి హాజరౌతున్నారు.

శనివారం సాయంకాలం సంగం, సూరాయపాలెం పంపింగు పథకముల శంకుస్థాపనలో పాల్గొంటారు. శ్రీ గోపాలరెడ్డి, మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గారలుకూడా ఈ కార్యక్రమాలలో పాల్గొంటారు.

శ్రీ చెంచురామానాయుడు

మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు గురువారం సాయంకాలం నెల్లూరుకు వచ్చారు. ఈరోజు (7 తేది) జి.వ. సన్మానాన్ని స్వీకరించి నూతన నాయకత్వాన్ని ఆశీర్వదించారు. బహుశా ఈరాత్రికే కడప పోయి, రేపు, ఎల్లుండి ఆజిల్లాలో పర్యటించి, 10 తేది హైదరాబాదుచేరుతున్నారు.

విందు-కాదు, భోజనం!

మునిసిపాలిటీల మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారికి శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డిగారు 6 తేది రాత్రి జి. వ. విన్నాంతి భవనంలో విందు-కాదు, భోజనం-పెట్టారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి వగైరా అహూతులు పెక్కుమంది హాజరైనారు.

ధనెంకుల కేసు త్రోసివేత

కులబలంతో 1962లో వరికుంటపాడు సమితి అధ్యక్షుడైనాడని, పలుస్థలనపార్టీతో ఇతరులను న్యూనతపరదారని, బి.డి.ఓ వగైరాలకు నాపణానురుపుగా తయారైనారని, తనఅధికారాన్ని దుర్వినియోగంచేసి దురాగతాలు చేశాడని, క్రి. ప్రొ. కో. 110 (ఇ) 110 (ఎఫ్) క్రింద సత్ప్రవర్తనకు పూచీ తీసుకోదగిన వ్యక్తిఅని, పూర్వపు వరికుంటపాడు సమితి అధ్యక్షుడు, శ్రీ ధనెంకుల నరసింహంపై ఆత్మకూరు పోలీస్ కందుకూరు మునిసిఫ్ మేజిస్ట్రేటుకోర్టులో తెచ్చిన అభియోగాన్ని మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ పి. ఉమామహేశ్వరరావుగారు విచారించి, పూచీ తీసుకోవలసిన అవసరం లేదంటూ, కేసుత్రోసివేస్తూ తీర్పుచెప్పారు.

ముద్దాయిని ప్రజలదృష్టిలో దెబ్బతీయుటకు, అతనిమీద ప్రతీకారం జరుపుటకు అధికారంలోవున్న పార్టీ ప్రయత్నించిందనేది ఈకేసువల్ల తేలుతుందని; వాస్తవాలమీద ఆధారపడకుండా, రాజకీయ శక్తుల ఒత్తిడివల్ల పోలీస్ ముద్దాయిమీద యీ ఆరోపణలు మోపిందనే అభిప్రాయానికి తాను వచ్చానని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా మొదటి ఎ. పి. పి శ్రీ చలపతిరావు, ముద్దాయిపక్షంగా శ్రీ దివి పిచ్చయ్యచౌదరి గారలు వాదించారు.

శ్రీ నరసింహం మీద ఆత్మకూరు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో పెట్టిన మరొక కేసుకూడా అంతకుముందే త్రోసివేయబడింది. ఆ తీర్పులోకూడా ఆ కేసు కల్పితమనే భావం స్ఫురిస్తుంది. ఇప్పుడు ఈకేసులో ఆ విషయం స్పష్టంగా వుంది. వీటినిబట్టి ప్రజాస్వామ్యంలో, పార్టీ పద్ధతి ప్రభుత్వాలున్నచోట స్వతంత్రమైన న్యాయస్థానాలు లేకుంటే ప్రజలకు దిక్కెవరు అనే ఆలోచన కలుగుతుంది.

జిల్లా క్షామం

జిల్లా కాంగ్రెస్ క్షామపరిశీలనసంఘం (శ్రీయుతులు ఎన్.సి.కొండయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి, కాటూరు నారాయణస్వామి, సిద్దయ్యనాయుడుగారలు) రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బేగిరెడ్డి బాలిరెడ్డి గారలుకల్సి సంయుక్తంగా జిల్లా మెట్ట తాలూకాలన్నీ పర్యటించివచ్చారు, వొక సమగ్ర నివేదికను తయారుచేశారుకూడా. మెట్టతాలూకాల్లో క్షామం విలయతాండవం చేస్తున్నదని, భూవసతిలేని వ్యవసాయకూలి కుటుంబాల్లో సగభాగం పనుల కోసం ప్రాథెక్టుప్రాంతాలకు వలస పోతున్నారని వారి ప్రత్యక్షకథనం. కనిగిరి, పొదిలి, దర్శితాలూకాలనుమాత్రం క్షామ ప్రాంతాలుగాప్రకటించి, కరువుపనులకుగా ప్రభుత్వం 2 లక్షలు కేటాయించినట్లుకూడా వారుచెప్పారు. వారి నివేదిక విపులంగా మరువారం. వారి ఈ పర్యటన రాజకీయ నమీకరణకుకూడా వుపయోగపడిందంటున్నారు విషయజ్ఞులు.



పెనుబల్లి వేదికమీద అపూర్వ సమ్మేళనం-వుపన్యసిస్తున్నవారు మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్య, కూర్చున్నవారు ఎడమనుంచి వరుసగా: వేమారెడ్డి వెంకురెడ్డి, ఎ. సి. కొండయ్య, చంద్రశేఖరరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, సిద్దయ్యనాయుడు, కోడూరు శ్రీనివాసులురెడ్డి, దొడ్ల లక్ష్మీనరసారెడ్డి

అభినందన

బోజమిల్-ప్లాంట్ ప్రొటెక్షన్ యిత్యాది వ్యావసాయిక వస్తూత్పత్తి లఘు పారిశ్రామికవేత్త, రాపేరియన్ శ్రీ గునపాటి బాలకృష్ణారెడ్డి అఖిలభారత పెస్టిసైడ్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడుగా యెన్నుకోబడి, టాటా వగైరా కంపెనీల సరసన తన కంపెనీకి స్థానం సంపాదించుకున్నారు.

బి. హెచ్. సి., యెండ్రిన్, డైల్డ్రిన్, వగైరా క్రిమిసంహారకౌషధాలను ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూటు వారిగణకు అర్హంగా వుత్పత్తిచేసి, ఐ.ఎస్.ఐ. మార్కును పొంది, జిల్లాలోనేకాక రాష్ట్రంలోకూడా గుర్తింపును పొందిన సంస్థల అధిపతి శ్రీ బాలకృష్ణారెడ్డి.

తనవృత్తునివిద్య పెంపు...అని సుమతి అన్నట్లు, మన మండలీయుడు, పారిశ్రామికంగా వున్నతస్థితికి రావడం మనకు సంతోష కారణమేకాదు, గర్వకారణం కావడం సహజం. శ్రీ బాలకృష్ణారెడ్డికి మా అభినందనలు.

బస్‌లో బియ్యం దొంగరవాణా

3 తేది నజీరియావారి నెల్లూరు-కడప ఎక్స్‌ప్రెస్‌బస్‌లో బియ్యం కడపకు దొంగతనంగా రవాణాఅవుతున్నవనే విషయం తెలిసి డి. ఎస్. ఓ. శ్రీ డి. సుబ్బరాయుడు; ధాన్యసేకరణాధికారులు రామచంద్రరావు, శేషయ్య, హాసేన్‌గారలు వరుగెత్తి, ఆత్మకూరువద్ద ఆ బస్సును పట్టుకొని శోధించగా; అట్టపెట్టెలలో గుప్తపరుచబడిన 5 బస్తాలు, టూల్సుబాక్సులో దాచిపెట్టబడిన ఒకబస్తా, మరొక మూడుబస్తాల బియ్యాన్ని పట్టుకొని; డ్రైవరు, కండక్టరును అరెస్టుచేసి, బస్సు స్వాధీనంచేసుకొని పోలీస్‌కు అప్పగించివచ్చినట్లు తెలుస్తున్నది.

డి. ఎస్. ఓ. గారు వేయికళ్లతో అన్ని దొంగదారులు గమనిస్తూ, చురుగ్గా గట్టిగా వ్యవహరిస్తున్నట్లున్నది. సంతోషం.

మడమనూరు మర్డరు

నెల్లూరు తాలూకా మడమనూరులో 1 తేది రాత్రి మల్లె కామయ్య అను 30 ఏండ్ల వడ్డికులస్తుడు హత్యగావింపబడినట్లు తెలుస్తున్నది. వడ్డి కులస్తులలోని యిరు వర్గాలవారిలోవున్న వైషమ్యాలే దీనికి కారణమంటున్నారు.

గ్రామకక్షలతో సతమత మవుతున్న గ్రామం మడమనూరు. ఇలాంటి గ్రామాలలో ఏమి జరిగినా సంబంధంలేనివారిని కూడా యిరికించే ప్రమాదం వుంటుంది. ఈ మర్డరుకు సంబంధించి పోలీస్ నిర్దుష్టంగా విచారించి వ్యవహరించడం అవసరం.



పెనుబల్లి వేదికమీద పంచాయతీరాజ్యత్రయం. పెనుబల్లి పంచాయతీ అధ్యక్షుడు చింతలపల్లి వెంకటకృష్ణారెడ్డి, జి. వ. చేర్మెన్ చంద్రశేఖరరెడ్డి, పంచాయతీ రాజ్యం మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్య (ఫోటోలు: ఎతిరాజ్)

పెనుబోలు వెంకట రామరెడ్డి మరణం

గూడూరుతాలూకా కొత్తపాలెం వాసి శ్రీ పెనుబోలు వెంకటరామరెడ్డిగారు 4 తేది నెల్లూరులో మరణించారు. వెంకటరామరెడ్డిగారు కొంతకాలంక్రితం పక్షవాతానికి గురియై, కోలుకుంటూ యింటివద్దనే వుంటుండినారని; 31 తేది వున్నట్టుండి స్పృహలేకుండా పడిపోయారని, నెల్లూరుకు తీసుకరాబడి చికిత్సజరిగినా స్పృహరాకుండానే మరణించారని తెలుస్తున్నది. వారి వయస్సు 60 సంవత్సరాలు వుండవచ్చు.

శ్రీ వెంకటరామరెడ్డి గూడూరు డివిజన్‌లో ప్రముఖుడు. పాతరోజులలో రాజకీయంగా ఆ ప్రాంతంలో ప్రముఖపాత్ర వహించినవాడు. రైతుసంఘాలను స్థాపించి పనిచేసినవాడు. సంస్కారి, వాక్చతురత కల వ్యక్తి. స్నేహశీలి. డాక్టరు పి. సి. రెడ్డి, శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారల బావ; శ్రీ కాకటి కోదండరామరెడ్డిగారి పక్షకుడు.

వెంకటరామరెడ్డిగారి మరణానికి వారి కుటుంబానికి, ఆత్మబంధువర్గానికి మా గాఢ సానుభూతి తెలియచేస్తున్నాము.

బాడుగకు

ఆఫీసులకు, బ్యాంకులకు వుపయోగపడే 6 గదులు, వరండాగల యిల్లు బాడుగకు యివ్వబడును.

-: వివరములకు :-

బి. సీతారామయ్య,
16/33 పొన్నలగడ్డవారివీధి,
నెల్లూరు.

YOUNG MEN'S ATHLETIC ASSOCIATION, GUDUR.

Badminton Fives Tournament from 4-2-1966 to 6-2-1966 Open only to teams and players in Nellore District.

Entries close on 25-1-1966
Entrance Fee: Rs. 5/- per team
Free LODGING PROVIDED

Winners will be awarded ever rolling silver Cup besides individual silver cups to winners & Runner-up.

S. V. Baktavatsala Reddy, President. **B. Madusudana Reddy**, Secretary.
Mittapalem St. GUDUR.

కె. సి. చారిటీస్ ఫండ్ లాటరీ (బరంపురం)

30-12-65 తేది జరిగిన "డ్రా" సంక్షిప్త ఫలితములు.

ప్రైజు:	మొత్తం:	టిక్కెట్టునెంబరు:	ప్రదేశము:
1-వ ప్రైజు	రూ. 1,15,000/- లు	YC 1047	కలకత్తా.
2-వ ప్రైజు	రూ. 28,000/- లు	PH 5236	రామాల (U.P.)
3-వ ప్రైజు	రూ. 10,000/- లు	NM 5026	రాజాపూర్ (U.P)

మరియు వివిధ యితర ప్రైజులు రూ. 1000/- లు మొదలు రూ. 20/- లు వరకు పంచబడినవి.

మరో అవకాశము "డ్రా" తేది 30-4-1966

గొప్ప అవకాశము!! ఈ తరుణం ప్రైజు మీదే కావచ్చు!!

బారాబతిరాఫిల్ 13-వ 'డ్రా' తేది : 13-2-66

[ఒరిస్సా ప్రభుత్వముచే అనుమతించబడిన "ధర్మనిధి" లాటరీ]

మొత్తం రూ. 2,61,866/- లలో 1001 గ్యారంటీ ప్రైజులు. మొదటి ప్రైజు రూ. 1,10,000/- లు మొ॥ కనీసం రూ. 22/- లు వరకు వివిధ తరగతుల ప్రైజుల అవకాశము గలవు.

పూర్తి వివరములకు:- డిస్ట్రిబ్యూటర్సు:-

N. V. ఆచారి - "శ్రీనివాస్ టూర్స్"
(ఆఫీసు టౌన్‌హాలు ఎదుట) ట్రంకురోడ్డు-నెల్లూరు (ఎ.పి.)



కవికోకిల వైజ్ఞానిక నగదు బహుమతిని డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తికి అందజేస్తున్న శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డి.

ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

బలంతో నిలబడాలిగదా! క్రొత్తమార్పుల దృష్ట్యా పరిషత్తు కాంగ్రెస్ పార్టీలో తన స్థానమేమిటో తెలిసికోవాలకదా! 6 తేది పిలువబడిన పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశం ప్రాధాన్యం వహించుటకు అదే కారణం.

పరిషత్తు గెస్టుహౌస్‌లో జరిగిన ఈ సమావేశానికి 26 మంది సభ్యులొచ్చారట. అసలు జిల్లాపరిషత్తు సభ్యులసంఖ్య, కలెక్టరుకాక 52. ఇందులో కమ్యూనిస్టులు 4, జనసంఘం ఒకటిపోను మిగిలిన 47 మంది కాంగ్రెస్‌సభ్యులు. వీరిలో శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, అంజనమ్మ, చెంచురామానాయుడుగారల సభ్యత్వాలు రద్దయినవి. అంటే ప్రస్తుత సమావేశానికి పార్టీసభ్యులసంఖ్య 44 అన్నమాట.

ఈ సమావేశానికి వచ్చినవారికంటే రానివారిపేర్లు చెప్తాము. సూళ్ళూరుపేట, వెంకటాచలం, రాపూరు, పొదలకూరు, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఉదయగిరి, కావలి, వెలిగండ్ల, కనిగిరి, ఉలవపాడు సమితి అధ్యక్షులు; నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి, బొల్లాచెంచయ్య; శ్రీ వి.సి.సుబ్బారెడ్డి, ఆనం సంజీవరెడ్డి, కోవి రామయ్యచౌదరి, పులి వెంకటరెడ్డి, మేర్లపాక మునుస్వామి, యలంపల్లి పెంచలయ్యగారలు. అంటే సంజీవరెడ్డిగారితోపాటు వారివర్గంవారంతా ఒక్కుమ్మడిగా, ఉద్దేశ్యపూర్వకంగా గైర్‌హాజరైనారన్నమాట. సమావేశానికి రానివారిలో చంద్రశేఖరరెడ్డివర్గీయులుకూడా వున్నారు. అదీగాక ఇద్దరుఅధ్యక్షులు; తటస్థులొకొందరున్నారు. తాము విశ్వాసతీర్మానానికి అనుకూలురమని ముందుగా చెప్పుకొనిపోయి, తర్వాత సంతకాలుచేసినట్లు తెలుస్తున్నది.

సమావేశంలో విశ్వాసతీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు ఒక చిన్న ప్రసంగం చేశారట. జిల్లాలోని కాంగ్రెస్‌లోవచ్చిన మార్పుల దృష్ట్యా, చంద్రశేఖరరెడ్డి తాముచేసిన ఛేర్మెన్అని, తమను ఏ క్షణంలోనైనా ఆతనిని తీసివేసేబలం వున్నదని కొందరు అంటున్నారని వినడందృష్ట్యా ఈతీర్మానం అవసరమైనదనే ధోరణిలో శ్రీ దశరథరామరెడ్డి చెప్పినట్లు తెలుస్తున్నది. తీర్మానాన్ని శ్రీ టి. సి. కొండయ్యగారు బలపరచారట. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ఇదికాక మరికొన్ని తీర్మానాలుకూడా చేయబడినవి. స్థానికసంస్థల ఖాళీలను శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి, శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి (ఉలవపాడు ప్రెసిడెంటు) గార్లను కాంగ్రెస్‌అభ్యర్థులుగా నిర్ణయిస్తూ; జిల్లాలో డెల్టాప్రాంతమైన 1½ తాలూకాలో మినహా, మిగిలిన తాలూకాలన్నిటిలో ధాన్యంలెవీపద్ధతి విరమించవలసిందిగాను; క్షామప్రాంతాలుగా ప్రకటించబడిన తాలూకాలలోకూడా కొంతప్రాంతంలో పైర్లు పూర్తిగా దెబ్బతిన్నందున అటువంటిచోట్ల కూడ స్పెషల్ రెమిషన్ యివ్వవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతూ; జి. ప. కాంగ్రెస్‌సభ్యులు సంవత్సరములో రెండు జి. ప. సమావేశముల భత్యాలను జి. ప. కాంగ్రెస్‌పార్టీకి విరాళమిచ్చుటకు ఆమోదిస్తూ; మంత్రి శ్రీ చెంచురామానాయుడు గారిని 7 తేది సమావేశంలో సన్మానించుటకు నిర్ణయిస్తూ తీర్మానాలు గావించబడినవి.

ఈరోజు 7 తేది జి. ప. సమావేశం జరిగింది. అన్నివర్గాలవారు హాజరైనందున నిండుగావుండింది. సెగలు, పొగలు వుంటాయని వచ్చిన ప్రేక్షకులతో జి. ప. భవనం వరండాలు క్రిక్కిరిసిపోయాయి. ప్రతిపక్షీయులు శ్రీ రామకృష్ణయ్య, రంగారెడ్డిగారల ప్రశ్నలకు ఎన్. సి. సౌమ్యంగా సమాధానాలు చెప్పి మెళకువగానే నర్దుకొన్నట్లున్నారు. విప్లవ నాయకులు వూహించినరీతిగానే 4 వ స్టాండింగ్‌కమిటీకి శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి ఎం. ఎల్. ఎ., 2 వ స్టాండింగ్‌కమిటీకి శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి (ఉలవపాడుసమితి) గారల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిపోయాయి. వివరాలేమైనావుంటే మరువారం.

—మా. వి.

—

కామకోటిపీఠాధిపతి

(మొదటి పేజీతరువాయి)

వుండాల్సిందే, యీ అన్వేషణలు, పరిశోధనలు, శోధనలు జరిపి జీవిత రహస్యాలను సాక్షాత్కరించుకోవల్సిందే. ఈ జీవిత జీవిత వుద్యమానికి అంతమనేది బహుశా వుండదేమొ. ఈకోవకు చెందినవారే శాస్త్రజ్ఞులు, యోగులు, తాత్వికులు, ఋషులు.

బహుశా ఈ ఋషుల శ్రేణిలోనివారేమొ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వాములవారు. పాశ్చాత్య దేశాల్లో క్రీస్తుమతస్తులకు శ్రీ పోప్ యెట్లనో, భారతదేశంలో హిందూమతస్తులకు కంచికామకోటి పీఠాధిపతులవారు అట్లనే!

కంచి కామకోటి పీఠాధిపతులవారు నెల్లూరుకు 4 తేదివచ్చి దర్గామిట్టలో శ్రీమతి రేబాల సులోచనమ్మగారి స్థలంలో విడిది చేశారు. అక్కడ పందిలి వేయించడం, తదితర విడిది యేర్పాట్లన్నీ సులోచనమ్మ, వారి సోదరీమణి శుక్రవదగారలు చేయించారు. స్వాములవారితోకూడా చిన్నస్వామి శ్రీ జయేంద్ర సరస్వతిస్వామి, శిష్యప్రశిష్య సేవకగణం అంతాకల్సి దాదాపు 150 మందితో కూడిన పరివారం, ఏనుగులు, గోవులు, మైరుబండ్లు, పల్లకీలు, శకటాలు-యిట్లా యిదో పెద్ద సంస్థానం.

తొలిరోజు ద్వాదశినాడు తంజావూరు నిడుమంగల్‌కు చెందిన టి. కె. వి. యస్. వదయార్‌వారు వచ్చి ద్వాదశి పూజలు జరిపించారు, (ప్రత్యేకంగా యీ ద్వాదశి పూజలు జరిపించేవారికి లక్షరూపాయల శాశ్వతనిధి వున్నదట. దాని మీదవచ్చే వడ్డీతో యీ పూజాదికాలు జరిపిస్తారట) తర్వాత బుధవారంనాడు సుబ్బమ్మగారు పూజలు చేయించారు. 1116 లు, 3 బస్తాలబియ్యం, పూజ సామాన్లు యిచ్చి భిక్షవందనం తీసుకొన్నారు. దాదాపు వెయ్యిమందికి అన్నదానంకూడా చేయించారు.

బుధవారం సాయంత్రం అక్కడినుండి నెల్లూరు రాజవీధిలోని ఆంజనేయస్వామి దేవాలయావరణలోకి వచ్చి అక్కడనుండి ప్రత్యేకమైన పల్లకిలో వూరేగింపుగా స్టోన్‌హౌస్‌పేటకు తీసుకొనిపోబడినారు. రాజవీధి కూడలినుండి వుత్సవంగా వెళ్లిపోయే ముందు వారి దర్శనంకోసం తహతహలాడిపోయారు, అక్కడ క్రిక్కిరిసిపోయిన దాదాపు పదివేలమంది జనం ('భక్త' జనం అందాం!) స్త్రీలు, పురుషులు కిటకిటలాడిపోయారు.

ఈ జనం త్రొక్కిడిని పోలీసులు అదుపులో పెట్టుంటే, స్థానిక 'భక్త' ప్రముఖులు బొక్కాలు తీసివేసి పట్టి పంచలతో శివమెక్కినట్లు అడుగులేస్తూ ముందు నడుస్తుంటే, యింకా ముందు బాణాసంచా ప్రేలుడులు జరుగుతూవుంటే, బ్రహ్మాండంగా అలంకరింపబడిన వున్నతమైన పూలపల్లకిలో వూరేగింపు కొనసాగుతుండగా ట్రంకురోడ్డులో నిలబడివుండిన యీవిలేఖరికి స్వామివారి యాదృచ్ఛికమైన అతి సమీపదర్శనం లభించింది.

నిజంగా స్వామివారు ఋషితుల్యులు, కాదు ఋషిపుంగవులే అనిపించింది. క్రింద రోడ్డుమీద త్రొక్కిడి పడుతున్న వేలాది క్షుద్ర సామాన్య జనసందోహాన్ని ఏమీ గమనించనట్లు యెక్కడో సుదూర భవ్య దివ్యలోకాలవైపు తమదృష్టి కేంద్రీకృతమైవున్నట్లు నిశ్చల, నిర్మల ప్రేమపూర్ణ దృక్కులు యీ విలేఖరిని ఆకట్టుకొన్నాయి. అదే యీ విలేఖరికి ప్రాప్తం అనుకున్నాను!

ఆధ్యాత్మికం అన్నతర్వాత ప్రశాంతత, గంభీరత అవసరం. కానీ అవేమీలేకుండా బ్యాండుమేళాలు, బాణాసంచాలు - యీ రణగొణ ధ్వనులతో గంగజాతరలాగ - యేర్పాటు చేయడం నాకేదో గడబిడగా అనిపించినా ఆధ్యాత్మికాలకుకూడా యీ రకం ప్రచారాలు అవసరమేమో ననిపించింది.

ఊరేగింపు స్టోన్‌హవుస్‌పేటకు వెళ్ళింది స్వామివారు శ్రీ నిత్యానందస్వామివారి మఠంలోను, వారి అనుచరులు అన్నదాన సమాజంలోను విడిదిచేశారు. గురువారమంతా వైశ్యబృందంవారిచే పూజాదికాలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్టోన్‌హవుస్‌పేటలో పేదలకు పెద్దయెత్తునే అన్నదాన ఫలదానాలుచేసినట్లున్నారు. శుక్రవారం వేదవన పౌర్ణమ ఘడియల్లో పెన్నవొడ్డున క్షురకర్మ చేసుకున్నారట. వెంకట్రామాపురంలోని మోడేగుంట మునిరెడ్డిగారి గృహప్రవేశోత్సవం జరిపి పూజగైకొంటారట. శనివారం డాక్టరు అనంతనారాయణయ్య, ఆదివారం ఇంగువ కృష్ణయ్యగారల పూజలుంటాయట. పూజ అంటే సామాన్యంకాదు - రూ. 1116 లు భిక్ష, 8 బస్తాల బియ్యం, ఇతర పూజసామానులు యివ్వాలట! స్వామివారి వయస్సు 72 సంవత్సరాలంటున్నారు. ఆదివారంవరకు నెల్లూరులోనే వుండి తర్వాత ఎటువెళ్తారో తెలియదు. ప్రశాంతంగా స్వామివారి బోధామృతాన్నిగ్రోలే అవకాశాన్ని పెత్తనంచేసే నిర్వాహకులు కల్పించివుంటే బాగుండేది. ఈ పెత్తనం చేసేవారిలో కూడా యేవేవోరాజకీయాలట!

—— —బంగోరె.

టి. టి. కృష్ణమాచారి

(మొదటి పేజీ తరువాయి)

దానికి చాలా కృషిచేశారు. మొరార్జీ దేశాయిగారికి చాలావిధాలా ఎన్నోరకములుగా నచ్చచెప్పిచూశారు కాని దేశాయ్‌గారు ఎంత పట్టుదలకల వ్యక్తో మనకు తెలుసు. సంజీవరెడ్డిగారు నిరాశ చెందక తప్పలేదు వారు మళ్లీ ఢిల్లీ వెళ్లిపోయిన తరువాత బ్రహ్మానందరెడ్డిగారు తమసహజమైన సరళ ప్రవర్తనతో కృష్ణమాచారి నాంధ్ర రాజదానికి ఆహ్వానించడం అదనంగా సహాయం పొందడం జరిగింది.

నేనిమధ్య మన వర్కింగ్ పత్రికావిలేఖరిలో ఒక ప్రధానాధికారితో సంభాషించినప్పుడు రాజమండ్రి రైలురోడ్డు వంతెనకు సంబంధించి ఎన్నో వివరాలు తెలిశాయి. రోడ్డును కూడా జతచేసినందున అయేటటువంటి రెండుకోట్ల రూపాయలను ఇచ్చేటందుకు కేంద్రంచేత ఏదోవిధంగా బ్రహ్మానందరెడ్డిగారు ఒప్పించారు. కాని ఈవంతెన నిర్మాణం కావడంతోనే అది ఉపయోగంలోకిరాదు. దాన్ని ప్రజలు, మోటారు బండ్లు ఉపయోగించాలంటే, రాజమండ్రి నగరం వెడుపలినుంచి సుమారు పదిమైళ్ల రోడ్డువేయాలి. నదికి అవలవైపుకూడా కొత్తరోడ్డునిర్మించాలి. దీనిఖర్చు రెండుకోట్లరూపాయలదాకా అవుతుంది. అధనం రాష్ట్రప్రభుత్వంవద్ద ఇప్పట్లోలేదు. కృష్ణమాచారిగారుచూపిన ఆటంకంకూడా, ఈ నిధినిసైతం వెచ్చించడానికి రాష్ట్రప్రభుత్వం నమ్మతినికాని, అందుకుతగిన సామర్థ్యాన్నికాని చూపలేకపోయినందుననే.

మన రాష్ట్రంలో వృద్ధిచెందుతున్న మత్స్యపోషణ పరిశ్రమకుకూడా కృష్ణమాచారిగారు చాలా సహాయంచేశారు.

ఈరోజున ఇక్కడ రాష్ట్ర పర్యటన కోసం వచ్చిన నీలం సంజీవరెడ్డిగారు, కృష్ణమాచారిగారి రాజీనామాకు విధానాలపైనకాని ఇతర ఏ రాజకీయ సమస్యలపైన కానీ వచ్చిన విభేదాలు కారణాలులేవనీ, కేవలం అయనపై వచ్చిన ఆరోపణల విచారణకు సంబంధించి అవలంబించదగు కార్యసరళిని గురించిన విభేదమే ఈ పరిణామానికి దారితీసిందని అన్నారు.

ఇతె కొత్త ఆర్థికమంత్రి గురించి ఆయన చేసిన పొగడ్తనుచూస్తే, కేంద్ర మంత్రి వర్గంలో కలిగిన మార్పు ఆయనకు విచారాన్ని కలిగించినట్లేమీలేదు. కొంతకాలంగా, సంజీవరెడ్డిగారు తమ పాతకార్ని అనుసరించి, మళ్లీ హైదరాబాదు వచ్చేస్తారని అవుతున్న ప్రచారానికీ, కృష్ణమాచారిగారిలో ఆయనకు గల అసంతృప్తికరమైన సంబంధానికీ, సంబంధం లేకపోలేదు. అటు కామరాజ్‌గారితో కూడా ఈయనకంతగా తృప్తికరమైన సంబంధాలు పెక్కు కారణాలవల్ల పూర్వంవలే ఇప్పుడులేవు. కృష్ణమాచారిగారు ఇంతకాలం కేంద్రప్రభుత్వంలో కామరాజ్‌గారి ప్రతినిధిగా ఉంటూ ఆయన అపారమైన రాజకీయమైన పలుకుబడికి ఆధారంగా వున్నారు. ఇప్పుడా ఆధారం పోయింది. పైగా ప్రధానమంత్రిగారు కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రదించడంకూడా చేయకుండా కృష్ణమాచారిగారి వారసుని నిర్ణయించి, తమకిటీవల కలిగిన వున్నతమైన రాజకీయ స్థాయిని ప్రదర్శించారు. ఇది ఢిల్లీలోను, ఇక్కడకూడా సూక్ష్మగ్రాహ్యులైన వారికి కామరాజ్ పలుకుబడి క్షీణింపుగా కనిపిస్తున్నది. దానిలో అతుల్యఘోష్ పలుకుబడి ఇనుమడించినట్లుకూడా కనిపిస్తున్నది. ఇది సంజీవరెడ్డిగారికి సంతోషదాయకమైన పరిణామం.

ఈ పరిణామం బ్రహ్మానందరెడ్డిగారికి కూడా సంతోషకరమైనదే. ఢిల్లీలో వచ్చిన ఈ మార్పులకారణంగా సంజీవరెడ్డిగారు మళ్లీ హైదరాబాదువచ్చి 'గ్రీన్‌లాండ్'ను అలంకరించే అవకాశం సన్నగిల్లింది.

——

సంక్రాంతికి
ప్రత్యేక రకాలు
★
మీ కొలతల్లో
మీరు కోరిన
దుస్తులు
★
మీ ఎన్నికకోసం
మీ మన్ననకోసం
నిరీక్షిస్తున్నాయి
★
సిటీడ్రెస్ హౌస్
ట్రంకురోడ్డు—నెల్లూరు
ఫోన్ : 441.

TYPE WRITERS FOR SALE

One Remigton No. 10 Model and one L. C. Smith (U. S. A. Standard size) in working condition for sale for Rs 250 & 350 respectively.

Nellore News Printers,
Athitota Agraharam,
Trunk Road, NELLORE.

NOTICE

Summons to Legal Representatives of a Deceased J. Ds.

In the Court of the Sub-Judge at KARIMNAGAR

E. A. No. 66 of 1965 in

E. P. No. 51 of 1964.

BETWEEN:-

V. Papiah ... —D. H.

AND

K. Ram Krishna Reddy

To:

1. Sarojini Devi W/o Arjula Ramchandrareddy R/o Abdulnagar, Tq. Warangal 2. Kasarla Pushamma W/o Kasarla Venkat Reddy R/o Pangadipalli, Tq. Parkal, Dist Warangal 3. Nirmalamma W/o Gadarla Thirpath Reddy, Resident of Mallaram (v) Tq., Karimnagar.

Where as the plaintiff-D.H. instituted an E.P. in this court against you (defendant-J. D. Kalva Venkat Reddy) who has since deceased, and whereas the said plaintiff-D. H. has made an application to this court alleging that you are the legal representative of the said Kalva Venkat Reddy, deceased and desiring that you be made the defendant J, D. in his stead.

You are hereby summoned to attend in this court on the 15th day of January 1966 at 11 a. m. to defend the E. P. and, in default of your appearance on the day specified the said L. R. petition will be heard and determined in your absence

-Khaja Jamaludin Ahmed
Advocate for D. H.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

నత్తి డి॥ ము॥ కోర్టులో

O.S. 328 of 63. E.P. 167 of 65

సుబ్బాలు లక్ష్మయ్య, సాకిన్-తిమ్మసముద్రం — వాది.

పోలిరెడ్డి సుబ్బారాయుడు, సాకిన్-తిమ్మసముద్రం — ప్రతివాది.

పై నెంబరులోని ప్రతివాదియొక్క షెడ్యూలు దాఖలా ఆస్తులు 19-1-66 తేది వేలం అవును. కొనేవారురావలెను.

షెడ్యూలు:-

అనంతపురం రి.డి. గుంతకల్లు రి. సబ్ డి. చేరిన తిమ్మసముద్రం గ్రామం 8-వవార్డు, డోర్ నె. 283 రు గల ఇంటికి చెక్కుబంది: [తూ] పోలిరెడ్డి మానిక్యం యిల్లు [ప] వంకదారి హనుమంతయ్య యిల్లు [ఉ] పబ్లికురోడ్డు [ద]నందు. ఈమధ్య ఉత్తరం తలవాకిలిగలది. [తూ - ప] 6 గజాలు [ఉ - ద] 22 గజాలు గలది.

—కె వి రఘురామరావు—అడ్వకేటు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు ఐ. పి. నె. 2/1957 రు. సన్నపరెడ్డి వెంకారెడ్డి—యిన్‌సాల్వెంటు.

పై నెంబరు యిన్‌సాల్వెంటు తాలూకు దరిశితాలూకా, కొటికలపూడి గ్రామంలోని యిల్లు, మరియు పట్టా నె. 204 రు సర్వే నె. 292/2 రులో పూర్తి విస్తీర్ణం 51-26 సెంట్లులో యిన్‌సాల్వెంటుకు హక్కు గల యు 1-20 సెంట్లు భూమిని ఈ ఆఫీసులో 25-1-1966 తేది వగలు 2 గంటలకు బహిరంగ యేలము జరుపబడును. వేలం యిస్తిహారు షెడ్యూలు వగైరాలు పాటదారులు ఈ ఆఫీసులో చూచుకొనవచ్చును.

—బి. విశ్వనాథం, అ॥ రిశీవరు, నెల్లూరు

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. నె. 43/1954. మద్దిరెడ్డి హుసేనారెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి, ఆత్మకూరుమజరా, అల్లీపురం, ఆత్మకూరు తాలూకా, నెల్లూరుజిల్లా — ఇన్‌సాల్వెంటు.

పై నెంబరు ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఈ ఆఫీసులో దాఖలుకాబడి యుండు క్రెడిటర్ల బాకీ రుజువు పత్రములను గురించి ఏ క్రెడిటరైనా ఆక్షేపించు యెడల అట్టి ఆక్షేపణలు ఈ ఆఫీసులో 12-1-1966 తేది వగలు 2 గంటల లోగా చేయవలెను.

—బి. విశ్వనాథం,
అఫిషియల్ రిశీవరు, నెల్లూరు.



* ఆహారసమస్య *
తీరేదెప్పుడు? మనం బాగుపడేదెప్పుడు?

ఇన్నాళ్ళూ వ్యవసాయాన్ని దాని ఖర్మాన దానికి వదిలిన కారణంగా గడచిన 15 యేండ్లుగా మన ప్రభుత్వం అమెరికానుండి దాదాపు 350 లక్షల టన్నుల ఆహారధాన్యాలను తెచ్చుకున్నాం. మొదటి పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి కొద్ది ప్రాముఖ్యతనిచ్చినా తర్వాత భారీ పరిశ్రమల మోజులో పడిపోయి వ్యవసాయాన్ని చులకనచేయడం జరిగింది. వ్యవసాయాన్ని ఇంత చిన్నచూపు చూడకుండా చిన్నచిన్న నీటివసరులకై కొంత కసినశ్రద్ధ తీసుకొనివుంటే యీ స్థితి వుండేదికాదు.

ఈనాడు యుద్ధ వాతావరణంలో ఆయుధాలకై వొకవైపు, ఆహారంకోసం మరో వైపు ప్రపంచ పేట ప్రారంభించేస్థితికి వచ్చాం. ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పుకలిగి యావచ్చే నాలుగో ప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకై పెద్ద మొత్తాలు కేటాయించబోతున్నారని వింటున్నాం. అయితే అదనం న్యాయంగా

> **శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి**

వ్యవసాయదారునికి అం దిన నాడే కదా పూర్తిఫలితం చేకూరేది! అడుగడుగునా అవినీతి తొంగిచూస్తూ పంచాయతీరాజ్ ఎన్నికల్లో గ్రామ రైతాంగజీవితమే అరుసూకై ప్రతిగ్రామం రెండు పార్టీలుగా చీలిపోయిన యీ దశలో వ్యవసాయదారునికి ప్రభుత్వసాయం న్యాయంగా, పక్షపాత రహితంగా అందగలదని హామీ ఎవరినుండీ రావడంలేదు.

నిన్నమొన్నటిదాక తరుగు రాష్ట్రమైన మద్రాసు యిటీవలదాక ఆంధ్ర, అందులో నెల్లూరు, బియ్యంపై ఆధారపడుతూ వొక మద్రాసుకేకాక మైసూరు, కేరళకు కూడా మనరాష్ట్రంనుండి బియ్యం సరఫరా అవుతూ 'అన్నపూర్ణ' అని పేరు గాంచిన ఆంధ్రరాష్ట్రంలో యీనాడు వ్యవసాయం చేయడమంటేనే యెంతో యిబ్బందికరంగా వుంటున్నది. సంవత్సరం పొడుగునా కష్టించినా పక్షంరోజుల అనావృష్టితో దైవంమీద భారంవేసి యెదురు చూడాల్సివస్తున్నది. సకాలంలో సరి అయిన రేటుకు యెరువు దొరకదు. ఫిల్టరు పాయింటు వేసుకొని కరెంటుకోసం దరఖాస్తు పెట్టుకుంటే సంవత్సరాలు గడుస్తున్నా సిఫార్సు లేనిదే రావడంలేదు. ఇంజనుకోసం అప్పు దరఖాస్తు పెట్టుకొంటే అధికారపార్టీ అనుయాయులకు తప్ప ఇతరులెవ్వరికీ రావడంలేదు. రైతులు పనులు మానుకొని అధికారులు, 'ప్రజాప్రతినిధుల' చుట్టూ తిరగడం ఆచారమై పోతున్నది.

రెండోకారుకు అధికార అపరాధపు శిస్తులు, అనధికార చెల్లింపులతో రైతు పీడింపబడుతున్నాడు. సహకార అప్పులు అని సహకారాలున్నవారికేతప్ప అందడం లేదు. ఇన్ని వ్యథలతో బాధలతో సేద్యం చేసి మిగిలే ముష్టధాన్యం అమ్ముకొందామంటే ఎన్నెన్నో ఆడ్డంకులు. అర్థంలేని చట్ట నిర్మాణాలు! ఇట్లా రైతుకు అడుగడుగునా, అణువణువునా ఆంధ్రలో ప్రభుత్వపరంగా యేలాంటి ప్రోత్సాహమూలేకుండా పోతున్నది. ఇది ఆంధ్ర రైతాంగం స్థూలమనుగడ.

మరి యిందుకు భిన్నంగా మద్రాసు రాష్ట్రం కొంతకుకొంత మెరుగవుతూ స్వయంపోషకంగా తయారవుతున్నది. అక్కడ బావులు త్రవ్వాలన్నా, ఎలక్ట్రిక్ మోటార్లు, ఎరువులు కావాలన్నా ఆయా శాఖల స్థానికాధికారులు తగు ప్రోత్సాహమిచ్చి చకచకా పనులు జరిపించుకొంటూ ముందుకు వడునిస్తున్నారు. ఈ విధంగా యికమీదట 2, 3 సంవత్సరాలు జరిగితే ఆంధ్రకే మద్రాసు ఆహారాన్ని నష్టయిచేసే స్థితికి వెళ్ళినా ఆశ్చర్యపడాల్సింది లేదు.

దేశంలో ఆహారధాన్యాల కొరత అసలు 8 శాతంకంటే ఎక్కువలేదని కొందరు నిపుణుల అంచనా. ఈమాత్రం కొరతను మనం నివారించుకోలేమా? ఈ అత్యవసర పరిస్థితిలో ఆహారాన్ని పొదుపుగా వాడుకుంటే యీకొరత కొంతకుకొంత తగ్గదా? ప్రధాని శ్రీ శాస్త్రి "వారానికి వొకపూట వుపవాసం" అనే నినాదాన్ని పూరించారు. దురదృష్టవశాత్తు నాయకులు యీ నినాదాన్ని నిలువునా సిలుగార్పించేస్తున్నారు. ఈ సూక్తికి ప్రజల్లో తగిన ప్రచారాన్ని కల్గించలేకున్నారు. గెస్టు కంట్రోల్ ఆర్డరనే చట్టాన్ని ప్రవేశపెట్టినా 'కంచే చేనుమేసినట్టు'గా ఆ ఆర్డరును ప్యాసుచేసిన మనమంత్రి వర్యులే, శాసనసభ్యులే తమ తమ దండగమారి పర్యటనల్లో వందలాది ప్రముఖులబంతిలో విందుభోజనాలు సుష్టుగా భోంచేస్తున్నారు. ఇక ఆహారసమస్య తీరేదెప్పుడు? మనం బాగుపడేదెప్పుడు?

—

కూనిరాగాలు

(4 వ పేజీ తరువాయి)

సూచనలు కనపడుతున్నాయి. కాదంటారా?

అదీగాక ఎప్పుడూలేనిది జిల్లాకు యీ సంవత్సరమే వొకరికి ఇద్దరు మంత్రులు వచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో వీరిద్దరిలో ఎవరు పవర్‌ఫుల్ అనే మీమాంస మనకిప్పుడు వద్దుగాని యిద్దరినీ జిల్లా అభ్యుదయానికి వుపయోగించుకొనే విజ్ఞత అలవర్చుకోవల్సింది మనం.

ఇక యీ రాజకీయాల ప్రస్తావనమాని మిగతా గొడవలకు వస్తాం. నెల్లూరు బియ్యం, నెల్లూరుబియ్యం అని యిన్ని సంవత్సరాలూ మోత మోగిపోయింది. యికమీదట యీ సంవత్సరంనుంచి ఆ నాజూకు బియ్యం సామాన్యజనుల కళ్లపడక పోవచ్చు. ఫుడ్‌కార్పొరేషన్ పుణ్యాన ముక్కబియ్యమే మనకు శరణ్యం. ధర కూడా వాళ్ళిష్టమొచ్చినంత మనమీద రుద్ద వచ్చుకూడా, అడిగేవారుండరు. మనం యిన్నాళ్లూ వడ్లు స్టాకు చేసుకునే వద్ధతైతే ఫుడ్‌కార్పొరేషన్ మహాశయులు బియ్యాన్ని ఎందుకు స్టాకు చేయడానికి లేదు అని ప్రయోగం చేసి జనాన్ని చంపడానికి నెల్లూర్లో నిర్మాణమవుతున్న బృహత్తరమైన గిడ్డంగులు యీ సంవత్సరం ప్రారంభం కాబోతున్నాయి!

ఇక విద్యాసంగతి: పోయిన సంవత్సరం జిల్లాలో విద్య నాలుగుపాదాల నడిచింది. మూడు కొత్తకాలేజిలు వెలిశాయి. రెండు కొత్త ప్రభుత్వకాలేజిలు కనుక కొన్నాళ్ల పాటు అవి మరుగుజ్జులావడి వుండాల్సి వచ్చినా త్వరలోనే అవి పెద్ద కాలేజిలుగా తయారు కావచ్చు. కావలి విశ్వోదయ జవ్హార్ భారతిగా రూపుమార్చుకొని కొత్త కొత్త వఠకాలకు దోట్లు వేస్తున్నది. నెల్లూరు వి. ఆర్. కాలేజికి యీ సంవత్సరం ఎన్నికలొచ్చి కొత్తకమిటీ యేర్పడబోయే సూచనలు కనపడుతున్నాయి. దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వస్త్రీల కళాశాలకు కొత్త భారిభవనాలు యీ సంవత్సరం రాబోతున్నాయి. విద్యారంగం యిట్లా యీ సంవత్సరం మూడుపూలు ఆరుకాయలు కాయబోతున్నది. మెట్ట తాలూకాల్లో మరోకొత్త కాలేజివైతం యేర్పడబోతున్నది.

ఇక సారస్వత విషయాలు: ఈ సంవత్సరం నెల్లూరునుంచి వచ్చిన సారస్వత గ్రంథాల్లో అగ్రగణ్యమైంది, మకుటాయమైనది శ్రీ కె. వి. రమణారెడ్డిగారు వ్రాసిన "కవికోకిల — జీవితమూ, సాహిత్యమూ" నెల్లూరుతో పెనవేసుకొన్న కవికోకిల జీవితాంశాలూ, కవిజీవితరచనలో కొన్ని కొత్త సరిహద్దులూ, కొత్త మెళకువలూ, నెల్లూరు మాండలిక పదాలసొంపూ, మరీ సాదా సారస్వతజనం చదివి ఆనందించలేని క్లిష్టతా అందులో దట్టంగా క్రిక్కిరిసి వున్నాయి. ఇకపోతే ఆ తర్వాత చెప్పుకోదగిన పుస్తకాలు కావలి కాలేజి జవ్హార్‌భారతివారు ప్రచురించిన కృష్ణశాస్త్రి కృతులూ, శ్యామవర్ణి అనే మేలి గ్రంథాలూ ఆంధ్రభారతికి అలంకారప్రాయమైనవి. జిల్లావాసులు సగర్వంగా ప్రత్యేకంగా చెప్పుకోదగిన నెల్లూరు టి. వ. సర్వస్వం-కొన్నివేలు దండుగచేసి, బద్దకస్తుని తలకిందదిండుగా వుపయోగపడే గందరగోళ గ్రంథం. ప్రాచీన ప్రాబంధిక సారస్వత రీతులంటే అభిమానంతో పడిచచ్చే పిపాసువులకు మందివుస్తకం మన ముదివర్తి కొండమాచార్యులు వ్రాసిన 'నారాయణమ్మ' కావ్యం.

ఆ తర్వాత సాంస్కృతిక విషయాలు: సాంస్కృతిక సంపన్నతను, గౌరవాన్ని కాస్త వట్టుకోగలిగిన కొన్ని కార్యక్రమాలను యేర్పాటుచేసి కొత్తదారులు తీసిన యువభారతి రంగంలో కొచ్చింది యీ సంవత్సరంలోనే. అయినా యీ వచ్చే కొత్త సంవత్సరంలో అది నిర్వహించబోయే పాత్ర యేమంతగొప్పగా వుండకపోవచ్చునేమొ అనే నీరసభావం యేర్పడుతున్నది. ఇక తర్వాత "నవ్వా" అనే సాంస్కృతిక మరుగుజ్జుల బృందంవారు మామూలు లలగాడానికి ఆనందాన్నిచ్చే ధోరణిలో నాటకపోటీలపేర చిల్లర కాలక్షేప కార్యక్రమాలను సందడిగా యేర్పాటు చేయడం ప్రారంభించింది గత సంవత్సరంనుండే. ఈ సంవత్సరంకూడా యీ పోటీలను జరిపించడానికి తంటాలుపడుతూ రొడ్డమ్ముట తిరుగుతున్నారు

ఇక పారిశ్రామికంగా చూస్తే గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో యేర్పడిన పెద్ద పరిశ్రమ 'అభిరామా కాటన్‌మిల్స్' అనే పేరుతో నాయుడుపేట దగ్గర నెలకొల్పబడింది. ఆ తర్వాత 30 మెగావాట్ల థర్మల్ స్టేషన్‌కూడా యేర్పడింది యీ సంవత్సరంలోనే. ఇండస్ట్రియల్ ఎస్టేట్ అనే పేరుతో నెల్లూరు నగర సరిహద్దుల్లో కొంత గడబిడ జరుగుతున్నది. కాని గత సంవత్సరం అక్కడ ప్రారంభమైన యూనిట్ పాలిథీన్‌సంచులు తయారుచేసే వెంకటేశ్వర ఇండస్ట్రీస్ వొక్కటే. సినిమా పరిశ్రమలో నెల్లూరువారు నిర్మాతలుగా కలిగిన 'తోడునీడ' చిత్రం విడుదలైంది కూడా గతసంవత్సరంలోనే. ఇట్లా పరిశ్రమలపేర నెల్లూరు వాండ్ల నత్తనడక సాగుతూనేవుంది. మైకాజగత్తులో బహిరంగంగా కాస్త చీలికలుకూడా యేర్పడిందీ గత సంవత్సరంలోనే.

ఇకఆఖరుగా ఆరోగ్యంగురించి నాలుగు మాటలు. నెల్లూరులో దోమలబాధ వర్ణనాతీతమైనది. కాష్టసందుకొన్ని మున్సిపాల్టీ అంటే 'ఛీ' అనుకునే యీ సదింపుభావంకూడా కల్గింది గత సంవత్సరమే. లెక్కవేయడం కష్టంగాని, నెల్లూరీయుల దేహాలనుండి కొన్నివేల ఔన్సులరక్తాన్ని గత సంవత్సరంలో యీ దోమలు త్రాగేసివుంటాయని అంచనా వేయవచ్చు. ఇన్నివేల ఔన్సుల రక్తాన్ని జవానుల నంక్షేమార్థం సులభంగా పంపేసివుండవచ్చు, అవిధమైన రక్తదానంలో నెల్లూరుకు ప్రథమస్థానంవచ్చివుండవచ్చని వొక దేశభక్తుని ఆరోపణ. ఇవీ గత సంవత్సరం సంగతులుకూర్చి తయారుచేసిన 'లిస్టు'లో ప్రధానంగావచ్చే అంశాలు. ఎందుకయ్యా యింత కష్టపడి యీ దొర్భాగ్యపులిస్టు తయారుచేసుకోవడం అంటే—యిట్లాంటి లిస్టులు తయారు చేసుకోవడమే మనవనిగనుక తయారుచేసుకొన్నాం అని చెప్పండి. సరేనా? శలవుమరి.

—

లోకవృత్తం

(3 వ పేజీతరువాయి)

బిపోయినాడు. ఆర్మీ అతనిబెత అధిష్టారి పార్టీని సర్వనాశనంచేసే క్రియాకలాపాన్ని చేయిస్తున్నది. మధ్య, మధ్య యింత అన్యాయమా? అంటూవుంటాడు. కాని, వినిపించుకునేదెవరు.

అధిష్టానితోందరపాటువలన ఏడుగురు సేనాధిపతులు ఖూనీకావడంవలన, దేశం అతడిపార్టీని సహించలేకుపోయేదు. అది కారంకూడా ఆర్మీవశమైనది. ఇక మకర్ణాయ నీతి వాక్యమంజరిని లక్ష్యపెట్టేదెవరు?

• • •

క్యూబా కూడా చైనా పిడికిలినుంచి విముక్తి పొందినది. ఇక అల్బేనియా మాత్రమే వున్నది — ఎర్రటిరాజ్యాలలో చైనాను గొల్చేది.

క్యూబా పద్ద పంచదారను పొంది, దానికి చైనా బియ్యం నష్టయిచేసేది. ఇప్పుడా ఏర్పాటు సాగదని చైనా ప్రకటించింది.

ఈ పంక్తులు పాఠకులకందేలోపున క్యూబా రాజధాని హవానాలో ఆఫ్రో ఏసియా-లాటిన అమెరికా రాజ్యాల విమోచన సభ జరుగుతుంది. ఆ విమోచనాన్ని ప్రోత్సహించేది రష్యా. ఇంకా కొన్ని జాతీయశక్తులు (ఆయా సీమలలోవున్నవి) యిందులో కలిసిరాగలవు.

ఈ విధంగా క్యూబా రష్యాకుదక్కింది. దీని పరిణామం రష్యా-అమెరికా సంబంధాలమీద ఎట్లా వుంటుందో చూడవలసి యున్నది.

• • •

చితే చైనా ఊరుకోవడంలేదు. జపాన్ నిపుణుల అంచనా ప్రకారం 1966 లో చైనా తన మొదటి హైడ్రోజన్ బాంబును ప్రేలుస్తుంది. 500 మొదలు 625 మైళ్ల వెళ్ళే బాంబు వాహక సాధన పాటవం యిదివరకే పరీక్షింపబడినది. 1967 ఆఖరులోగా చైనావద్ద 150 మొదలు 200 అటంబాంబులు సిద్ధంకాగలవు.

చైనావద్ద విద్యుచ్ఛక్తి విస్తారం. దానిలో కొంతభాగాన్ని మాత్రమే వినియోగించి, యురేనియం అధికంగా వుండే ప్రాంతంలో చైనా కృషిచేస్తే, సంవత్సరానికి 760 కె. జి. ల యురేనియం వస్తుంది. 15 కె. జి. ల కొక బాంబువస్తుంది. ఆ విధంగా సాలుకు 50 బాంబులు తయారవుతవి.

1960 నుండీ రెండు బిలియన్లడాలర్లను చైనా సైంటిఫిక్ పరిశోధనమీద వెచ్చించినది.

ఇనప్పటికీ మనం చూస్తూ ఊరుకోవలసిందని మనదేశంలోని పెద్దలు కొందరు, అగ్రరాజ్యాలవారు మనకు హితబోధ చేస్తున్నారు. మన ప్రజల ధైర్యస్థైర్యాలను నిల్పడంకోసం మనం అటం, హైడ్రోజన్ బాంబులు చేయకతప్పదు.

ఆ బాంబుల రక్షణశక్తులు కాకపోవచ్చును. కాని, ఎదటివాడు ఒకటి విసిరితే అగ్రరాజ్యాల దయాదాక్షిణ్యాలమీద మనం బ్రతకవలసిందే గదా! మన ప్రజల ధైర్యస్థైర్యాలేమైపోతవి?

మస్సి, వాజ్‌పాయ్ (పి. యస్. పి.), ముష్తాక్ అహ్మద్ (ఢిల్లీ కాంగ్రెస్ నేత) వంటివారలు మన బాంబు తయారీకనుకూలంగా అభిప్రాయాలను వెల్లడించారు. జనసంఘం యిందుకోసం పట్టుదలతో తన పత్రికలలో ప్రచారం చేస్తున్నది.

ఇంకా ఆలస్యమెందుకు?

—



★ ★ ★ కొలను బ్రహ్మానందరావు ★ ★ ★

★ రెండుకోట్ల ద్రవ్యంకోసం ఫిలిం పరిశ్రమకు ఆటంకం కలించాలా?
★ సరిక్రొత్త పరమానందయ్య శిష్యులు
★ 1966 లో కొత్త చిత్రాలు వుండవా?

ముడిఫిలిం కటకట

విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేసేందుకు ఫిలిం పరిశ్రమకు అవసరమైన ముడిఫిలింకు మళ్ళీ యిక్కట్లు వచ్చాయి. కేంద్రప్రభుత్వం పొదుపు వుద్యమాన్ని ప్రారంభించినప్పుడల్లా, ఫిలిం పరిశ్రమ యిక్కట్లపాలవుతూనేవుంది.

ముడిఫిలిం దిగుమతుల్లో పొదుపుచేసి నందువల్ల, యెంతమాత్రం విదేశీ మారక ద్రవ్యం కలిసివస్తుంది! ఈ కొద్దిమొత్తాన్ని పొదుపుచేసేందుకు ఫిలిం పరిశ్రమాభివృద్ధికి ఆటంకం కలిగించాలా? అనేది ప్రశ్న.

దేశం మొత్తంమీదచూస్తే – సంవత్సరానికి 300 చిత్రాలు తయారవుతున్నాయి. ఈ మూడువందల చిత్రాలకు రెండున్నర కోట్ల అడుగుల ముడిఫిలిం అవసరమవుతుంది. దీనికిగాను షుమారు ఒకకోటిన్నర రూపాయల విదేశీమారకం అవసరమవుతుంది. ఇది నెగిటివ్‌కి మాత్రమే. ఇదికాక పాజిటివ్, సౌండ్‌లకుకూడా చేర్చితే రెండు కోట్లరూపాయలు కావచ్చు.

ఈ రెండుకోట్ల రూపాయలకోసం యీ ఫిలిం పరిశ్రమలోని అనేకమంది టెక్నీషియనులు కార్మికులు నిరుద్యోగులు కావలసి వస్తుంది.


ఉదకమండలంలో నిర్మిస్తున్న 'ఇందు' ఫిలిం యింతవరకు మార్కెట్లోకి రాలేదు. ఎప్పటికివస్తుందో, దాని ఫలితాలేమిటో యెవరికీ తెలియదు.

రూపాయి మారకద్రవ్యంక్రింద రష్యా వారు ముడిఫిలిం సరఫరా చేస్తామన్నారు. కాని ఇంతవరకు కోడక్ ఫిలింకుమాత్రమే అలవాటుపడిన మన టెక్నీషియనులు ఈ రష్యా ఫిలింకు యెంత యెక్స్‌పోజర్ యివ్వాలో లేబరేటరీలో యెంతవరకు సర్దుబాటు చేసుకోవచ్చునో తెలియదు. ఇంతకు ముందు ఒకరిద్దరు ఈ ఫిలింతో ప్రయోగంచేసి విజయులు కాలేకపోయారు. కొడక్ తర్వాత మన టెక్నీషియనులు 'ఓర్వో' ఫిలిం ను వుపయోగిస్తున్నారుగాని, యిదీ దొరకటంలేదు!

ఈ ఇబ్బందులతో ఫిలింపరిశ్రమ స్తంభీభూతమయే పరిస్థితి వచ్చేసరికి ఢిల్లీ వారు మళ్ళీ కొన్నినియమాలను యేర్పాటు చేశారు.

ఈ సంవత్సరం మార్చి వరకూ క్రొత్త నిర్మాతలకెవరికీ పర్మిట్లు యివ్వకూడదనీ, డబ్బింగ్ చిత్రాలకు అసలే పర్మిట్లు యివ్వరనీ, నిర్మాణంలోనున్న చిత్రాలలో ముగింపుదశలో వున్నవాటికి మాత్రమే పర్మిట్లు యివ్వాలని నిర్ణయించుకున్నారు.

—తరువాయి 10 వ పేజీలో



ఎం. వి. ఎన్. ప్రసాద్ కావలి
ప్ర: రామారావువలె నాగేశ్వరరావు రక్షణ నిధి సేకరణకు ప్రయత్నించలేదా?
జ: రామారావు బయలుదేరకముందే, నాగేశ్వరరావు హైదరాబాదులోనే ఆర్టిస్టులదగ్గర లక్ష యాభైవేల రూపాయలు వసూలు చేసి ముఖ్యమంత్రికి సమర్పించాడు.

టి. రఘునాథరావు నెల్లూరు
ప్ర: రామారావుటూపు నెల్లూరుకు రాకుండుటకు కారణమేమి?
జ: లక్ష రూపాయలకు తక్కువకాకుండా ఏ పట్టణమైనా వసూలుచేసియిస్తానని హామీయిస్తేనే ఎన్. టి. ఆర్. బృందం అంగీకరించినదని వినవస్తోంది. నెల్లూరువారు అలాంటిహామీని యివ్వలేదేమో!

ఒంగోలు అప్పారు నెల్లూరు
ప్ర: రామారావు, జగ్గయ్య యిప్పుడే చిత్రములోను నటించడంలేదు. పార్టీప్రభావమా?
జ: పార్టీపక్షపాతాలు పనిచేయకుండాపోవు.

లక్ష్మీదుర్గారావు విజయవాడ
ప్ర: కాంతారావు, భానుమతి నాయకీనాయకులుగా నటించిన చిత్రమేది?
జ: ఇంతవరకూలేదు.

టి. చెంచయ్య నెల్లూరు
ప్ర: 'ప్రచండభైరవి'లో నటించిన భారతి క్రొత్తనటీమణా?
జ: అవును. ఇప్పుడిప్పుడే ఆ పేరు ఇక్కడ వినవస్తోంది.

వేణుగోపాలరెడ్డి మేనకూరు
ప్ర: 'సుమంగళి'లో సావిత్రి 'బ్రహ్మచర్యం' అన్న పుస్తకంలోని నియమాలను ఆచరిస్తూ కామాన్ని అణుకుంటుంది. మేమూ అలాచేయవచ్చునా? ఆ పుస్తకం యెక్కడ దొరకుతుంది?
జ: బీనస్ పిక్చర్స్, లోగ రోడ్, మద్రాసు-17 వారికి రాయండి! ఆ శాస్త్రం వాళ్లకే తెలియాలి.

మురళీరావు నార్తురాజుపాళెం
ప్ర: చిన్నిబ్రదర్స్‌వారి 'నటినక్కబాయి' అంజలీదేవి స్వంతచిత్రమా?
జ: అంజలీదేవి కుమారుడు చిన్నారావుది 'చిన్నిబ్రదర్స్'సంస్థ. ఆ సంస్థతరఫున 'సక్కుబాయి' చిత్రాన్ని అంజలీదేవి సమర్పించింది. ఇంకా వివరాలెందుకు? భక్తికొంసుకులకు భేదాభిప్రాయాలులేవు.

ఎం. సత్యారావు దొనకొండ
ప్ర: 'ఇద్దాలు'హీరో శ. వి. నాగేశ్వరరావు అడ్రస్ ఏమి?
జ: ప్రసాద్ ప్రొడక్షన్స్, సారంగపాణి వీధి, మద్రాసు–17.

కె. సుధాకరరెడ్డి నెల్లూరు
ప్ర: సావిత్రి, జమునలలో యెవరు బాగా నటించగలరు?
జ: పాత్ర స్వభావాలనుబట్టి వుంటుంది ఆ విషయం. అయినా తమిళంలో సావిత్రికి 'నడిగైయిర్‌తిలకం' (నటతిలకం) బిరుదుకూడా వచ్చినతర్వాత ఈప్రశ్న దేనికి!

సుజాత గూడూరు
ప్ర: రాజశ్రీ అడ్రస్‌ఏమి? ఆమెకు చెల్లెలు వున్నదా?
జ: రాజశ్రీకి చెల్లెలులేదు. అడ్రసు: విజయ రాఘవాచారిరోడ్, మద్రాసు–17.

వై. ఏ. శేషాచలం రేపూరు
ప్ర: 'బొబ్బిలియుద్ధం' చిత్రాన్ని ఎన్ని మార్లుచూచినా, రంగారాయుడు ఎట్లా చనిపోయింది తెలియడంలేదేమి?
జ: ఎన్నిసార్లుచూచినా ఆచిత్రంలో అది మిస్టరీగానేవుంటుంది.

జి. రాధాకృష్ణ తర్లుపాడు
ప్ర: రామారావు ఆంధ్రదేశ పర్యటనవల్ల ఆయనప్రతిష్ఠ పెరిగిందంటాను. మరి మీరేమంటారు?
జ: ఆయన సంకల్పం నెరవేరిందంటాను.

లక్ష్మీకాంతరావు చెన్నూరు
ప్ర: ఎం. జి. రామచంద్రన్ తనకు అభిమానులు బహూకరించిన బంగారుకత్తిని ప్రధానికి యివ్వలేదుగా, కొందరు వారిం దారని 'కృష్ణాపత్రిక' వ్రాసింది. అది నిజమేనా?
జ: 'కృష్ణాపత్రిక'పై నాకునమ్మకముంది.

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> శ్రీ కొలను బ్రహ్మానందరావు,
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
> మద్రాసు–33.

ఏ. ఎం. మాలిన్ నెల్లూరు
ప్ర: 'సింహాచలక్షేత్ర మహిమ' కథ స్వయంకల్పితమా, స్వష్టికల్పితమా?
జ: కొంతవరకూ కట్టుకథ. రెండోవిషయాన్ని అంగీకరిద్దాం.

డి. రవీంద్రకుమార్ గూడూరు
ప్ర: దర్శకుడు ఎల్. వి. ప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు అన్నదమ్ములని నేను, కాదని నా మిత్రుడు వాదించుకున్నాము. ఎవరిది నిజం?
జ: ఈ చిన్న విషయాలకోసం వాదులాడుకోడంఅవివేకం. స్వంత అన్నదమ్ములు కాదు. దగ్గరి బంధువులు.

ఇ. టి. రామారావు కావలి
ప్ర: పద్మశ్రీవారి చిత్రాలకు టైటిల్సుమాపే ముందు పుష్పాంజలి ఘటించే ఒక స్త్రీని చూపుతారు. ఆమె వాసంతి అని నేనంటాను. నా స్నేహితుడు కాదంటాడు. పద్మశ్రీవారి తొలిచిత్రం 'అర్థాంగి' చాల ఏళ్లనాటిదని, అప్పటికి వాసంతి యింకా చిత్రరంగంలో ప్రవేశించలేదని, అందువల్ల పుష్పాంజలి ఘటించే ఆ స్త్రీ వాసంతిగావుండే వీలు లేదని అతనివాదం. ఆస్త్రీ ఎవరైంది, 'అర్థాంగి' నిర్మాణం నాటికి ఆమె చిత్రరంగంలోకి వచ్చింది లేనిది తెలుపవలెను.
జ: 'అర్థాంగి' చిత్రాన్ని నిర్మించింది రాగిణీ పిక్చర్స్‌వారు. ఆచిత్రం మానోగ్రామ్‌కు వాసంతిలేదు. పద్మశ్రీ పిక్చర్స్‌పేరున నిర్మించిన మొదటిచిత్రం 'వెంకటేశ్వర మహాత్మ్యం'. ఆచిత్రం మానోగ్రామ్‌కు వాసంతిని ఉపయోగించుకున్నారు. ఆ చిత్రం ప్రారంభించేసరికి 'కాళిదాసు' చిత్రంలో వాసంతి ఒక చిన్నవేషం వేసింది. అప్పటినుంచి పద్మశ్రీవారి పద్మంలోంచి పూలుజల్లుతున్నది వాసంతి.

వెంకటేశ్వరరావు దొనకొండ
ప్ర: 'డాక్టరు చక్రవర్తి' ఆమెరికాకు పోయిందా?
జ: లేదు.

రహంతుల్లా సూళ్లూరుపేట
ప్ర: 'మనుషులు–మమతలు' చిత్రంలో త్రాగివున్న జగ్గయ్య రెండుసార్లు రాజశ్రీ పాదాలు పట్టుకుంటాడు. కేవలం ఒక వేశ్యకాళ్లు పట్టుకునేట్టు చేయడంలో దర్శకుడు ప్రత్యాగాత్మ వుద్దేశ్యమేమి?
జ: త్రాగినవాడు ఏదైనా చేయగలడు!

కె. పాపయ్య పెద్దపవని
ప్ర: మన ఎన్. టి ఆర్. లాగా దేశరక్షణ నిధికి ధనసాహాయ్యం చేసిన నటులు దేశంలో ఇంకెవరైనా వున్నారా?
జ: హిందీనటులు బొంబాయిలో బాగానే విరాళాలు ప్రోగుచేశారు.

ఎ. బాబయ్య తెంకాయతోపు
ప్ర: 'అగ్గిబరాటు'లో రామారావుకు పి బి. శ్రీనివాస్ పాడినాడు. కాంతారావుకు ఘంటసాల పాడినాడంటారు. నిజమేనా?
జ: తమిళచిత్రంలో శెమ్మసీగణేశన్‌కి శ్రీనివాస్ పాడాడు కాబట్టి తెలుగులో కూడా అతనుపాడితే సుళువుగా వుంటుందని భావించివుంటారు.

ఖాసిం కోట
ప్ర: దేశరక్షణనిధి సేకరణకుబయలుదేరిన ఎన్. టి. రామారావును అవతార పురుషుడని ఆకాశానికెత్తుతూ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు పత్రికలలో ప్రకటించారు. కాని రామారావుతోటి పోయిన నటీనటులెవ్వరూ వీరిదృష్టికి రాలేదు. గాంధీ, నెహ్రూలాంటి మహానుభావులనే అవతారపురుషులనలేదు. రామారావును పొగడుటకు ప్రకటనలకై వెచ్చించిన ధనాన్ని వీరు రక్షణ నిధికి యిచ్చివుంటే ఎంత బాగుండేది? అసలు రామారావుగారుమాత్రం అంత కష్టపడి సాధించిందేమిటి?
జ: ఇప్పటి పరిస్థితుల్లో రామారావును 'కాకా' పట్టుకుంటే చాలునని వారి అభిప్రాయం. నిజంకూడా అంతే! మీ ప్రశ్నలోని మిగతాభాగంతో నేనూ ఏకీభవిస్తాను. రామారావు సాధించినది లేకపోలేదు!

వెంకటసుబ్బయ్య ములుముడి
ప్ర: సినిమాహాల్సులో పొగత్రాగకూడదని ప్రకటిస్తారు. కాని చిత్రాలలో పొగత్రాగడం చూచినపుడు, త్యాగుటకు అలవాటుపడినవారికి త్రాగాలనిపించదా?
జ: సినిమాల్లో చేసేవీ, చూపించేవీ మీరు చేయాలనివుందా?

చంద్రకళ సూళ్లూరుపేట
ప్ర: 'సర్వర్ సుందరం'ను తెలుగులో నిర్మిస్తారట నిజమేనా? సుందరం పాత్రను నాగేశ్వరరావు తీసుకుంటారని విన్నాను. తమిళచిత్రంలో నగేష్ నటించినంత సమర్థవంతంగా నాగేశ్వరరావు నటించగలడా అని నా సందేహం. మీ అభిప్రాయం?
జ: ఈ ఆలోచనలుజరిగి చాలకాలమైంది. ఇప్పుడా ప్రయత్నాలేవీలేవు.

కొండయ్య పెద్దపవని
ప్ర: ఒక 'జమీన్‌రైతు' పాఠకుడు తెలుగు చిత్ర పరిశ్రమకు రామారావు, నాగేశ్వరరావుగారలు రెండు కండ్లవంటివారా అని ప్రశ్నిస్తే, ప్రస్తుతానికంతే అని మీరు జవాబిచ్చారు. వీరిలో ఎవరు పెద్దన్న?
జ: పెద్దన్నయినా ఒకటే కదా!

—

అమలాపురం సబ్ కోర్టులో
E. P. No. ... of 1965.
అమలాపురం సబ్‌కోర్టు O. S. 113 of 61
పెన్మెత్స వెంకటాచలపతి —వాది.
మహమ్మదు అబ్దుల్‌హమీద్ వగైరా —ప్రతివాది.
ఈ నెంబరు డిక్రీదారునిగా ప్రతివాది బాకీకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తి కోర్టువారి యెదుట 24-1-1966 తేదీ పగలు 11 గంటలకు వేలము వేయబడును. గనుక పాడుకోదలచినవారు వచ్చి పాడుకోవలయును.

షెడ్యూలు:- తూ. గో. జిల్లా, అమలాపురం తా॥ అమలాపురం సబ్ డి. లో చేరిన కొండపల్లి గ్రామము బాబతు:-

(1) యీనాం పల్లం రివిజన్ సర్వే నె. 57 కులో మధ్య యె 2-42 సెంట్లకు హద్దులు:- [తూ] అనాథుల్లా వారాభూమి [ద] పెన్మెచింతలపూడి పోరంబోకు [ప] మహమ్మద్ షెరీఫ్‌సాహెబు భూమి [ఉ] మహబూబు షెరీఫ్ భూమి.

(2) యీనాం పల్లం రివిజన్ సర్వే నె. 55/1 కులో తూర్పువైపు యె 0-10 సెంట్లకు హద్దులు:- [తూ] నె. 55/5 కు భూమిన్ని - అబ్దిరజాకసైదాల భూమిన్ని [ద] మహమ్మదు అమానుల్లావారాభూమి [ప - ఉ] పంటబోదె.

(3) యీనాం మెరక పల్లం రివిజన్ సర్వే నె. 55/1 కులో మధ్య యె 0–70 ట్లకు హద్దులు:- [తూ] మవులా బీబీ బాబతు భూమి. [ద] మహమ్మదు షెరీఫ్‌సాహెబు భూమిన్ని - ప్రతివాది బాబతు భూమిన్ని [ప - ఉ] మహమ్మదు షెరీ తా॥ భూమి.

(4) యీనాం మెరక రివిజన్ సర్వే నె. 55/5 కులో మధ్య యె 0–70 ట్లు.

(5) యీనాం పల్లం రివిజన్ సర్వే నె. 131/4 కు పూరా యె 0-48 సెంట్లు. పెరశి:- యె 4-40 ట్లు భూమిన్ని, నానా ఫలవృక్షములున్నూ హామీతో అమలాపురం కాపురస్థులు పంకాయల గోమేశ్వరరావుగారి పేర ప్రతివాది వ్రాయించిచ్చిన 10-2-50 తేది గల అప్పాతీసపు తనఖా పత్రం బాకీ రమారమి రూ. 4104-50 పైనలకు లోబడి సదరాస్తులు వేలంలో విక్రయించబడును.

—పి. వి. యస్. రామారావు, అడ్వకేటు.

విజయనగరం డి॥ ము॥ కోర్టులో
O.S. 187 of 63. E.P. 328 of 65.
Mansas Vijayanagaram-D. H.
ఋస్తరాజా వెంకటనరసింహరాజు వగైరా —జెడ్జిమెంటు డెటర్సు.
డి. హో. దాఖలు చేసిన వేలం ప్రకటన.

విశాఖపట్నం జిల్లా, గజపతినగరం సబ్ డి. యిలాకా, మెంటాడ గ్రామంలో వున్నటువంటిన్ని ప్రతివాదులు హక్కు స్వాధీనానుభవములో వున్నటువంటిన్ని ఈ క్రింద వివరించిన వివరములుంగల ఆస్తిని డి. హో. గారికి రావలసిన డిక్రీ మొత్తం వగైరాలు రాబట్టే నిమిత్తం వేలం కోరి అమలు చేయగా యీలం నిమిత్తము 7-2-66 తేదికి వాయిదా వడినది. గాన పలయువారు సదరు తేది పగలు 10½ గంటల లగాయతు, సాయంత్రం 5 గం॥ వరకు వచ్చి పాడుకోవచ్చునని యిందు మూలముగా ప్రకటన చేయడమైనది. వేలంఆస్తి వివరములు డి. హో. అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకోవచ్చును.

S. No. R.S. No.	Extent A C.	Dry or Wet
270/1	17 - 84	Dry
273	33 - 00	Wet
271	5 - 34	Tank

యీ ఆస్తిలో ప్రతివాదులు బాబతు undivided ⅓ వంతు వేలము వాటా ఆస్తి అయియున్నది.

Upset Price fixed by Court Rs. 8000—00.

—వి. వెంకటేశ్వరరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు

చంద్రభవన్
నెల్లూరు



31 సంవత్సరములుగా నెల్లూరులో
ఆంధ్రుల మన్ననలు పొందుతూ
యున్న నిలకడగల
కాఫీ భోజనహోటల్

కుప్పు-బొల్లి
సర్వమేహపాడంకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు—నెల్లూరు.
బేలామొదలియార్ వక్కుషావువక్కన

కాకినాడ ప్రిం. డిం. ముం. కోర్టులో

S. C. No. 244 of 1963.

E. P. No. 515 of 1965.

నరహరిశెట్టి న్యూనారాయణమూర్తి అండ్ కో శ్రీ రామలింగేశ్వర రైసుమిల్లు కంట్రాక్టర్సు మేనేజింగు పార్టనరు నరసింహం శెట్టి వెంకట్రావు —డిక్రీహోల్డరు.

నామాల రాముడు —జెడ్డిమెంటు డెటరు.

డిక్రీహోల్డరుకు జడ్డిమెంటు డెట్టరువల్ల రావలసిన డిక్రీదాకీ వనూలు నిమిత్తం యీ క్రింది షెడ్యూలు ఆతని తాం 25-1-66 తేదీ వగలు 11 గంటలనుంది చేలంచేయ బడును. కావలసిన వారు యిస్తిహారు షరతులవ్రకారం పాడుకోవలెను.

అస్తివివరం: తుని డివిజ్ తుని నబ్ రిజిష్ట్రారులో చేరిన అయ్యవరాజు కొత్త వల్లిగ్రామం తాం తిరాయితీ మెర్క వట్టా నె 243 రు నర్వినె 51/1 రు య 3-13 ట్టకు హద్దులు [తూ] పోతుల ను బ్బా రా వు, సోము అబ్బాయి, వీర్రా జు పూ ము లు [ద] వుంత [వు] పావశెట్టి అప్పారావు భూమి [ప] దిన మెట్ట పొరంబోకు కొంత మేర, సావశెట్టి అప్పారావు భూమి కొంత మేర. వాదికిమ్మతు రూ. 1500. అమీనా కిమ్మతు రూ. 1565 లు.

—పోతుల సుబ్బారావు, అడ్వకేటు

ఒంగోలు డిం. ముం. కోర్టులో

S. C. No. 210 of 65

వాకా వున్నమ్మ —వాది.

జనార్దనం వెంకటశేషాచార్యులు —ప్రతివాది.

ఈ నెంబరు ప్రతివాది వాదిపేరటికి 14-5-62 తేదీన వ్రాయించి యిచ్చిన ప్రాంశరీనోటు బాకిని రాబట్టుకొనుటకు, వాది ప్రై కోర్టు లో దావా దాఖలుచేయగ ప్రతివాది నో టీసు నిమిత్తం 22-1-66 తేదికి వాయిదా వేసినారు. కాన ప్రతివాది నదరుతేదిన వగలు 11 గంటకు ప్రైకోర్టుకు హాజరై తన అభ్యంతరణలు తెలువుకొనేది. లేనున్న పక్షంలో ప్రతివాది పరోక్షమున కిర్మానందబడునని తెలుసుకునేది.

—యస్. సింగయ్య, వాదిఅడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవలసిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగరాయపురం పేట—నెల్లూరు

ప్రకటన

★ ★ ★ ★

కావలి తాలూకా, దింతలపాళెం గ్రామ కావురస్తుడు గొట్టిపాటి వుల్లయ్యనాయుడు గారికి, నేను న్నూ, కొండవనాయుడు, మాల్యాద్రి అనువారంము కుమారులము. వుల్లయ్యనాయుడుగారు 1961 సంవరం ఏప్రిలు నెలలో చనిపోయినారు. వారి తదనంతరము నాఅన్న కొండవనాయుడు కుటుంబ పెత్రనము చేయుచు వచ్చినాడు. మా కుటుంబం వ్యవసాయ కుటుంబం. కోడెల వ్యాపారంతప్ప, వర్తకము మా కులాచారము కాదు. అట్టా వుండిన్ని నా అన్న కొండవనాయుడు అనేక మర్యాయములు చేయు చూ, కొత్తవ్యాపారములు చేసినట్లు తెలియుచున్నది. వెంకటేశ్వర కాంట్రాక్టింగ్ కంపెని, కావలి. బాగస్తులు గొట్టిపాటి రామవయ్యనాయుడు, కొర్రపాటి కొండయ్యనాయుడు, మందాల రాధాకృష్ణయ్య మైనరైనందున గార్డియన్ తల్లి నుబ్బమ్మ అనువారలతో కలసి, నదరు రైల్వేవారికి మెటల్ సప్లయిచేయుటకు కాంట్రాక్టు చేసినట్లు తెలియుచున్నది. తనపేరుతో బాగం పెట్టుకొనుటకు బదులు, నా పేరుతో అపాలిబాగంలో, బాగం పెట్టినట్లు యిటీవల 2½ నెలలక్రింద నాకు తెలిసినది. నదరు పాలిబాగం కంపెని ప్రారంభంనాటికి, నేను మైనరును. నేను పై కంపెనిలో బాగస్తుడుగా చేరలేదు. నదరు కంపెనితోగాని, ఆ కంపెనిచేయు వ్యాపారములతోగాని, నదరు వ్యాపారం లాభ-నష్టములతోగాని నాకు యేలాంటి సంబంధములేదు. నేను రివ్యూడియేటు చేయుచున్నాను. ఈ విషయమై నేను గొట్టిపాటి రామవయ్యనాయుడికి, కొర్రపాటి కొండయ్యనాయుడికి, మందాల రాధాకృష్ణయ్య మైనరైనందున గార్డియన్ తల్లి నుబ్బమ్మకు, ఇన్‌కంటాక్సు ఆఫీసరుగారికి, రిజిష్ట్రారు ఆఫ్ ఫరమ్సుకు లాయరు నోటీసులద్వారా తెలియజేసుకొనివున్నాను. పార్టనరుషిప్ అక్టువ్యకారము జనరలు నోటీసు యివ్వవలసి వున్నందుకు ఈ ప్రకటన చేయడమైనది. నా మైనరు దశలోవున్నప్పుడు నా అన్న కొండవనాయుడు, నా పేరుతో చేసిన పై వెంకటేశ్వర కంట్రాక్టింగు కంపెని కావలిలో నేను బాగస్తుడనుకాదని, నదరు వ్యాపారము కాలాకు లాభ-నష్టములకు నదరు కంపెనివారు చేసిన అప్పులకు, నా ఆస్తి ఆసామి బవాబుదారి కానేరదని అందరికి తెలియచేయుచున్నాను.

గొట్టిపాటి శ్యామసుందర్ నాయుడు

(తండ్రి) పుల్లయ్యనాయుడు.

దింతలపాళెం - కావలికాలూకా.

పెనుకొండ డిం. ముం. కోర్టులో

O. S. 19 of 65. E. P. 242 of 65.

చేవరవల్లి రంగారెడ్డి —వాది.

బులగొండ్ల వెంకటరామవ్వ—వ్యతివాది.

పై నెంబరులో షెడ్యూలు దాఖలా ప్రతివాది ఆమీనును ప్రైకోర్టువారు కోర్టుఎదుట 18-1-66 తేది యాలము చేయుదురు. కొనువారువచ్చి కొనవచ్చును.

— షెడ్యూలు —

అనంతపురం రి. డి. ముక్కవట్టం నబ్ రి. డి. కు చేరిన కనిశెట్టివల్లి పొలములో గల ఆమీను వివరము:-

దాఖలు: నర్కారుకుష్కి: సర్వే నె. 37 రు, య 7-43 ట్టు, తరం రూ. 3-75 పైసలు ½ నంసృష్టం.

షరా:- వ్యతివాది పెద్ద నంజీవుగారి నారాయణప్పకు 100-కి రు. 1/-వ్రకారం వడ్డీతో రు. 1000/- లకు 11-7-1962 తేదిన చూవుదాయకం వుందినాడు. నదరు బాకీకు లోబడి యాలము కావలెను.

—యం. వాగేంద్రయ్య,
వాది అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

అమెరికాప్రెసిడెంటు

అడిగినామాలేదో అమెరికాప్రెసిడెంటు
దానశీలమండు దర్మప్రభువు
అర్థశేసినాడు, అహోరద్రాన్నాల
కాణతదీర్చినాడు కొంతవరకు!

అదరించినోడు అవత్రునమయంలో
చెంతజేర్చినోడు స్నేహితుండు
అత్మబంధుగుండు అన్నారుపెద్దోళ్ళు
తీర్పుయిచ్చినారు తేలలోసి!

అమకొనెను కెనడి అయుద్ధకాలంలో
యిండియాకు మందుగుండుయిచ్చి,
తిండిగింబలిచ్చి తిరివంగ బాకానన్ను
మనల నుద్ధరించె మంచిహెల్ప.

మెప్పుదావవచ్చు, డప్పాలుగొట్టొచ్చు,
ప్రోత్సహించవచ్చు, పొగడవచ్చు
రక్షకాలమొస్తె కాపాడుధీకాలి
కోటికొకడొ లేద నూటికొకడొ!

కొన్నిటిల్లొ పొత్తు కుదరరపోవచ్చు,
యుద్ధయులందు తప్పులుండవచ్చు
ఎన్నివున్న మనము వీకమైపోతాము
అవసరమ్మువస్తె అంతలోనె.

కోవూరు ఉపాధ్యాయసమితి

మంత్రివుంగవుండు మన లక్ష్మినరనయ్య
డాంబికమ్ములేని డాక్టరయ్య
వచ్చెకారుమీద విచ్చేసె కోవూరు
వట్టణమ్ము క్రొత్తప్రాతివదిక!

వెల్కమిచ్చినారు వేలాదిటీచర్లు
మంత్రిశెదురుబొయ్యి మాలవేసి
అర్. డి. యారు నభకు అధ్యక్షుడాపూట,
కొన్నికొన్నిజెవక కొజవవెడత!

పారబట్టినారు వంతుళ్ళకష్టాలు
నెమరువేసినారు నేర్పుగడుర,
మంత్రి, నలవరెడ్డి, మాష్టాకు శీనయ్య
ప్రభృతులెంతమందొ సైనజేరి.

అర్థగర్భితంగ, యైనట్టుపొయినట్టు,
తగిలినట్టు తానులేది
నిండునభలొ జీ. సి. కొండయ్యదుయబట్టె
అనదొర్ని వారి అనుచరుల్ని!

పదులు, నూర్లుగామ నిధినమర్చిందారు
అయ్యవార్లు చెక్కు వెయ్యినూర్లు,
కవికి నాకుయిస్తె కళ్ళద్దుకోనాంట
వద్దజెబుదినారు పెద్దలోటు.

లేగుంటపాడు రాజి

రైతుకాంగిరేస్తొ రాజికి దిగినట్లు
బేరమాడినట్లు సారముడిగి
కమ్యునిష్టపార్టి, కలవొక్కటొచ్చింది
మిత్రులార! అర్ధరాత్రివేళ.

ఇదొకనాటకమ్ము, యిదిరాజకీయమ్ము,
యిదొక కుట్ర, బురిడి ఎజ్జతంపు,
వచ్చిమోనం పిరి వుచ్చుల్లొబడకండి
బేలుపాయ్యి రైతువిద్దలార!

ముక్కోటి

మువ్వదేళ్ళక్రితము ముక్కోటిరెళ్ళాను
కన్నతల్లివెంట చిన్నవయను,
అంతెగాని తిరిగి అతట్టుపోలేదు
తొంగిచూడలేదు రంగనాధు.

భరతనాట్యమంచె బండెక్కిపోతుంది,
పిచ్చిప్రేమ సినిమపిక్చరంచె,
వేల్పులంచెయేమొ వెనుకబడవేస్తుంది
బండబుద్ధి దీనిమొండమొయ్య!

——

ప్రత్తిపంట

(4 వ పేజీ కొరవ)

తదితర పైరులను పెట్టకుండావుండడం మంచిది. ఒకరోజు కావలి డి. ఎ. ఓ. శ్రీ ఐ. నరసారెడ్డి, పోతిరెడ్డిపాళెంలో ప్రత్తి వేసిన రైతుతో నా ప్రత్తిపైరు చూడడానికి వచ్చాడు. చేలో నీరుచూచి, చేనుచుట్టూ వూటకాల్వ త్రవ్వించి నీరు బయటకు తీయించమని సలహాయిచ్చారు. నేను అదే విధంగాచేసి పైరును మెరుగుపర్చాను. కాబట్టి వర్షపాతమెక్కువైనవుడు వెంటనే పొలంలోని నిలవనీరు బయటకు పెడల గొట్టడం అవసరం. ఇది తూన్వాలాన్నిబట్టి మారుతుంటుంది.

వానలో ఒకమూల దుర్రుగావున్నందువల్ల నీరునరిగాబయటకు మొదటకావుతగ్గింది. కేనగివేసినతర్వాత అక్కడ నీరు అధికమై చెట్లు అతిత్వరితంగా, నత్రజని వేసినట్లు పెరిగిపోయాయి. గుర్తువట్టలేనంతగా పెరిగిపోయాయి. నేను వత్తిచేసుచుట్టూ కేనరివేయకుండావుంటే యింత యెక్కువ బలితం వచ్చివుండేది. కాని యీ సంవత్సరం వరుసతీసి వర్షాలు బంతగా లేనందున వత్తి దిగుబడికూడా యెక్కువగా, మేలుగా వుండింది. ప్రతి సంవత్సరం వాతావరణం యింత అనువుగా వుండక పోవచ్చును.

నా భూమి నీరు యెక్కువగా పీల్చే గుణం కలదికావున 5, 6 రోజులు ఎండ బాగాకాస్తే నీరు ఆరిపోయేది. అదే నల్ల రేగడి భూమైతే నీరు ఆరడం చాలకష్టం. వంగ తదితర చెట్లకు వేళ్ళు గుత్తులుగా (Clustered roof) యెక్కువ లోతుకు పోవు. కాని వత్తి వేరు సూటిగా లోనికి వాశేవేరుపోయి (Tap roots) ప్రక్కన నన్ననన్న పిలకలు వేస్తవని సిద్ధాంతం. అందువల్ల భూమిపైకి ఎండినట్లు కన్పించినా భూమిలోపల నున్న నీరు ప్రత్తి వేరుకు అందుతుంది కనక వ్రత్తిచెట్లు వాడదు. చెట్లు మధ్యాహ్నమప్పుడు ఎక్కువగా వాడడంచూసి నీరుకట్టడం మంచిది. నేను చెట్లు వేసేటప్పుడు గమనించగా చాలచెట్లు ప్రక్కవ్రేళ్ళుకూడా నేరుగా పోయే పెద్ద వేరుకంటే పాడుగ్గా పెరిగివుండినాయి. చెట్లు పెరుకునవుడు చేలో నీరున్నందున పెరకడానికి సులువుగా వుండింది.

వత్తన 25 కోజులకు మొదటిత్రవ్యకం త్రవ్వింది 4, 5 కోజులు యెండనిచ్చి నల్చేటు వేయించాను. మరల వత్తిన 45 రోజులకు త్రవ్వకం త్రవ్వించి బోదె బాగా ఎత్తుగా తిరగవేయించాను. నాలుగైదు రోజులు బాగా యెండనిచ్చి తిరిగి మొదట వేసిన నల్చేటుకన్నా రెండింతలు వేయించాను. కలువు ఎక్కువగా వట్టినవుడు కలువువల్ల చెట్లకు చీడలు పీడలు ఆశిస్తున్నట్లు గమనించాను. కనుక కలువు చేలో లేకుండా చూసుకోవడం అవసరం.

రెండో కలువు బాగా త్రవ్వించి, బోదె తిరగవేయించి మొక్కలచుట్టూ మట్టిని ఎగత్రోయించాను. ఈ విధంగా మట్టి ఎగత్రోయుటవల్ల మొక్కమొదట బలమేర్పడి గాలికి వడిపోకుండావుండి కావు ఎక్కువగా యిస్తుంది. త్రవ్వకం త్రవ్వినతర్వాత గాలివాన వడితే చెట్లు వాలిపోవచ్చును. అట్టా జరిగినవ్పుడు భూమి అరిన తర్వాత చెట్లు చేవనెత్తి మొదళ్ళవద్ద మట్టిచెట్టి బిగువుచేయడం మంచిది. ఈ రెండు త్రవ్వకాలు త్రవ్వడం అవసరం, దిగుబడికూడా ఎక్కువవుతుంది. చెట్లు పెరుగుదల, రంగు యీ రెండుత్రవ్వకాలు త్రవ్విన తర్వాతనే కాగా కన్పిస్తాయి. వేళ్ళకు సీపు, గాలి, ఆహారం కాగా సమృద్ధిగా సులభంగా అందుతాయి.

శ్రీ పొన్నలూరు కోదండరామరెడ్డిగారి చేలో ఎవ్వరూ వాకటి రెండు మూడలు మేస్తూవుండేది. అది కలువునే మేస్తుంటే వని అనుకొంటాను. అదృష్టవశాత్తు వశువులు ఎక్కువగా వ్రత్తిచెట్లను మేయవు. అవి చేలోకిదిగితే చెట్లు విరిగిపోతవి. కారు యీ విషయమై అంతఎక్కువగా గమనించినట్లులేదు.

కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖలో వని చేస్తున్న శ్రీ డి. వి. రెడ్డిగారు వ్రాస్తుండిన ఇంగ్లీషు వ్యవసాయ పత్రికలలోని వ్యాసాలను చదువుతూవుండేవాడిని. వ్రత్తికి తీసుకోవల్సిన సస్యరక్షణ చర్యలనుగూర్చి వారు వుదహరించినవాటిని మనకను కూలంగా కొద్దిమార్పుచేసి మందులను పిచికారి చేయించాను. ఈ విషయంలో నెల్లూరుజిల్లా అధికారి శ్రీ మాలకొండయ్య గారు కొన్ని వుపయోగకరమైన సూచనలిచ్చివున్నారు.

వ్రత్తికి వట్టినమొగ్గలు, పూలు కాయలై అదృష్టవశాత్తు అన్నివగిల్తేనిల్వచేసేందుకు వ్రవంచంలోని బోపే దాలనని వొక సామెత. సకాలంలో సస్యరక్షణ చాలముఖ్యం. చీడలు, కొడ్యాలు యీపంటకు ఎక్కువగానే ఆశిస్తాయి కాబట్టి క్రిమిసీటకాలు ముందుగా రాకుండా నివారించుకొనేందుకు తగినమందులు వాడుకోవడం ముఖ్యం. ఈ సస్యరక్షణ మందులనుగూర్చి మరువారం చర్చించుకుందాం.

—— (సశేషం.)

చిత్రజగత్

(9 వ పేజీ కొరవ)

మార్కెట్లోవున్న ముడిపిలింను వాడుకోటంలో వారు జాగ్రత్తవడటం మందిదే కాదని ఎవరంటారు? అయితే చేంబరు ఎప్పుడైతే ఈ నిబంధన శేర్పరచుకున్నదో బ్లాక్‌మార్కెట్ రేట్ యదావిధిగా పెరిగింది!

ముడిఫిలిం విషయమై ప్రభుత్వం యివ్వాడే తగు శ్రద్ధవహించి, రాబోయే బడ్జెట్‌లో దీనికి తగిన మొత్తాన్ని కేటాయించడం మంచిది.

సరిక్రొత్త "వరమానందయ్య శిష్యులు"

దాదావు వదిహేనేళ్లక్రితం కస్తూరి శివరావు "వరమానందయ్య శిష్యులు" చిత్రాన్ని నిర్మించాడు. శివరావు ఆ చిత్రాన్ని హాస్యరస ప్రధానంగానే ఎన్నుకున్నాడు. ఎంతవరకూ కృతకృత్యుడైనాడో వ్రజలే నిర్ణయించారు.

ఇవ్వాడు శ్రీదేవి ప్రొడక్షన్స్‌వారు సి. వుల్లయ్యగారి దర్శకత్వాన "వరమానందయ్య శిష్యులు కథ"ను నిర్మిస్తున్నారు. ఈ శిష్యులకథను సినిమా హాస్యకవిబ్రహ్మ నదాశివబ్రహ్మం తయారుచేశారు. ప్రధారంలోనున్న వరమానందయ్య శిష్యులు కథనుమాత్రమేగాక, రాజు, రాణి, రాజనర్తకి, విటజాలతో ఒక తాన వద కథలాంటిదాన్నికూడా మిళితంచేసి, రసవత్తరంగా తీస్తున్నారు. ఇప్పటికి వద్నాలుగురీళ్ళకుపైగా అయిన ఈచిత్రంలో రామారావు, ముక్కామల, నాగయ్య, పద్మనాభం, కె. ఆర్. విజయి తదితరులు నటిస్తున్నారు.

మందంగా నడుస్తున్న పరిశ్రమ

ముడిపిలింకు యిబ్బంది రావడంతో ఈక్రొత్త సంవత్సరంలో ప్రారంభంకావలసిన అనేక చిత్రాలు వర్మిట్లకోసం ఆగివున్నాయి. వ్రభుత్వం తెలుగులో 11 చిత్రాలు మాత్రమే నిర్మాణదశలోవున్నట్లు యిచ్చింది. పీపిలీమరకూ కొత్తచిత్రాలు ప్రారంభించబడవు కాబట్టి ఈ 1966 వ సంవత్సరం మొత్తానికి మందకొడిగానే వుండొచ్చు.

సంజాయిషీలు : చార్జిషీట్లు

(5 వ పేజీ తరువాయి)

సమితి అధ్యక్షుడు) – "ఈనాడు యిచ్చటున్నవారెవరూ కాంగ్రెసును వదలిపెట్టలేదు. ఈ వేదికమీదవున్నవారు ధనార్జనాపేక్షతోకాని, ప్రమోషన్లకొరకుకాని చేరినవారుకాదు. నియంతృత్వంకోసంకాక, ఒక వ్యక్తికోసంకాక, కాంగ్రెసులో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని; అన్నివిషయాల్లో కాంగ్రెస్‌సంస్థను, కాంగ్రెస్ వాదులను సంప్రతించి సమష్టినిర్ణయాల్ని తీసుకొనే సత్సాంప్రదాయాన్ని నిలబెట్టుటకే అందరూ సమైక్యమైనారు."

స్వారీచేసేవాణ్ణే కళ్ళెం కూడా పట్టుకోమన్నాం

శాసనమండలిసభ్యుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి– "నీవు గుర్రాన్ని యెక్కావు, కళ్లాల్నికూడా నీ చేతిలోనే పట్టుకొని స్వారీచేయమని చంద్రశేఖరరెడ్డిని కోరాము. స్వారీచేసేవాడిచేతిలోనే కళ్లెంవుండాలని మా వుద్దేశ్యం. ఇంకేమీ లేదు. జిల్లాపరిషత్తులో 2/3 వంతులమంది మమ్ములను బలపరుస్తున్నారు. మిగిలినవారు బలపరచనికాదు– బహునాయకత్వంలో వుభయభ్రష్టత్వం పొందుతామేమోనని వారి భయం. మనది సమష్టినాయకత్వం కాబట్టి డోలాయమానంగా వున్నవారందరూ మన అండ కే వస్తున్నారు"

ఏకత్రాటిమీదవున్నాం

శాసనసభ్యుడు శ్రీ ఆల్లం కృష్ణయ్య– "జిల్లాలో చిత్రవిచిత్రమైన మార్పులు, ధోరణులు ఏర్పడ్డాయి. అందరం ఏకత్రాటిమీద నడుస్తున్నామని, చంద్రశేఖరరెడ్డి నాయకత్వమును బలపరుస్తున్నామని, అన్నివర్గాల సహకారము మాకున్నదని చెప్తున్నాను."

అసలు నాయకుడు

ఇక అసలు విప్లవనాయకుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రసంగాంశాలను చదవండి–

రాజకీయంగా నన్ను దెబ్బ తీయడమే వారికోరిక

"నేను మిత్రద్రోహం చేశానని, రాజకీయ వ్యభిచారం చేశానని జరిగే ప్రచారాలకు ఈ కార్యకర్తలసభలో జవాబిచ్చుకోవడం నాధర్మంగా భావిస్తున్నాను.

"నేను ఆనంవారి వర్గంలోవాడినే. నన్ను జిల్లాపరిషత్తు ఛేర్మెన్‌ను చేశారనే కాని, నాచేత ఎన్నో తప్పిదాలు చేయించారు. 'నా' అన్నవారికికూడా నాచేత అపకారంచేయించి వారి రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారు. మాలో మాకు విరోధాలుపెంచి, నన్ను బలహీనపరచి, రాజకీయంగా నన్ను దెబ్బతీయాలనేదే వారి కోరిక.

"ఉదాహరణకు చూడండి: వెంకటగిరి సమితి అధ్యక్షుడు రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణ ఒక డ్రైవరు కావాలన్నారు. సంజీవరెడ్డిగారితో చెప్పుతున్నారు. శ్రీ సంజీవరెడ్డి రాజకుమార్‌ను నాదగ్గరకు తీసుకొని వచ్చి 'రాజాగారు ఏదో డ్రైవరును కోరుతున్నారు. డ్రైవరుకూడా వాళ్ల మనిషి లేకుంటే ఎట్లా' అన్నారు. సరేనని రాజాగారికి అనుకూలమైన డ్రైవరును నియమించాను. కాని, అదే సంజీవరెడ్డిగారు వెంకటస్వామిరెడ్డిని తీసుకొనివచ్చి– 'అన్నా! సీతమ్ముడు నీకు ద్రోహం చేస్తున్నాడు' అనిఅన్నాడు. వాళ్లేమో యిద్దరికీ మంచిగావుండాలి; నేనేమో యిద్దరికీ కాకుండా పోవాలి. ఇదీవరస.

"ఇంకో సాదృశ్యం చూడండి: గూడూరు కోట సమితుల్ని ఒకటి చేస్తే నేను బాధసేన్నభావంతో కలపాలన్నారు. కాని గూడూరు కోట ఏకమైనా గెలవగలనన్న ధైర్యం నాలో కలగడంతో మరలా వాళ్ళే వద్దు, రెండుగానే వుండాలన్నారు. గూడూరు ఏకమైనప్పుడు ఐదు గ్రామాలు వెంకటగిరికి కలిపితే బాగుండునన్న నా సలహాకు విపరీతార్థం కల్పించి, నేను వెంకటస్వామిరెడ్డికి ద్రోహతలంపుతో ఈ విధంగా చేస్తున్నానని ప్రచారం చేయడమేకాక, ఆయనకు చెప్పడంకూడా జరిగింది.

"ఇక మూడో విషయం: వాకాడు సంస్థలు మంచివని, అర్హతకలదని తెలిసినా, బాలకృష్ణారెడ్డి రాజకీయాలలో తలదూర్చలేదనే కారణంతో, రెండేళ్లక్రితం దానికి గ్రాంటు గొరగమన్నారు. విధిలేక నావారనుకునే వారికే అపకారం చేయవలసివచ్చింది. 60 వేల రూపాయల గ్రాంటు నిరాకరించవలసి వచ్చింది. ఆ సంవత్సరం ఆ సంస్థలు అప్పులపాలైనవి.

అంతర్యం నాకుతెలుసు

"జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నేనేనాడూ ఆశించలేదు. కాని, బ్యాంకులో నలుగురూ చేరి 'డి. సి. సి. వేరేవాళ్ల చేతికిపోతే మరలా మనకురాదు. నీవే వుండాల' అన్నారు. నాకు తెలుసు దీని అంతర్యం. జిల్లా కాంగ్రెస్ నాకుయిస్తే, జి. ప. ఛేర్మెన్‌పదవి భక్తవత్సలరెడ్డికి యివ్వవచ్చునన్నదే వారి వుద్దేశ్యం. అందువల్ల నన్ను డి. సి. సి. అధ్యక్షుడుగా వుండమన్నారు. సరేనన్నాను. కాని దానిలోని లోపాలన్నీ నామీద పడతాయని నాకు తెలుసు. దాని భవననిర్మాణానికి వసూలు చేసిన 74 వేలకు జవాబు చెప్పవలసిన బాధ్యత నామీద పడుతుందనే సందేహం నాకు కలుగకపోలేదు. కాని విధిలేదు.

74 వేల విషయం

"74 వేల రూపాయల రెండవసారి తిస్తువసూళ్ల విషయం ప్రస్తావనకువచ్చింది కాబట్టి కొంత వివరిస్తాను. కోవూరు, బుచ్చి సమితిఅధ్యక్షులు, శ్రీ పొన్నలూరు కోదండరామరెడ్డిగారలతో శ్రీ పి. సి. ఎకరాకు పదిరూపాయలు వసూలు చేయమన్నారు. ఆవిషయం ఎవరో ముఖ్యమంత్రికి వ్రాసినారు. అదితెలిసిన పి. సి. గండవరంసభలో వసూళ్ళను నిరసించడం, తర్వాత కానివ్వమనడం జరిగింది. పి. సి. బహిరంగంగా నిరసించి, అంతరంగికంగా ఆమోదించినందువల్ల, వసూలుజేసినవాళ్ల మీద ప్రజలు అపోహపడుటకు అస్కారం కల్గింది. ఈ వసూళ్ల విషయంలో పత్రికలలో వచ్చినదంతా నిజం.

"అయితే వసూలుజేసిన ఈ డబ్బంతా ఏమైంది? అది సమితిఎలక్షన్లకు ఖర్చు పెట్టామంటారు. కాని అది నిజంకాదు. సమితి ఎన్నికలఖర్చు ఎం. ఎల్. సీ. లు భరించారు. ఈ పైకం గువ్వల వెంకటసుబ్బారెడ్డిగారివద్ద వుంచబడి, సెంట్రల్ బ్యాంకులో తమకు యిష్టులైనవారి రూరల్ బ్యాంకులపేర జమకట్టి, మరల అప్పులుగా యిప్పించి అడ్డసుచేశారు. ఈ విషయంలో నేను కామన్ ప్లాట్ ఫారం (ఏక వేదిక) మీద రుజువుచేయుటకుకాని, ప్రమాణం చేయుటకుకాని సిద్ధంగావున్నాను.

ఎవరిది మిత్రద్రోహం?

"ఇక నాది మిత్రద్రోహమన్నారు. ఏకనాయకత్వాన్నుండి కాంగ్రెస్‌ను తప్పించడం మిత్రద్రోహమా?

"ఆత్మకూరు వుపఎన్నికలో కులాభిమానాన్ని, బంధుత్వాన్నికూడా ధిక్కరించి శ్రీ గంగవరపు తిరుపతినాయుడు అనం సంజీవరెడ్డిని 28 ఓట్లతో గెల్పించాడు. ఆ తర్వాత ఎన్నికలలోకూడా సంజీవరెడ్డి విజయానికి అహరహం కృషిచేశాడు తిరుపతినాయుడు. అటువంటి తిరుపతినాయుడుగారిని సమితిఅధ్యక్షుడుగా రానివ్వకుండా చేశాడు సంజీవరెడ్డి. దీన్ని మిత్రద్రోహమనరా?

"నన్ను రాజకీయవ్యభిచారి అన్నారు. జిల్లా పంచాయతీసంఘానికి పెళ్లకూరు రామచంద్రారెడ్డిని అధ్యక్షుణ్ణిచేసి, అతను తమ వ్యతిరేకిఅయిన కాటూరు నారాయణస్వామిని కార్యదర్శిచేశాడనే కారణంతో, నన్ను అడ్డంపెట్టుకొని అతన్ని దింపివేశారు. సీలం సంజీవరెడ్డిగారిని బలపరచి బెజవాడ గోపాలరెడ్డిగారికి అపకారంచేశారు, వంగల్లును రాకుండాచేయుటకు చెంచురామానాయుడుగారిని వుపయోగించుకున్నారు. చెంచురామానాయుడుగారిని పడగొట్టేందుకు నన్ను పాచికసాధనంగా వుపయోగించుకున్నారు. భక్తవత్సలంను జిల్లా పరిషత్తుఛేర్మెన్‌ను చేయాలని వుద్దేశించి, చెంచురామానాయుడుకు వ్యతిరేకంగా అతను దాలడని, విధిలేనిపరిస్థితుల్లో నన్నుచేశారు. లోగడ పరిషత్తు వైస్‌ఛేర్మెన్ పదవికి హైదరాబాదు స్థాయిలో వెంకటస్వామిరెడ్డిపేరును, గూడూరు స్థాయిలో నాపేరును వాడి, మాలో విభేదాలు కల్పించారు. ఇవన్నీ రాజకీయవ్యభిచారంక్రిందకు రావా?

కాంగ్రెస్ సంఘాలు లేవు

"జిల్లాకాంగ్రెస్ అధ్యక్షపదవిని నాకు బలవంతంగా అప్పజెప్పారు. ఒకేవర్గంలో వున్నపుడు నేను వద్దనలేని పరిస్థితిల్లో వుంటిని. పావలా సభ్యులను చేర్పించింది లేదు. పట్టణ కాంగ్రెస్‌సంఘాలు లేవు. కార్యవర్గ సమావేశాలులేవు. పార్టీ మీటింగులులేవు. మండల కాంగ్రెస్ మెంబర్లెవరో, ఎ. ఐ. సి. సి. సభ్యులెవరో ఎవరికీ తెలియదు. నిరంకుశత్వంలో పార్టీ సమావేశాలు జరపక, సమష్టి సమాలోచనలతో నిర్ణయాలు తీసుకోక, తమకుతామే, తమ స్వంతానికి కాంగ్రెస్‌ను వాడుకొంటూ వచ్చారు. నెల్లూరు, హైదరాబాదులలో కూర్చొని నిరంకుశంగా పాలనచేయడం కాదు, కాంగ్రెస్ పార్టీలోని శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు, తదితరులకు మర్యాదయివ్వాలని; విచ్చలవిడిగా, నిరంకుశంగా పరిపాలన చేయకూడదని చెప్పేది రాజకీయ వ్యభిచారంక్రిందకు వస్తుందా? మా స్వార్థానికిగాక, జిల్లా ప్రజల క్షేమదృష్ట్యా ఐక్యతతో వుండడం నేరమా?

అసలు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుణ్ణి –నిజమైన జి. ప. ఛేర్మెన్‌ను

"జిల్లాలోని 15 మంది కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. లలో 11 మంది; 21 మంది సమితి అధ్యక్షులలో 15 మంది, నిరంకుశపాలనకు విముఖంగా సమైక్యతతో నిలబడినారు. సమితి అధ్యక్షులలో మరొక ముగ్గురు నలుగురు అటు యిటు వుంటున్నారు. వారుకూడా కడకు మనలనే బలపరచకుండాపోరు. ఐక్యంగా, ఏకత్రాటిమీద నిలవడంలో మన గూడూరు డివిజనుకు గౌరవస్థానం లభించింది. అంతేకాదు పదిమంది కట్టుగా మనది న్యాయం న్యాయం అని చెప్తున్నారు. వీరెవ్వరూ ధనార్జనకో, ప్రమోషన్లకో వచ్చినవారు కాదు. ఈనెల (డిసెంబరు) 2 తేది నుండి రాష్ట్ర కాంగ్రెస్, రాష్ట్ర ప్రభుత్వాధినేతల ఆశీర్వాదబలంలో నిజమైన జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా, అసలు జిల్లా పరిషత్తు ఛేర్మెన్‌గా వ్యవహరిస్తున్నాను.

ఇంకా చాలా వున్నాయ్

"ముఖ్యమంత్రి, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు నన్ను ఆశీర్వదించారు. జిల్లాలోని ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సీ. లు అందరూ నాకు అండగానిల్చారు. జిల్లా పరిషత్తు పాలనను స్వేచ్ఛగా, సక్రమంగా నిర్వహించుటకు వారందరూ తమ సంపూర్ణ సహకారాన్నిస్తున్నారు. ఈ బలాన్ని సూర్రెరిగే నాచేవాలతో తీసుకున్న ఖాళీ తెల్లకాగితాలను నాకు తిప్పి పంపివేయడం జరిగింది.

"చెప్పదగిన విషయాలు ఇంకా చాలవున్నయ్. కాంగ్రెస్ కార్యకర్తలు చేరివున్న ఈబహిరంగసమావేశంలో ప్రమాణంచేసి చెప్తున్నాను. పెద్దలు ఎప్పుడు ఈ వాస్తవ విషయాలు చెప్పమన్నా చెప్పుటకు సిద్ధంగావున్నాను" ఇదీ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారి వుపన్యాసం.

శోచనీయం

అందరూ మాట్లాడిన తర్వాత మంత్రి డాక్టరులక్ష్మీనరసయ్యగారు కాంగ్రెస్‌సంస్థ, కాంగ్రెస్‌వాదుల బాధ్యతలు, పంచాయతీ రాజ్యం, వాకాడు సేవాసంస్థలు– శ్రీ బాలకృష్ణారెడ్డి సేవాతత్పరతలనుగూర్చి సవివరంగా మాట్లాడి; శ్రీ చంద్రశేఖరరెడ్డిగారి వుపన్యాసాన్ని ప్రస్తావించి –"ఇప్పటికి జిల్లాకాంగ్రెస్ జనరల్‌బాడీ సమావేశం

—తరువాయి 12 వ పేజీలో

వారం వారం

(3-వ పేజీ తరువాయి)

రిస్తే, కాశ్మీరుకు ఏదోవిధమైన పరిష్కారం కుదురుతుంది. బహుశా, కరన్‌సింగ్ తొందరపడి వెలిబుచ్చినమార్గాన ఒక పరిష్కారం కుదిరితే కుదరవచ్చును. ఏవిధంగానూ పాక్‌వారు కలిసిరాకపోతే ఇటు ఇండియా, అటు ఆఫ్‌గన్‌రాజ్యం మధ్యగల పాకిస్థాన్ను రష్యనులు ఒకతృటిలో నలిపివేయగలరు.

' ' '

మనకు ఆహారం అత్యవసరంగా అందించే అమెరికా ఎరువులకిచ్చే సొమ్ము వద్ద పేచీపెట్టింది. తమ కిష్టమైన ఎరువుల కంపెనీకి ప్రోత్సాహం యివ్వవలెననీ, ధరలపై నిర్బంధమేమీ వుండరాదనీ అమెరికనులంటున్నారు. ఈ షరతులకు భారతదేశం అంగీకరించవలెను. కొంత రాద్ధాంతం జరిగిన తర్వాత, సర్దుబాటు జరగవచ్చును.

' ' '

టీ. టీ. కె. రెండవసారి కేంద్రంలో నుండి వైదొలగినాడు. దేశంకోసం ఎన్నిసార్లయినా పోతానని ఆయన ఈవరకే చెప్పినాడు. ఈయనమీద పార్లమెంట్ సభ్యులిచ్చిన అర్జీ విచారణకు వస్తుందో రాదో తెలియదు.

విచారణ జరిపిస్తారనుకుంటాము. ఒరిస్సాలో జరిగిన విచారణ పర్యవసానమే యిందులోనూ జరగబోతుందేమో?

పంచాంగం

ఉత్తరాయణ పుణ్యకాలము

జనవరి 14 తేది పుష్యబహుళ అష్టమీ శుక్రవారం ఉదయం 8-03 గం. నుండి మకరసంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాలం. స్నాన, దాన, తర్పణాదులు ఆచరించవచ్చును.

సంక్రాంతి పండుగలు

1966 జనవరి 13 తేది భోగి, 14 తేది సంక్రాంతి, 15 తేది కనుమ.

జనవరి తిథులు

8 శని	బహుళ పాడ్యమి	ఉ.	8-20 గం.వ
	విదియ	తె.	6-40 గం.వ
9 ఆది	తదియ	తె.	4-12 గం.వ
10 సోమ	చవితి	రా.	1-49 గం.వ
11 మంగళ	పంచమి	రా.	11-31 గం.వ
12 బుధ	షష్ఠి	రా.	9-34 గం.వ
13 గురు	సప్తమి	రా.	7-30 గం.వ
14 శుక్ర	అష్టమి	సా.	5-57 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ఒంగోలు స[...]డివారి కోర్టులో

O. S. 95 of 51 [...] 1165 of 65

పొన్నలూరి మాణిక్య[...] — పిటీషనరు.

పొన్నలూరి వెంకటేశ్వర్లు [...]యిరా —[...]ండెంట్లు.

పొన్నలూరి శివరామకృష్ణమూర్తి, భవాని శంకర్–శేషగిరిరావువీధి సత్యనారాయణపురం, విజయవాడ.

దావా 'ఏ' షెడ్యూలు ఆస్తులవిషయంలో 1961-62 to 1964-65 సంవత్సరము వరకు ఫలసాయము గురించి విచారణ చేయించి, నిర్ధారణ కాబడె మొత్తము వడ్డీతోను, రెస్పాండెట్ల వాటాకు ఆస్తిపై ఛార్జీ కోరుచున్నూ పిటీషనరు దాఖలుచేసిన I. A. 1165 of 65 దుపై 7-వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం 28-1-66 తేదీకి వాయిదా వేయబడివున్నది. ఆరోజు పగలు 11 గంటలకు 7-వ రెస్పాండెంటు హాజరము తనకుగల ఆక్షేపణలు తెలుపుకొననియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడునని తెలుపడమైనది.

—M. S. R. V. కృష్ణారావు, పిటీషనరు అడ్వకేటు.

మదనపల్లె డి॥ ము॥ కోర్టులో

Cuddapah D.M.O. Sc. 460 of 62

E. P. 624 of 65

సుంకేసుల వెంకటసుబ్బయ్య—డి॥ హో॥

అప్పినేని లక్ష్మమ్మ వగైరా సా॥ [illegible]॥ వాయిల్పాడు తా॥ కలకడ గ్రామం మజరా అక్కనకోటగారిపల్లె —జె. డి.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను పైకోర్టువారు 22-1-66 తేదీ ఉదయము 10 గంటల మొదలు సాయంత్రం 5 గంటలలోగా పై కోర్టులో వేలం వేయుదురు. సవాల్‌దారు సవాల్ చేయవచ్చునని యిందువల్ల తెలియచేయడమైనది.

షెడ్యూలు:- వాయిల్పాడు తాలూకా వాయిల్పాడు సబ్ డిస్ట్రిక్టుకు చేరిన బొప్పసముద్రం గ్రామములో పట్టా నె 87 రు సర్కారు తరి. డి. నె 113/3 రు య 0-80 ట్టు పైకి తూలమునకు తోటే జమీనుకు చెక్కుబంది వివరము:- [తూ] శేనర్ల రామసుబ్బయ్య జమీను [ప] ముత్యాల పుల్లయ్య జమీను [ఉ] కాల్వ వెంకటప్ప జమీను [ద] అప్పలనేని సిద్దయ్యజమీను. యీమధ్యగల 0-48½ ట్టు మాత్రం సర్కారుపాట రూ. 300/- పై ఆస్తులకు తీయబడిన E. C. 31 of 65 From 1-1-52 to 5-2-65 వరకు తగాదాల వివరము.

1. వాల్యూం 274/ఫ 393 నెం.1712/52 24-10-52 లో కె. రెడ్డెమ్మ గారివారి వద్ద సొసైటీవారికి వ్రాయించి యిచ్చిన రూ. 200/- ల ఆయకం. ఈ బాకీ తీరిపోయినది.

2. వాల్యూం 313 పేజీ 47 నె 1179/55 తేది 11-7-55 లో ప్రతివాది చలిచీమల వెంకటస్వామినాయునికి వ్రాయించియిచ్చిన విక్రయ దస్తావేజు.

3. వాల్యూం 347 పేజీ 461 నె1896/59 తేది 22-7-59 లో 2-వ ప్రతివాది సి. వెంకటస్వామివల్ల వ్రాయించుకొన్న విక్రయ దస్తావేజు.

4. వాల్యూం 348 పేజీ 449 నె1897/59 తేది 22-7-59 లో చలిచీమల వెంకటస్వామినాయుడు జె. డి. కి వ్రాయించి యిచ్చిన విక్రయ దస్తావేజు. ఈ లీజ్యా జె. డి. కి సంక్రమించినది.

5. వాల్యూం 350 పేజీ 129 నె1898/59 తేది 22-7-59 లో సి. వెంకటప్ప ఎ. శీనమ్మకు వ్రాయించి యిచ్చిన విక్రయ దస్తావేజు ఆస్తి ఆస్తికి సంబంధపడును. గాన Free of encumbrance లో వేలము వేయుప్రార్థన.

—యస్. సత్యనారాయణ, డిక్రీహోల్డరు అడ్వకేటు.

సంజాయిషీలూ చార్జిషీట్లూ

(1 వ పేజీ తరువాయి)

ఒక్కపైసా జరగలేదని చెప్పడం శోచనీయం అన్నారు.

అల్లూరులో

గత 30 తేది అల్లూరులో మంత్రి డాక్టరు లక్ష్మినరసయ్యగారిని అభినందాయతి సన్మానించింది. ఆ సందర్భంలో జరిగిన బహిరంగసభలోకూడా విప్లవ నాయకుల ప్రసంగాలు ప్రశాంతంగానే సాగాయి. వారి ప్రసంగాల ముఖ్యాంశాలు కొన్ని దిగువ యిస్తున్నాము.

జిల్లా నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నది

పాత కాంగ్రెస్‌వారి, జిల్లాకాంగ్రెస్ మాజీ కార్యదర్శి శ్రీ కోరాతిని దిన్నయ్య- ''జిల్లా కాంగ్రెస్ యింతవరకు ఏకనాయకత్వ నంమం (One man commitee) గా వనిజేసింది. నభ్యత్వాలిస్తులు, నమావేశాలు నోటీసులు, జమాఖర్చులు, కార్యాలయము, నమావేశాలంటూ ఏమిలేవు. ఇట్టి నియంతృత్వ నాయకత్వంనుండి జిల్లా బయిటపడి స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నది.''

శుభోదయం

'మందాకిని' సంపాదకుడు, 'హాలికుడు' శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి ఈసభలో పొక్కపారిగా విజృంభించారు- దేశానికి వచ్చినిదేళ్ళిక్రితం స్వరాజ్యం లభించినా జిల్లాకు నేడే లభించిందని; ఈ శుభోదయంలో జిల్లాప్రజ సంతోష సంరంభాలతో వున్నారని; నాటాకైన, నాట్యాకైన నెల్లూరులో రాజకీయము, పరిపాలన కదుంబీకరించబడడం ఆత్మహత్యాసదృశమని; నెల్లూరు, కోవూరు తాలూకాలలోని సంపన్నకుటుంబీకులు పనిపాటులేకుండా నిత్యం నెల్లూరుకువచ్చి, నా యకులను చర్మించుకొని, వారిచేత తిట్టుతిని, అవేదన పొందే సీచమైనస్థితి వుండినదని కోదండ రామరెడ్డిగారన్నారు. జిల్లా లో నేడున్న నమష్టి వాయకత్వంలో అగ్రగామియైన చంద్రశేఖరరెడ్డిని చతురుడు, నమర్థుడుగాను; వేమారెడ్డి వెంకురెడ్డిని పెద్దమనిషి, బుజువర్తనుడు, సౌమ్యుడు, ఆత్మగౌరవం కలవాడుగాను; రేబాల దశరథరామరెడ్డిని విద్యాధికుడు, సంపన్నుడు, పెద్దమనిషిగాను; కొండయ్యను రాజకీయవ్యూహ రచయితగా, అవర దాతకర్ణుడుగాను శ్రీ కోదండరామరెడ్డి అభివర్ణించారు. కావుపిధిలో ఆవులిస్తే కావిపిధిలో కూర్చుని ప్రేపులు లెక్కపెట్టగలిగిన మేధావిగా కూడా కొండయ్యను పేర్కొన్నారు.

మంత్రి లక్ష్మినరసయ్యగారివంక తిరిగి కోదండరామరెడ్డిగారు ఒక మాటన్నారు- ''మన రాష్ట్రబడ్జెట్ 120 కోట్లుకాగా, 80 కోట్ల రూపాయలను ఒక్క మంత్రిగారికే కేటాయిస్తే యిక ఆ మంత్రిప్రవర్తన, అవికారం ఏ స్థాయిలో వుంటాయో కాస్త ఆలోచించండి''.

పగటి కల

శ్రీ వి. సి. కొండయ్యగారి వువన్యాసం కూడా చాల మాటుగానేవుండినది. జిల్లాలో మొట్టమొదటిదైన అల్లూరు నహకార రైస్ మిల్లుకు జిల్లా మా ర్కె టి ం గు సొసైటీ గు ర్తిం వు నివ్వకపోవడాన్ని గర్హిస్తూ; జిల్లాలో నహకారనంస్థలను తమ గుప్పిటలోపెట్టుకొని కొం డ రు వ్యక్తులు సాగిస్తున్న అక్రమానికిదొక దిన్న మచ్చు తునక అనిచెప్పి; ఈ విషయాన్ని మంత్రి మండలి దృష్టికి తినుకపోవలసిందిగా శ్రీ లక్ష్మినరసయ్యగారికి విజ్ఞప్తిచేశారు.

తమ కలయిక అరుమాసాలకుపైన వుండదనే ప్రదారాలను ప్రస్తావించి, శ్రీ కొండయ్య- ''నియంతృత్వాన్ని వ్యతిరేకించాం; దానికి న్వస్తిచెప్పాం. ఇకముందు ప్రజాస్వామ్యపద్ధతిలో కార్యక్రమాలు జరపడం, మండలశ్రేయస్సుకు కృషిచేయడం జరుగుతుంది. ఇందులో నాయకత్వ కీమలాటలకు అవకాశంకాని, అవనరంకాని లేదు. అవిధంగా యెవరైనా అనుకుంటే అది పగటికలే కాగలదు. ఈ విప్లవవర్గం కూడా నియంతృత్వ పోకడల ననునరిస్తే, అరునెలలలోకాదు, ఇవ్వడే దాన్ని ప్రజలు త్రో సి వే య గ ల రు'' - అన్నారు శ్రీ కొండయ్య.

'సిద్దన్న' సూక్తి

శ్రీ వనుపులేటి సిద్దయ్యనాయుడు మాట్లాడుతూ- ''నేనెవరినో కాదు, 'సిద్దన్న'ను మాత్రమే. జిల్లా రాజకీయాలలో పెద్దమార్పులేమీ జరగలేదు. జరిగిందల్లా కాంగ్రెస్ నంస్థలో ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని వునఃప్రతిష్ఠింప జేయడమే. ప్రజాశ్రేయస్సువృద్ధ్యానమష్టినాయకత్వం, నమష్టి నిర్ణయాలు తీసుకోబడతాయి''

అవమానాలను భరించాను

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి వువన్యసిస్తూ- ''ఇన్ని నంవత్సరాలు ఒకరిక్రింద నామమాత్రంగా ఈ పదవులు ఎట్లా నిర్వహిస్తుండినావని మిరడుగవచ్చు. నేను నమయము, నందర్భములకొరకు నిరీక్షిస్తూ, అన్ని అవమానాలను భరిస్తూ వుండినాను. ఇప్పుడు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పరిస్థితులు అనుకూలించినవికాబట్టి, ఒక నిర్ణయానికి వచ్చాను. ఇచ్చటున్న నాయకుల ఆశీర్వాదంతో, మిఐలంతో పరిషత్తు వ్యవహారాలను స్వతంత్రంగా, న్యాయంగా నిర్వహించదలచుకున్నాను. అట్టాకార, ఓపికవట్టకుండా ముందుగానే బయటవడివుంచే జిల్లా లో గోపాలరెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, వెంచురామనాయుడు, పి. వి. నుబ్బారెడ్డి గారలవలె, నేనుకూడా ఎప్పుడో మాగ్రామం కోటకు చేరుకొనివుండవలసిందే. నా రాజకీయ స్థానాన్ని భద్రవరచుకొనుటకు యింత కాలం ఓపికవట్టవలసివచ్చింది.

(—మా ప్రతినిధుల వృత్తాంతాలనుండి)

——

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

ఈ వంప్తులువ్రాసే నమయానికి యిద్దరా రెండుసార్లు నమావేశమైనారు; మంతనాలు జరిపారు. ఇంకా ఎజెండావంటిది నిర్ణయం కాలేదు తాష్కెంట్ చర్చలు మన రెండు దేశాలను ఎంతవరకు దగ్గర కు చేర్చు తాయో వేచిచూద్దాం.

' ' '

ఈ తాష్కెంట్ నమావేశానికి వెళ్ళిన ప్రైమ్‌వారిలో 'ప్రైమ్ అఫ్ ఇండియా' తరవున నెల్లూరీయుడైన శ్రీ జి. కె. రెడ్డిగారుకూడా వుండడం గమనార్హం. వారు వంచుతున్న ప్రత్యేక వార్తాకథనాలు ప్రత్యేక ధోరణిలోనే వుంటున్నాయి. జనవరి 2 'ప్రైమ్ అఫ్ ఇండియా' వత్రికలో 'శాంతికోనం చుట్టుదారిన అన్వేషణ' అనే శీర్షికపెట్టి వారు తాష్కెంట్‌కు ప్రయాణమైవెళ్తూ మార్గమధ్యంలో పెహరాజాలో అగినప్పుడు పంపిన వార్తా లే ఖ 'సెంటిమెంటల్'గావుంది. మామూలుగా అయితే పాకిస్తాన్, అఫ్ఘనిస్తాలమీదుగా టాష్ కెంట్‌కు వెళ్ళిమైళ్ళ ప్రయాణమేనట. ఇప్పుడు భారత-పాకిస్తాన్‌లమధ్య యేర్పడిన రవాణా యిబ్బందులు, నిర్బంధాల వల్ల ఇరాక్, పెహరాజాల మీదుగా దాదాపు 8 గంటలసేపు, 4500 మైళ్ళ చుట్టు తిరిగి వెళ్లవలసివచ్చిందట. మామూలుగా రెండు దేశాలవారూ మూడో దేశాని కెక్కడికోవెళ్ళి శాంతిమాటలు మాట్లాడుకోవలసిరావడం ఘోరమైనవరిణామమే. కాని కేవలం యిందుకోనంచెళ్ళే విమానం వె య్యి మై ళ్ల ప్రయాణాన్నిగాక 4,500 మైళ్ళు ప్రయాణం చేయవలసిరావడం మరీ ఘోరంకదా అని వ్రాశారాయన.

' ' '

స్వతంత్రపార్టీ వాణిఅయిన 'స్వరాజ్య' వత్రికలో శ్రీ రాజగోపాలాచారి యీదో వ్రాశారని; మరేడో కార్టూన్ ముద్రించారని దేశరక్షణ చట్టంక్రింద కేసుపెట్టిన మద్రాసు ప్రభుత్వం యెందుకనో జ్ఞానోదయంపొంది కేసును వువనంహరించుకున్నది. కేసు పెట్టకూడదు; పెట్టినతర్వాత అదానుకాకూడదు. అందులోను దేశరక్షణ చట్టంకింద. మరి యివ్వుడేమైంది? దేశరక్షణచట్టం పేరుతో ఇంత దిలిపిదర్యాలా?

' ' '

పెనుగొండలో వొక పేకరీషాపు పోమవారంలోగా రాత్రిహూడా బిస్కట్లు, కొవ్వొలు అమ్ముతున్నదని అపాపువానిపై దేశరక్షణ చట్టంక్రింద అక్కడి పోలీసు మహాశయులు వొకకేసు పెట్టారట. దేశరక్షణకూ బిస్కెట్లు అమ్మకానికీ ఎక్కడలంకె? ఇంత చులకనా?

' ' '

బ్రిస్‌గారిపై బనాయించబడిన అవినితి కేసు విచారణను రద్దు చేస్తూ కాశ్మీర్ హైకోర్టుచెప్పిన తీర్పు పై కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వంవారు సుప్రింకోర్టుకు వెళ్లారట.

' ' '

బర్మాలోని ఐదు భారతీయ భాషా దిన పత్రికలను, నాలుగు చైనా వత్రికల ప్రచురణను రద్దుచేస్తూ నిర్బీయవల్సిందిగా బర్మా ప్రభుత్వం ఆదేశించిందట. ఇట్టా మూతబడిన వాటిల్లో తెలుగు దినపత్రిక 'ఆంధ్రమిత్ర' కూడా వొకటట.

మరణాలు

ఆంధ్రమంత్రులలో ఒకరైన కేంద్ర రవాణాశాఖ దివ్యుతీమంత్రి అహమద్ మొహియుద్దీన్ (హైదరాబాదీయులు)మొన్న దిల్లీలో మరణించారు.

' ' '

సర్దార్ వల్లభాయిపటేల్ కుదిదుబంగా, అప్పటిస్టేట్స్‌మంత్రాంగంలోనికార్యదర్శిగా భారత ఐక్యతాకృషిలో వరోక్షంగా ప్రముఖపాత్ర నిర్వహించిన శ్రీ వి. పి. మీనన్ మృతిచెందారు. చిన్న క్లర్క్‌పోస్టు నుంచి పెద్దపదవులకు వచ్చిన ప్రముఖుడు శ్రీ మీనన్.

' ' '

కాశ్మీర్‌లో ఐ. రా. న. ప్రధాన సైనిక పరిశీలకుడుగా వుండిన జనరల్ రాబర్ట్ నిమ్మో రావల్పిండిలో మరణించారు. కాశ్మీర్‌లో మొదట ప్రవేశించిన పాక్ సాయుధ దుండగీండ్ల గుట్టును బరానకు తన నివేదికలో బట్టబయలుచేసిన వ్యక్తి శ్రీ నిమ్మో.

——

పిర్యాదు

(5 వ పేజీ తరువాయి)

మొత్తాన్ని అఖిలభారతకాంగ్రెస్‌నంమానికి యిచ్చులకు శ్రీ నంజీవరెడ్డి తినుకపోయాడని; అఖిలభారత కాంగ్రెస్‌నంఘ కార్యదర్శినుండి రసీదు ఏమి లేవందున ఎంత వనూలుచేసింది, ఎంత చెల్లించింది లెక్కయడంలేదని; ఈ విషయంలోకూడా విచారణ జరుగవలసివున్నదని శ్రీ చంద్రశేఖరరెడ్డి తిమ్మారెడ్డిగారికి వ్రాశారట.

శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు పై విషయాలతో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి ఉత్తరం వ్రాసింది చానవసరమైతే; చాల తీవ్రమైన విషయమే. చంద్రశేఖరరెడ్డి ఏ యటకు ఎంత కనవడుతున్నాడో, అంతకు రెండింతలు లోలంవున్నట్లున్నది! —మా. వి.

——

భలే విందు

(మొదటిపేజీ తరువాయి)

తులందరూ ఒకరిముఖాలు ఒకరు చూచుకుంటున్నారు. కొండవనాయుడుగారు తేది ఒక లము వువన్యాసం చేశాడు. ''ఈ రోజు సోమవారం. వ్రధాని శుభూట అవారం మానమన్నారు. అది గుర్తుచేయుటకే మిమ్మల్నంతా పిలిచాను. భోజనం విందు బదులు అల్పాహార విందు సేవించండి. శ్రమ యిచ్చినందుకు మన్నించండి'' అన్నాడు. అప్పుడు తెలిసింది కొండవనాయుడుగారి ఆహ్వానం ఎందుకైంది! ఆయనపిద అభిమానవడడంవలన అందరూ ఆయన్ను అభినందించిపోయారు.

——

రామచంద్రపురం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O.S. 184 of 60. E.P. 310 of 65

శ్రీ విజయనగరం రాజావారు —వాది.

కంది మునలయ్య —వ్యతివాది.

ఈ నెంబరు డిక్రినిబట్టి వ్రతివాది తాకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థి సైకోర్టు వారి యెదుట 18-1-66 తేది వగలు 11 గంటల లగాయతు వేలము కాబడును.

వేలం అస్తివివరం:-

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా ద్రాక్షారామ నబు డి. లో చేరిన నందరవల్లి గ్రామం తాలూకా వ్రతివాది తాకు జిరాయితీవల్లం రివిజ్ నర్వే నె. 16/1 రు వూరాయ 0-62 టుంబూమి వేలంకాబడును.

—చిగురుపాటి వీరరాజు—అడ్వకేటు.



పసగల పండుగను
ఊరకే పోనీకండి

★

◦ ఆర్లీన్ ప్రింటెడ్
◦ ఆర్లీన్ ప్లేయిన్

★ ★ ★

◦ డిలాన్ ట్వింకిల్
◦ డిలాన్ రోజ్

★ ★ ★

◦ పెరిలిన్ ప్లేయిన్
◦ పెరిలిన్ రోజ్

అవకాశమును జారవిడువక అనుభవించండి.

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు,
ట్రంకురోడ్డు (Cloth Merchants) నెల్లూరు.

నిర్మల వారి క్యాలెండర్లు
అందరి అందు బాటు కొరకు
ప్రతి 200 గాములు కాఫీపొడి తీసుకొన్న వారు మా రెండు షాపులలో ఎచ్చటనైనను 14x22 సైజు క్యాలెండరు అడిగి తీసుకోవలయును డిసంబరు 15 నుంచి జనవరి 15 వరకు ఆపైన సరుకు వుంటే ఇవ్వబడును.
H.O: నిర్మల కాఫీ వర్కు B.O:
ఏ.సి. సుబ్బారెడ్డి పారు, తిప్పరాజువారిసత్రంవీధి
ట్రంకు రోడ్డు, నెల్లూరు.

Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.